మైబలి
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 161, పేజీలు : 12 వెల : 6.50

ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీం నోటీసులు 9లో
అక్టోబర్‌లో వారంపాటు నంది నాటకోత్సవాలు 10లో


జబల్‌పూర్‌లో ఓ ఆలయాన్ని చుట్టుముట్టిన నర్మద వరద




# ముంపు

## ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మరికొన్ని చోట్ల కుండపోత

● 28కి పెరిగిన మృతులు ● ప్రమాదకర స్థాయిలో యమున, బియాస్, మరికొన్ని నదులు ● పలుచోట్ల స్కూళ్లకు సెలవులు ● కూలుతున్న ఇళ్లు, కొట్టుకుపోతున్న వంతెనలు ● మంత్రులతో అత్యవసర సమావేశం జరిపిన ప్రధాని, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జులై 10:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ వంటిరాష్ట్రాల్లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. యమున సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి వరద హెచ్చరికలు జారీ చేశారు. మూడు రోజులుగా పడుతోన్న భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో రెండు రోజుల్లో ఆయా రాష్ట్రాలకు భారీ వరద ముప్పు ఉందని భారత వాతావరణశాఖ అంచనావేసింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని పాత రైల్వేబ్రిడ్జివద్ద యమునా నదిలో నీటి మట్టం 203.33 మీటర్లను తాకింది. హర్యానాలోని హతిన్‌కుంద్ బ్యారేజ్ నుంచి సోమవారం ఉదయం యమునా నదిలోకి 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో నీటిమట్టం పెరిగింది. ఈ నది నీటిమట్టం ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లు. దీంతో ఏ క్షణానైనా యమునా నది ఉప్పొంగి ఢిల్లీకి వరదలు సంభవించే ముప్పు పొంచి ఉంది. దీంతో యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే 16 కంట్రోల్ రూంలను ఏర్పాటుచేశారు. ఢిల్లీ, నోయిడా, గురుగావ్‌లలో విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఢిల్లీలో పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ≫2

# కొప్పర్తిలో భారీ పరిశ్రమలు

## పలు యూనిట్లకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

## అల్డిక్సన్, మరికొన్ని సంస్థలను ప్రారంభించిన ముఖ్యమంత్రి

**కడప కార్పొరేషన్, జులై 10 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కడప జిల్లాలోని కొప్పర్తి మెగా ఇండ స్ట్రియల్ పార్కు కేంద్రంగా పారిశ్రామిక రంగం పరుగులు పెడుతోంది. సోమవారం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి కొప్పర్తి మెగా ఇండస్ట్రి యల్ పార్కు నందు అల్డిక్సన్ యూనిట్‌ను ప్రారంభిం చారు. అలాగే టక్నోడోమ్, పర్చువల్ మేజ్ సంస్థ లకు శంఖుస్థాన చేశారు. 2007 నుంచి పర్చు వల్ మ్యాప్ ఆధారిత సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేస్తున్న పర్చువల్ మేజ్ సాఫ్టిన్ ప్రైవేట్ లిమిటెడ్ కొప్పర్తిలో వైఎస్ఆర్ ఈఎంసిలో తమ ఉత్పత్తులను ప్రారంభించేందుకు ముందుకు వచ్చిం దని అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు వాడే బ్యాటరీలు, జిపిఎస్‌ట్రాకర్, స్మార్ట్ పిసిబీ వంటి అధునాతన డివైస్ పరికరాలను ≫2


సోమవారం కొప్పర్తిలో ప్రారంభించిన పరిశ్రమకు సిఎం జగన్ సమక్షంలో ఒప్పందం దృశ్యం

## ఎపిఐఐసి ఎండి ప్రవీణ్ కుమార్‌కు జైలుశిక్ష, జరిమానా

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసులో ఐఎఎస్ అధికారి,ఎపిఐఐసి ఎండీ ప్రవీణ్‌కుమార్‌కు హైకోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించింది. గతంలో విశాఖపట్టణం కలెక్టర్‌గా ఉన్న సమయంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని కోర్టుధిక్కకరణ కేసు నమోదైంది. భీమునిపట్టణం మండలంలోని కాపులప్పాడ గ్రామం పరిధిలో ఏడుఎకరాల భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేసి, నిషేధిత భూముల జాబితాలో చేర్చారని అభియోగాలు వచ్చాయి.ఈ భూములను నిషేదిత జాబితా నుంచి తొలిగించాలని 2017లో హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో కోర్టు దిక్కరణ పిటిషన్ దాఖలైంది.పిటిషన్‌పై నేడు ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఉద్దేశపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులను ప్రవీణ్ కుమార్ ఉల్లంఘించారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ప్రవీణ్‌కుమార్‌కు రెండు వారాల జైలు శిక్ష, రూ.25వేల ≫2

## పవన్‌ను ప్రజలు నమ్మడం లేదు..

### - మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జులై 10, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద, ప్రభుత్వం మీద చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు బహిరంగసభలో పవన్ కల్యాణ్ ≫2

## పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు

### మహిళలను అవమానించడం తగదు: వాసిరెడ్డి పద్మ

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మహిళలను కించపరిచే రీతిలో మాట్లాడటమే కాకుండా, వ్యవస్థలను అవమాన పరిచే దిశలో మాట్లాడటం సరికాదని మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు. ఆయన వాలంటీర్లును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై వివరాలు కోరుతూ మహిళా కమీషన్ ద్వారా నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటకు తీసుకుని వస్తున్న గ్రామ/వార్డు సచివాలయ వాలంటీర్లును అవమాన పరిచేరీతిలో మాట్లాడాన్ని బట్టి చూస్తే ఆయన ఎంతటి నీచస్థితిలో ఆలోచిస్తున్నారో అర్ధమవుతుందన్నారు.ఏలూరు వారాహియాత్రలో భాగంగా పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో ఒంటరి మహిళల అదృశ్యానికి వాలంటీర్లు కారణమని వ్యాఖ్యానించారు.ఇందుకు కేంద్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఇచ్చిన లెక్కలు తన దగ్గరున్నాయని వెల్లడించారు.
పవన్ వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా వివాదస్పదంగా మారాయి,దాదాపు రాష్ట్ర మంతటా పవన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు, ఉద్యమాలు సాగుతున్నాయి. ఆయన దిష్టిబొమ్మలు తగులబెట్టారు. ఈ నేపథ్యంలో ఇందుకు స్పందన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పవన్‌పై విరుచుకుపడ్డారు.ఇష్టంవచ్చినట్లు వ్యాఖ్యలు చేసి పవన్ తప్పించుకోలేరని విమర్శించారు. వాలంటీర్లుకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతుందనే అనుమానం కలుగుతోందన్నారు.పవన్ చెప్పుతున్న 30వేల ≫2





సోమవారం ఢిల్లీలో కురిసిన భారీవర్షానికి నీటమునిగిన వాహనాలు

# ముంపు

పడుతున్నారు. ప్రగతి మైదాన్ టన్నెల్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అదేవిధంగా అటు హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్ నది ఉగ్రరూపం దాల్చింది. ఈ నది ఉధృతికి ఇప్పటికే పలు చోట్ల వంతెనలు కొట్టుకుపోగా, రహదారులు దెబ్బ తిన్నాయి. రానున్న గంటల్లో హిమాచల్ వ్యాప్తంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో 10 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని రాష్ట్రముఖ్యమంత్రి ప్రజలకు సూచించారు. హిమాచల్‌లో పలు నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. భారీ వృక్షాలు నేలకూలాయి. అటు ఉత్తరఖండ్, ఉత్తరప్రదేశ్‌లోనూ భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక యంత్రాంగం రంగంలోకి దిగి వరదల్లో చిక్కుకున్న వారిని సాహసోపేతమైరనమ ఆపరేషన్ చేట్టి బియాస్ నదిలో చిక్కుకున్న ఆరుగురిని కాపాడారు.

**ఢిల్లీ వరద ముప్పుపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్**

దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలకు యమునానది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే వార్నింగ్ మార్క్‌ను దాటిన నది నీటి మట్టం ప్రమాదకరస్థాయికి చేరువైంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వర్షాలపై అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతానికి ఢిల్లీకి వరద పరిస్థితి రాకపోవచ్చని పేర్కొన్నారు. ఇది ఒకర్నొకరు నిందించుకునే సమయంకాదు. ప్రజలకు సహాయం అందించేందుకు మనమంతా కలిసి పనిచేయాలి. యమునా నదిలో నీటిమట్టం పెరుగుతుండటంతో కేంద్ర జల కమిషన్‌ను సంప్రదించాం. అయితే ఢిల్లీలో వరదలు సంభవించే పరిస్థితులు ప్రస్తుతానికి లేవని నిపుణులు అంచనావేస్తున్నారు. అయితే పరిస్థితులకు అనుగుణంగా మేం సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ నీటి మట్టం 206 మీటర్ల దాటితే యమునా నది పరిసరాల్లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను ఖాళీ చేయిస్తాం అని వెల్లడించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రోడ్లపై గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఢిల్లీలో రోడ్డు కుంగిన ఘటనపై విచారణకు ఆదేశించినట్టు చెప్పారు. భారీ వర్షాల కారణంగా హతనికుండ్ బ్యారేజ్ నుంచి హర్యానా మరింతగా ఈనటిని విడుదల చేసింది. దీంతో యమునా నది నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది. ప్రస్తుతం ఉన్న అధికారిక సమాచారం ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జివద్ద యమునా నది నీటిమట్టం వార్నింగ్ మార్క్ దాటి 204.63 మీటర్లకు చేరింది. రేపు మధ్యాహ్నంనాటికి నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటి 205.5 మీటర్లకు చేరే అవకాశముందని అధికారులు అంచనావేస్తున్నారు. ఢిల్లీ మంత్రి అతిషి యమునా నది పరిస్థితిని పర్యవేక్షించారు.

**వర్షాలపై పిఎం మోడీ సమీక్ష**

భారీ వర్షాలకు ఉత్తరాది రాష్ట్రాలు వణికిపోతున్నాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీతోపాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకశ్మీర్,పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో నదులు, వాగులు పొంగి పొర్లుతున్నాయి. రోడ్లు, భవనాలు నీటిలో కొట్టుకుపోతున్నాయి.

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్, ఢిల్లీతోపాటు సమీప ప్రాంతాలకు వరద ముప్పు ఉందని హెచ్చరించింది. ఇప్పటికే యమునా నది వార్నింగ్‌మార్క్‌ను దాటి ప్రమాదకరస్థాయికి చేరువైంది. మరోవైపు దేశ వ్యాప్తంగా రిజర్వాయర్లలో నీటిమట్టాలు క్రమంగా పెరుగుతున్నాయని సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా తెలిపింది.

## లంకభూములు సాగు చేసుకుంటున్న
# రైతులకు పట్టాలు

**54వేల ఎకరాల భూములు 19,176మంది రైతులకు పంపిణీ: సిఎం జగన్**

**విజయవాడ, జులై10, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు తాము సాగు చేసుకుంటున్న లంకభూములపై హక్కు కల్పించే దిశలో ప్రభుత్వం హక్కులు కల్పించనున్నది.ఆ దిశలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసే దిశలో కార్యాచరణను చేపట్టింది.కృష్ణా,గోదావరి నదీ తీరంలో ఉన్న లంక భూముల్లో పంటలను సాగు చేసుకుంటున్న 19వేలమంది రైతులకు పట్టాలను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.మొత్తం 54 వేల ఎకరాల లంకభూములను రైతులకు డి.పట్టాలు ఇవ్వడం ద్వారా వారికి హక్కులు కల్పించే దిశలో తక్షణ కార్యాచరణ చేపట్టాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి కృష్ణా,గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ఒండ్రు మట్టి ఒక దగ్గర చేరి కాలక్రమేణా సాధారణ భూములుగా మారి సారవంతంగా ఉండటంతో రైతులు వాటిని సాగు చేసుకుంటారు. ఈ భూములను మూడు కేటగిరిలుగా విభజించారు. గట్టుకు దగ్గరగా ఉండి వరద వచ్చినా కొట్టుకుపోని భూమిని ఏ- కేటగిరి,ఏ,బి కేటగిరికి అనుకుని కొంత నదిలోకి ఉన్న భూమిని బి.కేటగిరి,ఏ,బి కేటగిరికి అనుకుని వరదలొస్తే పూర్తిగా మునిగిపోయే భూమిని సి- కేటగిరిగా విభజించారు.నిబంధనలకు అనుగుణంగా లంక భూములను కేటగిరి చేసే దిశలో అధికారులు చర్యలు చేపట్టారు,సి- క్లాస్ నుంచి బి- క్లాస్‌కు భూముల కేటగిరిని మార్చాలనే అంశాలకు సంబంధించి 2,628 ఎకరాలకు సంబంధించి అర్జీలు అధికారుల పరిశీలనలో ఉన్నాయి,జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, రివర్ కన్జర్వేటర్(ఇరిగేషన్ ఈఈ)లతో ఏర్పాటైన కమిటీలు వాటిలో నిబంధనల ప్రకారం సుమారు 1,370 ఎకరాలు కేటగిరి మార్చేందుకు అనుమతిచ్చాయి.కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు,గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని ఈ మూడు కేటగిరిల్లో లంక భూములను సాగుచేసుకుంటున్న అనేక మంది రైతులు పట్టాలులేవు.తమకు పట్టాలివ్వాలని అక్కడి రైతులు అనేక ఏళ్లుగా ప్రభుత్వాలను కోరుతున్నారు,గత ప్రభుత్వాలు వారి అభ్యర్ధులపై తగిన స్పందన రాలేదు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి సమస్యను సానుకూల రీతిలో పరిష్కరించేందుకు సిద్ధమైంది. వివాదాల్లేకుండా సాగు చేసుకుంటున్న అర్హులకు పట్టాలిచ్చేందుకు వీలుగా లంక భూముల అసైన్ నిబంధనలను సవరించింది.ఈ నిబంధనల ప్రకారం దరఖాస్తులు తీసుకోగా ఎనిమిది జిల్లాల నుంచి 19,282 దరఖాస్తులు వచ్చాయి,వాటిని పరిశీలించిన రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది.ఏ- కేటగిరిలో 475.93 ఎకరాలు, 1,178 మందికి, బి.-కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి,సి- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.ఇందుకు అసైన్‌మెంట్ కమిటీలు ఆమోదం కూడా తెలిపాయి.ఈ భూములను జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు. సాధారణ వ్యవసాయ భూముల పంపిణీలో ఇచ్చే ప్రతి పట్టాపై తహసీల్దార్ సంతకం ఉంటుంది.అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించి 6,257 మందికిపట్టాలు ఇవ్వనున్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేసారు.ఈ వారంలో ఏపీ మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది,ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు.తద్వారా లంకభూములకు సంబంధించి రైతులకు పట్టాలను ఇచ్చే కార్యక్రమాన్ని సిఎం జగన్ చేపడతారు.ఈ రైతులు డి-పట్టాలు పొందనున్నట్లికి,వీరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే వీలును కల్పించే దిశలోనే ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇదే సందర్భంలో సిఎం జగన్ రైతులకు రైతు భరోసా- పీఎంకిసాన్ సదుపాయాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వైఎస్సార్ రైతు భరోసా - వ్యవసాయానికి ఊతంగా అమలు చేస్తున్నారు.ఏటా రు.13,500 చొప్పున 5 సంవత్సరాలకు రు.67,500 పెట్టుబడి సాయం. పంట వేసేటప్పుడు, పంట కోసేటప్పుడు, సంక్రాంతి పండగ నాటికి మూడు విడతలుగా, 49లక్షలమంది రైతులకు దాదాపు రు.6,500 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో 10,641 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. రైతులకు రైతుభరోసా కేంద్రాలద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు, ఈ-క్రాపింగ్ ద్వారా రుణాలు ఇప్పించడం దగ్గర నుండి ఇన్సూరెన్స్ వరకు, పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర రు.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసారు.అంతే కాకుండా రైతులకు యంత్రసేవ పరిధిలో సహకారం అందిస్తారు.వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కలిస్తారు.లంక భూముల రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సహకారం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.



సమస్యలు పరిష్కరించాలంటూ మహాధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# అంగన్‌వాడీ కార్యకర్తల 36గంటల మహాధర్నా

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను సిఎం జగన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద దీక్షలను చేట్టారు. 36గంటల పాటు మహాధర్నాలు కొనసాగుతాయి.ఈ ఆందోళనకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోను అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు జరిపారు.ఈ ఉద్యమంలో భాగంగా విజయవాడ ధర్నాచౌక్ వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు 36గంటల మహాధర్నా చేపట్టారు,ఈ నిరసనకు వందలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. తెలంగాణా కంటే అదనంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వం స్పందించకపోతే సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.సమస్యలు పరిష్కరించడం మానేసి, దీక్షలో పాల్గొంటే ఉద్యోగాల నుంచి తొలిగిస్తామంటూ బెదిరిస్తున్నారని ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు వెల్లడించారు.

తమకు ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలను, బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ కోరారు. గ్రాట్యుటీ, ఉద్యోగ విరమణ ప్రయోజనాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక దీక్షలు చేస్తామని హెచ్చరించారు. మంత్రిమండలి సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేసారు, అంగన్‌వాడీ కార్యకర్తలు అనంతపురం, విశాఖపట్టణం అనకాపల్లి, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం, కడప తదితర జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల దీక్షలు కొనసాగుతున్నాయి.

# పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు

మిస్సింగ్ కేసులకు లెక్క చెప్పాలని డిమాండ్ చేసారు.యువతి చెడిపోవడానికి పవన్ సినిమాలే కారణమని చెప్పారు.పవన్ మహిళలను ఉద్దేశించి చేసిన పవన్ వ్యాఖ్యలపై భారీగానే ఫిర్యాదులు వస్తున్నాయని వాసిరెడ్డి పద్మ తెలిపారు. ఈ మెయిల్స్ ద్వారా మహిళా సంఘాలు, వాలంటీర్లు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు.ఈ క్రమంలో పవన్‌కు నోటీసులు జారీ చేస్తున్నట్లు వాసిరెడ్డి పద్మ తెలిపారు. వాలంటీర్లపై పవన్ విషయం కక్కుతున్నారు. ఆయనకు ఏఇంటిలిజెన్స్ అధికారి చెప్పారో సమాధానం చెప్పాలన్నారు.ఇష్టానుసారం వ్యాఖ్యలు చేసి పవన్ తప్పించుకోలేరని విమర్శించారు. పవన్ చెప్తున్న 30వేల మిస్సింగ్ కేసులకు లెక్క చెప్పాలని డిమాండ్‌చేసారు."రాష్ట్రంలో ముప్పయి వేలమంది మహిళలు మాయమయ్యారని,దీనికి వాలంటీర్లు కారణమని కేంద్ర ఇంటలిజెన్స్ మీకు చెప్పినట్లు వ్యాఖ్యానించారు.సమాజంలో మహిళ భద్రతపై భీతిగొలిపే మీ కామెంట్లుకు ఆధారాలు ఏంటీ? మీ వ్యాఖ్యలే ఒంటరి మహిళ గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉన్నాయి. ఎంత మంది ఒంటరి మహిళలను వాలంటీర్లు సంఘ విద్రోహులకు అప్పగించారని కేంద్రం మీకు చెప్పింది? దీనికి ఆధారాలు మీకు చూపారా? నిరాధార ఆరోపణలతో మహిళలను భయభ్రాంతులకు గురిచేసే మాటలను రాజకీయం కోసం మాట్లాడుతున్నారా? మీరుచెప్పిన మహిళల అదృశ్య లెక్కలు, ఆధారాలను 10రోజులుగా మహిళా కమీషన్‌కు మీరు తెలియపరచాలని మహిళా కమీషన్ తన నోటీసులో పేర్కొంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 842573
2nd Prize Rs.7000/- 57400
3rd Prize Rs.3500/-
02998 04802 14882 25988 38035
38881 41014 50576 62877 77912
4th Prize Rs.200/-
0427 0649 2569 4677 5317 6390 6561
8351 8576 9952
5th Prize Rs.100/-
0088 0628 1053 2370 3793 3995 7595
8515 9155 9164
6th Prize Rs.50/-
0145 1164 2981 4232 5246 6738 8652
0186 1192 3016 4245 5305 6773 8776
0188 1230 3034 4246 5518 6970 8873
0297 1247 3102 4342 5532 7027 8955
0376 1289 3363 4366 5555 7097 9081
0399 1373 3402 4394 5720 7165 9486
0474 1411 3438 4493 5876 7262 9617
0601 1454 3477 4570 5961 7367 9619
0794 1645 3623 4624 5979 7459 9838
0917 1768 3677 4783 6322 7537 9996
0938 1884 3721 4928 6389 7549
0971 1953 3809 4980 6475 7787
1027 2188 3862 4995 6589 7853
1089 2892 3893 5047 6624 8039
1096 2961 4073 5078 6712 8343

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 485837
2nd Prize Rs.7000/- 52687
3rd Prize Rs.3500/-
17138 32198 57943 58648 62439
72284 72646 73176 78667 96884
4th Prize Rs.200/-
1735 2227 2595 6077 6633 7858 8068
8257 8395 8728
5th Prize Rs.100/-
0476 0839 2673 3653 4400 6927 8246
8642 9048 9200
6th Prize Rs.50/-
0286 1397 2596 4427 6283 7947 9230
0374 1400 2929 4428 6500 8021 9331
0475 1660 2935 4457 6574 8022 9441
0518 1777 2952 4743 6748 8039 9503
0576 1779 3032 4785 6757 8226 9581
0630 1820 3134 4798 6842 8255 9609
0729 1823 3164 4933 6843 8556 9615
0744 2021 3501 5237 6940 8578 9634
0871 2125 3557 5602 6976 8586 9740
0931 2208 3629 5856 7083 8619 9779
1010 2245 3916 6006 7222 8809
1082 2264 3929 6052 7263 8850
1113 2340 3997 6068 7374 9046
1346 2512 4069 6126 7414 9127
1359 2546 4245 6149 7849 9185

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:10/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 167995
2nd Prize Rs.7000/- 77816
3rd Prize Rs.3500/-
00620 00787 04748 14122 18304
39658 45430 51923 62721 80428
4th Prize Rs.200/-
1723 1739 1922 3672 3702 5444 5724
6149 7894 8453
5th Prize Rs.100/-
1002 1039 1421 3198 4057 6575 7135
7722 9338 9435
6th Prize Rs.50/-
0044 1220 2349 3894 5206 7093 8420
0098 1239 2432 3989 5348 7213 8549
0173 1276 2495 4040 5599 7331 8821
0191 1290 2548 4046 5887 7499 8930
0269 1305 2696 4068 5995 7536 9050
0456 1535 2903 4110 5996 7635 9304
0799 1607 2910 4368 6111 7646 9567
0825 1650 2917 4391 6151 7698 9688
0921 1810 2971 4414 6278 7782 9922
0946 1854 3039 4453 6344 7809 9986
0973 1962 3043 4495 6438 7813
1049 2150 3479 4588 6517 7828
1063 2194 3484 4608 6955 7862
1140 2202 3848 4801 6968 7973
1144 2283 3878 4977 7092 8346

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 526749
2nd Prize Rs.7000/- 14096
3rd Prize Rs.3500/-
00910 02254 27965 34651 35074
37345 42883 42903 52931 57728
4th Prize Rs.200/-
1111 1840 2548 5408 5514 6968 8432
9214 9449 9568
5th Prize Rs.100/-
2484 4780 4884 5302 6427 6877 7693
9533 9583 9859
6th Prize Rs.50/-
0137 1451 2978 3960 5512 7377 8993
0180 1465 3079 4115 5540 7686 9117
0257 1568 3113 4401 5714 7786 9138
0383 1721 3133 4404 5787 8044 9378
0422 1870 3273 4406 6009 8103 9513
0489 1901 3322 4720 6304 8373 9549
0691 1945 3393 4776 6444 8487 9582
0703 2022 3435 4778 6593 8706 9589
0833 2026 3575 4913 6625 8731 9700
0875 2264 3657 5119 6692 8765 9968
0991 2367 3768 5135 7034 8849
1061 2487 3788 5207 7228 8890
1128 2589 3866 5276 7297 8917
1144 2714 3870 5293 7332 8923
1287 2974 3933 5454 7346 8971

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 364772
2nd Prize Rs.7000/- 24128
3rd Prize Rs.3500/-
01763 01906 05874 16158 26230
44957 62408 66436 67149 82535
4th Prize Rs.200/-
1103 1887 2395 3254 3542 4119 4670
9438 9473 9927
5th Prize Rs.100/-
0924 1150 1281 1506 1865 2214 3709
4912 5093 5532
6th Prize Rs.50/-
0095 1032 2357 3703 5170 6694 8790
0101 1056 2370 3744 5211 6730 8844
0129 1194 2386 3888 5229 6763 9035
0159 1228 2448 3946 5239 7182 9040
0236 1367 2481 3984 5330 7446 9133
0258 1424 2541 4040 5438 7651 9192
0397 1553 2647 4078 5446 8030 9346
0537 1598 2676 4143 5480 8041 9919
0648 1628 2835 4171 5528 8294 9924
0724 1640 2959 4203 5659 8335 9974
0770 1777 3031 4600 5917 8426
0863 1966 3048 4663 6119 8440
0909 2126 3210 4954 6164 8471
0972 2202 3252 5035 6467 8509
0976 2351 3481 5085 6561 8529

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 275384
2nd Prize Rs.7000/- 81302
3rd Prize Rs.3500/-
00850 21155 26530 36757 40806
55113 56677 82936 85444 98789
4th Prize Rs.200/-
0621 1486 2191 2925 3399 3833 4367
6830 8386 9492
5th Prize Rs.100/-
1334 1872 2809 5158 5843 6348 7145
8248 8811 9895
6th Prize Rs.50/-
0029 1259 3062 5041 6347 7565 8662
0197 1328 3107 5088 6415 7637 8728
0264 1356 3161 5124 6485 7654 8876
0300 1377 3347 5209 6513 7660 8877
0679 1983 3365 5248 6690 7754 8920
0733 1987 3524 5254 6715 7856 9020
0734 2014 3757 5495 6873 7938 9251
0856 2032 3829 5529 6941 7952 9650
0962 2163 3838 5551 7046 8147 9742
0994 2174 4542 5624 7054 8261 9935
1031 2289 4640 5855 7083 8398
1074 2391 4747 5887 7125 8460
1108 2623 4903 5933 7213 8467
1142 2740 4943 5986 7450 8521
1209 2987 5022 6220 7454 8649

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 422952
2nd Prize Rs.7000/- 47677
3rd Prize Rs.3500/-
12961 15427 45112 49753 58189
73398 90487 92686 98839 99688
4th Prize Rs.200/-
0676 1894 2607 5778 5783 7006 7846
9176 9273 9891
5th Prize Rs.100/-
1298 1707 2609 4212 6396 6687 7387
7689 9577 9993
6th Prize Rs.50/-
0023 2074 3502 5892 6885 7857 9133
0080 2113 3565 5978 6932 7923 9168
0152 2173 3679 5985 6958 8003 9239
0195 2224 3719 6001 7034 8029 9390
0217 2226 3891 6016 7043 8367 9441
0371 2306 4340 6039 7166 8379 9561
0541 2319 5173 6086 7228 8481 9615
0613 2429 5178 6228 7274 8563 9661
1065 2562 5204 6268 7287 8669 9893
1187 2715 5409 6295 7311 8671 9940
1190 2732 5444 6386 7395 8677
1254 2937 5479 6520 7406 8742
1683 3284 5601 6728 7643 8924
1980 3306 5753 6755 7651 9006
2013 3318 5891 6861 7810 9107

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 781784
2nd Prize Rs.7000/- 26958
3rd Prize Rs.3500/-
16849 17190 33084 34905 39880
46434 88567 92516 96338 96844
4th Prize Rs.200/-
0059 0228 0687 3011 3694 4015 4033
6236 6761 8415
5th Prize Rs.100/-
0362 0442 1026 1648 2272 3630 4529
6259 9832 9901
6th Prize Rs.50/-
0046 0933 2517 4316 5900 6949 9224
0051 0934 2600 4366 5974 7037 9236
0062 1211 2734 4386 6002 7323 9433
0188 1371 3043 4415 6018 7498 9466
0251 1491 3076 4499 6170 7555 9565
0282 1495 3081 4558 6185 7911 9607
0342 1674 3109 4588 6220 7972 9677
0427 1708 3315 4644 6251 8090 9820
0506 1821 3365 4699 6256 8192 9834
0762 1906 3573 4700 6317 8381 9940
0806 2301 3657 4866 6340 8421
0851 2317 3736 4956 6383 8546
0870 2352 3829 4990 6605 8551
0897 2415 3952 5115 6606 8956
0905 2512 4309 5729 6817 9051

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 353628
2nd Prize Rs.7000/- 32332
3rd Prize Rs.3500/-
04376 09502 17009 19435 22693
26046 46121 65602 79942 83680
4th Prize Rs.200/-
1134 1386 3721 4115 5246 5739 6504
9587 9628 9900
5th Prize Rs.100/-
2486 3327 3429 5025 5452 6983 8766
9649 9692 9840
6th Prize Rs.50/-
0073 1600 2428 4444 5611 7257 9311
0385 1644 2589 4676 5616 7262 9351
0594 1654 2686 4751 5645 7561 9355
0730 1693 2777 4858 5689 7746 9470
0800 1728 3222 4926 5840 7811 9528
0801 1774 3534 4937 5976 7852 9535
0873 1863 3578 5043 6051 7914 9536
0879 1896 3730 5045 6088 7939 9580
0966 1934 3788 5053 6123 8038 9619
1071 2058 3842 5129 6159 8311 9660
1102 2068 3915 5130 6234 8499
1209 2126 4094 5419 6251 8604
1320 2152 4250 5425 6363 8909
1326 2178 4349 5431 6967 8941
1337 2364 4366 5600 7082 9064

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 432477
2nd Prize Rs.7000/- 54188
3rd Prize Rs.3500/-
03429 13833 15374 27814 32512
34862 46113 53668 77522 93334
4th Prize Rs.200/-
0605 2633 2851 3494 3848 4172 7687
8590 8642 8647
5th Prize Rs.100/-
1153 1443 1668 2377 2897 4351 4655
4849 7635 8133
6th Prize Rs.50/-
0182 1691 3315 5086 6481 7944 9546
0381 1720 3438 5106 6562 8234 9594
0482 1871 3532 5369 6595 8299 9612
0601 1906 3565 5459 6645 8303 9705
0614 1928 3569 5506 6969 8305 9749
0732 2014 3605 5751 7107 8452 9774
0804 2025 3704 5826 7227 8620 9922
0914 2052 4008 5966 7314 8720 9938
1137 2335 4196 6046 7360 8891 9979
1295 2467 4203 6133 7397 9010 9988
1458 2508 4214 6151 7572 9019
1494 2670 4300 6253 7580 9166
1517 2882 4473 6378 7651 9173
1608 3069 4912 6385 7748 9486
1674 3081 4932 6423 7848 9526

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 816657
2nd Prize Rs.7000/- 62932
3rd Prize Rs.3500/-
16307 27644 38447 49274 49946
51184 62643 73714 84930 95623
4th Prize Rs.200/-
0989 2498 2980 3227 3839 5265 5692
7504 8345 9159
5th Prize Rs.100/-
1852 1936 3391 4723 5372 6589 7542
8264 8684 8876
6th Prize Rs.50/-
0122 1748 3135 4884 6345 7497 8967
0263 1782 3191 4934 6406 7581 9256
0370 1792 3314 5231 6467 7637 9275
0452 1835 3369 5363 6760 7691 9298
0466 1875 3497 5402 6772 7832 9353
0622 1904 3501 5509 6799 7839 9377
0701 1979 3773 5618 6925 7914 9523
0750 2080 3978 5869 6984 8152 9538
1303 2171 4293 5946 7347 8309 9600
1342 2357 4480 5987 7382 8344 9694
1356 2438 4514 5995 7415 8431
1414 2751 4549 6120 7455 8493
1550 2857 4565 6209 7465 8572
1655 2935 4732 6231 7468 8671
1706 3042 4758 6239 7485 8818

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 237899
2nd Prize Rs.7000/- 61435
3rd Prize Rs.3500/-
15266 26232 37417 48643 59383
61977 72614 83911 94100 94758
4th Prize Rs.200/-
0621 2091 3782 4603 5360 5692 6000
6379 6984 9684
5th Prize Rs.100/-
0732 1753 4990 5626 7636 8454 8936
9147 9792 9832
6th Prize Rs.50/-
0186 1856 3862 5462 6463 7689 9068
0204 1954 4137 5561 6480 7767 9101
0445 2114 4218 5628 6553 7820 9213
0450 2318 4294 5659 6594 8055 9483
0552 2337 4407 5888 6602 8132 9517
0558 2522 4650 5892 6616 8200 9564
0643 2548 4788 5899 6662 8372 9628
0661 2585 4798 5992 6728 8407 9685
0699 3119 4814 6140 6781 8429 9686
1050 3166 4984 6243 6988 8443 9971
1139 3448 5055 6321 7143 8458
1246 3530 5089 6404 7176 8502
1449 3635 5116 6428 7461 8710
1733 3661 5244 6435 7586 8838
1777 3713 5316 6446 7629 8910

# కొప్పర్తిలో భారీ పరిశ్రమలు



కొప్పర్తిలో ప్రారంభమైన ఒక యూనిట్‌ను పరిశీలిస్తున్న సిఎం జగన్

ఉత్పత్తి చేసే యూనిట్ స్థాపన రూ. 7,110 కోట్ల పెట్టుబడితో 7,210 ఎకరాల్లో యూనిట్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సుమారు 1,350 మందికిపైగా ఉద్యగ అవకాశాలు అందనున్నాయి. అనంతరం అరబ్ దేశాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన ఎలిస్టా కంపెనీకి అనుబంధంగా అభివృద్ధి చెందుతున్న టెక్నోడోమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్సుమర్ ఎలక్ట్రానిక్ కంపెనీ వైఎస్ఆర్ ఈఎంసిలో రూ. 52 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తుల యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 286.11 ఎకరాల విస్తీర్ణంతో ఎపిఐఐసి వైఎస్ఆర్ ఇఎంసిఇ ఫేస్-1లో భాగంగా ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పిత్తి చేసే ఉద్దేశ్యంతో రూ. 127 కోట్ల పెట్టుబడితో సీసి కెమెరాలు, డిజిటల్ వీడియో రికార్డర్లు మెదలైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేస్తుందని ఇందులో 1800 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. అనంతనం ఛాన్‌ల్ప్లే ప్రైవేటు లిమిటెడ్ సంస్థ 100 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న సంస్థకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాన చేశారు. ఇవే కాక మరిన్ని సంస్థలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, మైనార్టీ శాఖామంత్రి అంజాద్ బాష, ఎం.పి. అవినాష్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఎస్పీ అన్బురాజన్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జడ్పిటిసి నరేన్ రామాంజనేయు రెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ను ప్రజలు నమ్మడం లేదు..

ప్రసంగం వింటుంటే తిరుగుబోతు సంసారం గురించి మాట్లాడినట్టుందని అన్నారు. రాజకీయంగా నైరాస్యం ఆవహించి పవన్ ఉన్మాదిగా మాట్లాడుతున్నాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ తను అధికారంలోకి వస్తే ఆయన ప్రజలకు ఏం చేస్తాడో చెప్పాలి కానీ, నిత్యం జగన్మోహన్‌రెడ్డిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిందించడం వల్ల ఆయనకి ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించారు. పవన్ వ్యాఖ్యలు ఆయన కిరాయి కార్యకర్తలకు, సైకో ఫ్యాన్స్‌కు నచ్చొచ్చు కానీ, పచ్చి అబద్దాలు మాట్లాడుతున్న పవన్ కల్యాణ్‌ను జనం నమ్మడం లేదని అమర్నాథ్ అన్నారు. పవన్ కల్యాణ్ తరచూ తన సమావేశాలలో చెప్పులు చూపిస్తున్నాడని, ఆయన మాటలకు విసిగిపోయిన జనం ఆయనకే చెప్పులు చూపించే పరిస్థితి దగ్గర పడిందని అమర్నాథ్ చెప్పారు. ఎన్సిఆర్బి నివేదిక ఆధారంగా పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటల్లో నిజం లేదని, అవికాకి లెక్కలా? చంద్రబాబు ఇచ్చిన కాగితం లెక్కలా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడైనా గౌరవించారా? అని అయిన ప్రశ్నించారు. చంద్రబాబును తప్పవేరే ఎవరిని గౌరవించని సంప్రదాయం పవన్ కళ్యాణ్‌ది అని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సినిమా రంగానికి చెందిన కమెడియన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులు ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతున్నారని పవర్ స్టార్‌గా చెప్పుకుంటున్న పవన్ కల్యాణ్ ఎందుకు గెలవలేక పోతున్నరని అమర్నాథ్ ప్రశ్నించారు. ఆయన నిలకడ లేనితనం, అనాలోచిత నిర్ణయాలే దీనికి కారణం అని అన్నారు. పవన్ కల్యాణ్‌కి అవసరం వచ్చినప్పుడు తల్లిని, సెంటిమెంట్ కోసం భార్యని తెరమీదకు తీసుకొస్తూ ఉంటారని, వీరిని వైఎస్సార్సీ నాయకులు పల్లెత్తు మాటైనా అన్నారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ భార్యని తల్లిని తెలుగుదేశం పార్టీ నాయకులు అవమానిస్తే, ఆయన అనుకూలమైన పత్రికలలో వార్తలు రాయిస్తే వాళ్లని ఏమీ అనలేని ఆయన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ప్రభుత్వం వైసెస్‌ఆర్సిపి రార్యకర్తల మీద ఒంటికాలుపై లేవడం దేనికని ఆయన ప్రశ్నించారు. వాలంటీర్లు వ్యవస్థపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. వాలంటీర్ల వ్యవస్థ గురించి ముస్సోరిలోని ఐఏఎస్ ట్రైనింగ్ సెంటర్లో చెపుతున్నారు అంటే ఆ వ్యవస్థ ఎంత బలమైనతో పవన్ కళ్యాణ్‌కి అర్థం కావట్లేదని మంత్రి ఆన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పవన్ కళ్యాణ్ అవమానపరచడానికి తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. పవన్ కళ్యాణ్‌కు ధైర్యం ఉంటే వాళ్లు అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థ రద్దు చేస్తామని, ఉన్న పథకాలన్నీ రద్దు చేస్తామని చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా అవాస్తవాలు పక్కన పెట్టి వాస్తవాలు తెలుసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అమర్నాథ్ హితవు పలికారు.

# జరిమానా

జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఆ వెంటనే తీర్పు అమలును ప్రవీణ్‌కుమార్ న్యాయవాది ద్వారా చేసిన అభ్యర్ధన మేరకు నాలుగువారాలకు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

11-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
నవమి రా.09-44; అశ్వని రా.11-12
వర్జ్యం రా.07-19 ల 08-52
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** సామాన్య ధన లాభం. భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కన్య:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**ధనుస్సు:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన యోగ సూచనలున్నాయి.

**కుంభం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# షార్‌లో తుది ఏర్పాట్లు, వివిధ పరీక్షలు

## చంద్రయాన్-3 ప్రయోగ ముహూర్తం దగ్గరవుతోంది

## అందరి చూపు ఎల్‌విఎం3-ఎం4 రాకెట్‌పైనే



రాకెట్ శీర్షభాగంలో భద్రంగా ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), జూలై 10 ప్రభాతవార్త:** జాబిల్లి రాక కోసం, వెన్నెల వెలుగుల కోసం పక్షం రోజులకోసారి ఆకాశం ఏ విధంగా ఎదురు చూస్తుందో, చంద్రయాన్-3 ప్రయోగం కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే 3900 కిలోల బరువైన చంద్రయాన్ భద్రంగా ఎల్‌విఎం3 రాకెట్‌లో గువ్వలా ఒదిగి ఉంది. ఈ శాటిలైట్‌ను ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ నిర్ణీత కక్ష్యలోకి చేర్చవలసి ఉంది. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించిన తుది పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక లాంచ్ రిహార్సల్స్ ముగించుకొని ఎల్ఎబి సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొనాల్సి ఉంది. మిషన్ సంసిద్ధత సమావేశం కూడా ముగిసిన తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. రాకెట్ ప్రయోగం కోసం దేశ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఎదురు చూస్తున్నారు.

**ఇది అత్యాధునిక ఉపగ్రహం**

ప్రపంచంలోని అంతరిక్ష శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గ్రహాల పరిశోధనలకోసం అద్భుతాలే సృష్టిస్తున్నారు. చంద్రయాన్-3 కూడా అలాం టిదే. చంద్రునిపై పరిశోధనలు శాస్త్రవేత్తలకు కొత్తకాదు. అయితే ప్రస్తుతం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3లో కూడా విశ్వవ్యాప్తంగా అవసరమైన పరిశోధనల కోసం అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించారు. ఈ పరిశోధనలతో చంద్రునిపై ఉన్న అద్భుత రహస్యాలను కనుక్కొని ప్రపంచ మేధావులు అటువైపు దృష్టి సారించి భారత్‌కు జేజేలు పలికే విధంగా తమ సామర్థ్య ఉంటుందని ఇస్రో పెద్దలుకూడా నమ్ముతున్నారు. గతంలో మంగళ్ యాన్ ప్రయోగం మొదటిసారి విజయవంతమైంది. చంద్రయాన్-1, చంద్రయాన్-2 కూడా పాక్షిక విజయాలు సాధించినప్పటికీ మన సాంకేతిక సామర్థ్యం ప్రపంచానికి తెలిసివచ్చింది. ఇప్పుడు చంద్ర యాన్-3 ఆ దిశలో దిగ్విజయం సాధిస్తే త్వరలోనే సూర్యగ్రహంపై పరిశోధనల కోసం ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని పంపించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.



పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న వలంటీర్లు

# సచివాలయాల వలంటీర్ల ఆందోళన

## పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌ను తమకు క్షమాపణ చెప్పాలని కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాల యాల వాలంటీర్లు ఆందోళన చేపట్టారు. ఒంటరి మహిళల అదృశ్యానికి గ్రామ/వార్డు సచివాలయా వాలెంటీర్లు కారణమవుతున్నారంటూ పవన్ కల్యాణ్ ఏలూరులో వారాహియాత్రలో వ్యాఖ్యానించారు. ఈ అంశం తీవ్ర వివాదానికి దారితీసింది. రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లు ఆందోళన చేపట్టారు. ప్రజలకు సేవ చేస్తున్న తమ పట్ల, తమ వ్యవస్థ పట్ల జనసేన అధినేత అనుచితంగా వ్యాఖ్యానించారిని అభియోగించారు. పవన్ కల్యాణ్‌కు మీ ఇంట్లోనేవారే మహిళలే కన్పిస్తున్నారా? అని ప్రశ్నించారు. వాలంటరీల్లో 60శాతం వరకు మహిళలున్నారనే ఇంగితం లేని స్ధితి పవన్ మాట్లాడారని వారు మండిపడ్డారు. నోటికి ఏదీ వస్తే వాగే విధానం మాట్లాడుకోవాలన్నారు. ఇంత నీచంగా వ్యవహరించే పవన్‌కు మహిళలు గట్టిగానే బుద్ధి చెబుతారన్నారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతంలో వాలెంటీర్లు రోడ్లపైకి వచ్చిన పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఆయన దిష్టిబొమ్మలను, చిత్రపటాలను దగ్ధంచేసారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు. పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, విశాఖ, శ్రీకాకుళం అనకాపల్లి తదితర జిల్లాల్లో పవన్ కల్యాణ్ చిత్రపటానికి చీరలు కట్టి, బొట్టుపెట్టి వాలెంటీర్లు ఆందోళన చేపట్టారు. కొన్ని చోట్ల పవన్ చిత్రపటాలను చింపిపారవేసారు. వాలెంటీర్లు పవన్ రాజకీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆయన తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. విజయనగరం, బాపట్ల ప్రాంతాల్లో పవన్‌కు వ్యతిరేకంగా గ్రామ వాలంటీర్లు ఆందోళన చేసారు.



## భక్తులు దైవనామస్మరణ చేయాలి

### విశ్వప్రియతీర్థస్వామి

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగంలో భక్తులు దైవనామస్మరణతోనే ముక్తి పొందుతారని ఉడిపి అద్మార్ మఠం మఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి ఉద్ఘాటించారు. సోమవారం ఉదయం శిష్యులతో కలిసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామికి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, పారుపత్తేదార్ ఉమామహేశ్వర రెడ్డి ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. ఆలయంలోపల కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేయించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆధ్యాత్మికనగరంలో భజనకళాకారుల శోభాయాత్ర

### గోవిందనామస్మరణలతో పులకింత



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం, దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం తిరుపతిలో భజనమండళ్ల కళాకారుల శోభాయాత్ర జరిగింది. మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా సాయంత్రం 4గంటలకు గోవిందరాజస్వామి ఆలయం నుండి మూడోసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం సుప్రభాతం, సామూహిక భజన కార్యక్రమాలు చేపడతారు. చివరిరోజు 12వతేదీ బుధవారం ఉదయం 4గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద భజనమండళ్ల కళాకారులు భారీగా మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు.

# ఘాట్‌లో ప్రమాదాల నివారణకు వందశాతం చర్యలు



## నిరంతరం నిఘా ఏర్పాటు

### క్షతగాత్రులకు తక్షణచికిత్సఅందించేలా యాక్షన్‌టీమ్

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలక్షేత్రానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తుల వాహనాలు ప్రమాదాలకు గురికాకుండా వందశాతం చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. తిరుమల నుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో నిరంతరం నిఘా ఉంచి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఘాట్‌రోడ్లపై పూర్తిగా ప్రమాదాల నివారణేగాక అదుపుతప్పి యాత్రికుల వాహనాలు ప్రమాదానికి గురైనా క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం తిరుపతి స్విమ్స్, బర్డ్‌ఆస్పత్రులకు తరలించేందుకు వీలుగా యాక్షన్‌టీమ్‌ను ఏర్పాటుచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడిపరిపాలన భవనంలోని ఇఒ ఛాంబర్‌లో తిరుమల ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు వందశాతం చర్యలు తీసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం, వైద్య, ఆర్టీసి, రవాణా, బర్డ్, పద్మావతిచిన్నపిల్లల ఆస్పత్రి అధికారులతో ఇఒ ఏవి ధర్మారెడ్డి సమావేశం నిర్వహించారు. టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్పి కొండయ్య, టిటిడి సిఇ నాగేశ్వరరావు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, డిఎఫ్ఒ శ్రీనివాసులు, ఎస్టేట్ స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, బర్డ్ ఆర్ఎంఒ డాక్టర్ కిశోర్, స్విమ్స్ డాక్టర్ రామ్, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రీహరి, డిటిసి సీతారామిరెడ్డి, జిల్లా ప్రజారవాణా అధికారి జితేంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ఘాట్‌రోడ్లలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ వందశాతం నిఘా పెంచాలన్నారు.

కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రమాదాలనివారణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఘాట్‌రోడ్లలో ప్రమాదాలు జరిగినా క్షతగాత్రులను వెంటనే ఆస్పత్రులకు తరలించేలా అంబులెన్స్‌లు, వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. స్విమ్స్ ఆస్పత్రి వద్ద ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలన్నారు మొదటిఘాట్‌రోడ్లో ప్రమాదకరమైన అవ్వాచారికోన, కపిలతీర్థం పైభాగంలో, మాల్వాడిగుండం వద్ద రోలర్ పోస్టర్ బ్యారియర్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. తిరుమలలో ప్రీపెయిట్ ట్యాక్సీసేవలను అందించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. ఘాట్‌రోడ్లలో ప్రమాదాలకు కారణమయ్యే వాహనాలను గుర్తించి పూర్తిగా నిషేధించాలన్నారు. టిటిడి సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటుచేయాలని ఇఒ ఆదేశించారు. తిరుమలలో ఉచితబస్సు ధర్మరథాలను భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనంగా నడిపేలా, మరిన్ని బస్సులు తీసుకురావాలన్నారు. తిరుమల ఘాట్‌రోడ్డులో ప్రమాదాల నివారణకు, భక్తులు చేపట్టాల్సినవి, చేపట్టకూడనివి రికార్డుచేసి ఆర్టీసి బస్సుల్లో ఆడియోసిస్టమ్‌ద్వారా వినిపించాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను స్వస్థలానికి చేర్చిన పోలీసులు

## పలు రాజకీయ పార్టీల సహకారం

## అతివేగమే ప్రాణాలు తీసింది

## జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి



**శ్రీకాళహస్తి,జులై 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు సంబంధించిన మృత దేహాలను సోమవారం పోస్టుమార్టం జరిపి కుటుంబసభ్యులకు అప్పగించారు. హృదయవిదారకమైన ఈ సంఘటనలు దురదృష్టకరమని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఎస్‌పి పరమేశ్వరరెడ్డి శ్రీకాళహస్తి చేరుకున్నారు. మృతుల కుటుంబసభ్యులు బెంగుళూరు, విజయవాడ నుంచి శ్రీకాళహస్తి చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ బంధువుల రోదనలు, అర్తనాదాలు, హాహాకారాలతో నిండింది. పోస్టు మార్టంకు డాక్టర్లు సహకరించగా రాజకీయ పార్టీలు పార్టీలతో సంబంధం లేకుండా వైఎస్సార్సీ, తెలుగుదేశం నాయకులు సహకరించారు. అయితే అతివేగమే ప్రాణాలు తీసిందని జిల్లా అధికారులు అభిప్రాయపడ్డారు. తిరుపతి, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలకు వస్తున్న భక్తులు కొన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్‌పి సూచించారు.

**డ్రైవర్ల నిర్లక్ష్యం: ప్రాణ సంకటం:**

దూర ప్రాంతాల నుంచి పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీకాళహస్తికి వస్తున్న యాత్రికులు నేడు వాహనాల సంఖ్య పెరగటంతో సొంత వాహనాల్లో వారే డ్రైవింగ్ చేసుకుంటూ వస్తున్నారని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి వివరించారు. అతివేగం ఎంత పులకరింపజేస్తుందో అంతే ప్రాణ హాని కల్గిస్తుందని వివరించారు. ఈ వాస్తవాన్ని వాహనం నడిపే వారు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. అతివేగాన్ని జాతీయ రహదారిలో నియంత్రించుటకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను జిల్లాలో అత్యంత ఖచ్చితంగా అమలు చేస్తున్నారన్నారు.

**అతివేగమే ప్రమాదానికి కారణం:**

మిట్టకండ్రిగ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురుమృతి చెందిన సంఘటనకు కారణం అతివేగమే అని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అన్నారు. తిరుమలేశుని దర్శించుకొని స్వయంగా కుటుంబసభ్యులతో తానే డ్రైవింగ్‌చేసుకుంటూ రమేష్ వచ్చారని వివరించారు. సుదీర్ఘ, సుదూర ప్రయాణం రెస్ట్ లేకపోవటంతో డ్రైవింగ్ చేయటంతో ప్రమాదం జరిగి ఉంటుందని జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి అభిప్రాయపడ్డారు. డ్రైవర్లను నియమించుకోకపోవటం వాహన యజమానులే నడపటం నిద్రలేమి, విశ్రాంతి లేక పోవటంతో క్షణిక కునుకుపాటుతో కుటుంబాలకు కుటుంబాల్లోని అందరి ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయని ఎస్‌పి అభిప్రాయపడ్డారు. ఆదివారం తిరుపతి నుంచి శ్రీకాళహస్తి వైపు వస్తున్న విజయవాడ వాసుల కారు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనటంతో ఆరు ప్రాణాలు గాలిలో కనురెప్పపాటులో కలసి పోయాయన్నారు.

**పోలీసులే అంబులెన్స్‌లను ఏర్పాటు చేసారు**

విజయవాడ నుంచి తిరుమలేశుని దర్శనానికి వచ్చి తిరుగుపయనంలో శ్రీకాళహస్తివద్ద జరిగిన సంఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వస్థలాలకు చేర్చటానికి పోలీసులే అంబులెన్స్‌లను ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి పరమేశ్వరరెడ్డి వివరించారు. ఈ పరిశీలనల్లో అదనపు ఎస్‌పి కులశేఖర్, రేణిగుంట డివైయస్‌పి భవ్యకిషోర్, సిఐలు అంజూ యాదవ్, మల్లికార్జున్, ఆర్‌డిఒ కెయస్ రామారావు, మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర జీవనోపాధి, ఆర్థిక పతిపత్తే ప్రభుత్వ లక్ష్యం

## మహిళల ఆర్థికాభివృద్ధికే 'శ్రీనిధి' ఏర్పాటు: ఎండి నాంచారయ్య



ఎగువవీధి గ్రామంలో స్త్రీనిధి క్లస్టర్‌ను పరిశీలిస్తున్న ఎండి నాంచారయ్య

**శ్రీకాళహస్తిరూరల్, జూలై 10 ప్రభాతవార్త:** సమాజంలో కీలకమైన మహిళల ఆర్థికాభివృద్ధికే యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'శ్రీనిధి'ని ఏర్పాటు చేసారని శ్రీనిధి ఎండి నాంచారయ్య అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం ఎగువ వీధిలో ఏర్పాటు చేసిన కలంకారి యూనిట్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన పథకాలను వివరించారు. మహిళల అభ్యున్నతితోనే సంక్షేమం సాధ్యమని భావించి మహిళలకు 'సుస్థిన జీవనోపాధి-ఆర్థిక పతిపత్తి'కల్పించుటకు నిర్ణయించిందన్నారు.

**నెలకు మహిళల అదాయం రూ.20వేలు కావాలన్నదే సిఎం లక్ష్యం:**

ఆంధ్ర రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు కనీసం రూ.15 నుంచి 20వేలు ఆదాయాలు రావటానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీనిధి పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని నాంచారయ్య తెలిపారు. ఈ అవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మహిళలను 'మహారాణులు చేయాలనే మహోన్నత' లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైయస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ సున్నావడ్డీ, జగనన్న తోడు పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. దీనితో పాటు మహిళలు జీవనోపాధి కోసం నాలుగేళ్లలో స్త్రీనిధి ద్వారా రూ.3500కోట్లు రుణాలు 11శాతం వడ్డీకే అందించటం జరిగిందన్నారు. వారి జీవనోపాధులు పెంపుదలకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్క సభ్యురాలికి స్త్రీ నిధి ద్వారా రూ.50వేలు నుంచి లక్ష వరకు అందించటం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో మహిళలు వారికి అనుకూలం ఉన్న వివిధ రకాల వ్యాపారులు, వ్యవసాయం అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా వారి జీవనోపాధి పెంపొందించే లక్ష్యం కోసం స్త్రీనిధి పని చేస్తుందని అందులో భాగంగా కలంకారి లాంటి యూనిట్లలో పని చేస్తున్న వారికి ఎంతో నైపుణ్యం కలిగిన వారు సొంతంగా మార్కెటింగ్ చేసుకునే సామర్థ్యం లేకపోవుట వలనే వారు నెల జీతంతో పనిచేస్తున్నారన్నారు. దీనికి సెర్ప్‌లో అసక్తి కల్గిన మహిళలకు అన్‌లైన్ మార్కెటింగ్‌లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. సొంతంగా క్లస్టర్ యాక్టివిటీ చేసుకునే వారికి ప్రతిపాదనలు సిబ్బంది ద్వారా అందించాలని సూచించారు. జిల్లా అధికారులు సిఇఓ ఇంతియాజ్ చర్యలు చేపడతారన్నారు. దీనికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్శనలో జిల్లా శ్రీనిధి ఎజిఎం హేమంత్‌కుమార్, ఏరియా కోఆర్డినేటర్ దినేష్‌బాబు, ఎపిఎం సిమునెయ్య, సప్తగిరి బ్యాంకుమేనేజర్ హరిప్రసాద్, శ్రీనిధి మేనేజర్లు వనజ, మురళి, కమ్యూనిటి కోఆర్డినేటర్లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను తట్టుకోలేక టిడిపి నిస్ప్రహలోకి జారిపోతుంది

### ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూలై 10, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి, పేదప్రజల ఉన్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపైనా, ఆయన చేస్తున్న అభవృద్ధి సంక్షేమ పథకాలను తట్టుకోలేక ప్రతిపక్షాలకు గెలుపు ఆశలు సన్నగిల్లుతుంటే టిడిపి నిస్ప్రహలోకి జారిపోతుందని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యాపారుల మధ్య గొడవలను కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌కు అంటగట్టే నీచపు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఎవరైనా కళ్లు తిరిగి కిందపడినా, జ్వరం వచ్చి పడుకున్నా దానికి వైసిపిదే బాధ్యత అనే స్థాయికి ప్రతిపక్షాలు చేరుకున్నారు నేతలు. మీడియాలో ప్రచారంకోసం రోజుకో ఎత్తుగడ వేస్తున్నారని ఎంపి విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు పెరిగిన ఆదరణ!

## ఆఫ్‌లైన్‌లో తిరుమలలో రోజుకు 400 టిక్కెట్లు జారీ

### టిక్కెట్లు పెంచాలని భక్తుల విజ్ఞప్తి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని డబ్బున్న భక్తులు కొంత దగ్గరగా స్వామివారిని సంతృప్తికరంగా దర్శించుకునేందుకు ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శన టిక్కెట్లకు భక్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. రోజువారీగా శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తులు తిరుమలలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయం గోకులం విశ్రాంతి భవనం వద్ద బారులుతీరి నిలబడుతున్నారు. ఈ టిక్కెట్లు జారీ ప్రతిరోజూ ఉదయం 10గంటలకు మొదలవుతున్నా వారాంతం, రద్దీ రోజుల్లో భక్తులు ఉదయం 7-8గంటల సమయానికే గోకులం విశ్రాంతి భవనం వద్ద అదనపు ఇఒ కార్యాలయం వద్ద బారులుతీరి నిలబడుతున్నారు. ప్రతిరోజూ శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు వెయ్యి మాత్రమే జారీచేస్తున్నారు. ఇందులో ముందుగానే ఆన్‌లైన్‌లో 500 టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తిరుమలలో 400 బ్రేక్ టిక్కెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో వందటిక్కెట్లు స్వామివారి దర్శనాలకు ముందురోజు కేటాయిస్తున్నారు. ఇందుకు ప్రతి భక్తుడు తమతమ ఆధార్‌కార్డు ఆధారంగా ఈ టిక్కెట్లను పొందుతున్నారు. శ్రీవాణిట్రస్ట్ క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు భక్తులు 10,500 రూపాయలు చెల్లించాలి. ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్ విరాళాలకు, 500 రూపాయలు బ్రేక్ దర్శన టిక్కెట్‌కు చెల్లిస్తున్నారు. ఇలా ప్రతిరోజూ శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం భక్తుల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌తో రోజువారీగా ఆఫ్‌లైన్‌లో మరో 200వరకు టిక్కెట్లు జారీచేయాలని పలువురు భక్తులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు గంటసమయంలోనే పూర్తిగా జారీ అయిపోతున్నాయి. వారాంతం, రద్దీరోజుల్లో ఈదర్శన టిక్కెట్లకు మరింత డిమాండ్ ఏర్పడుతోంది. 2019లో శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటును ప్రస్తుతం టిటిడి ఇఒ, అప్పటి అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రికగా అభివర్ణించారు. దళారీ వ్యవస్థను నియంత్రించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ చేపట్టింది. ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు 870కోట్ల రూపాయల వరకు విరాళాలు అందాయి. ఈ విరాళాలతో టిటిడి మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం, పాడుబడిన ఆలయాల పునరుద్ధరణ, మరమ్మతులు, ధూపదీప నైవేద్యాలకు నిధులను వ్యయం చేస్తున్నారు.

**దుమారంరేపినా పెరిగిన డిమాండ్:**

తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంలో దళారీవ్యవస్థను పూర్తిగా కట్టడిచేయడానికి ఒక్కో భక్తునికి 10,500 రూపాయలు లెక్కన విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీచేస్తోంది. ఈ టిక్కెట్లు కలిగిన భక్తులు ప్రతిరోజూ ఉదయం 10గంటలకు ఆలయంలోనికి చేరుకుని తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరుని ఆనంద నిలయంలో కులశేఖరపడి వరకు వెళ్లి మరీ దగ్గరగా కనులారా వీక్షించి ఆనందం చెందుతున్నారు. ఇంతటి ప్రాధాన్యత శ్రీవాణి బ్రేక్ దర్శనానికి ఉండటంతో రోజురోజుకూ భక్తుల నుంచి డిమాండ్ కూడా పెరుగుతోంది. ఈ నేపధ్యంలో ఇటీవల కొద్దిరోజులుగా శ్రీవాణి విరాళాలపై రాజకీయ దుమారం చెలరేగింది. అయితే భక్తులు మాత్రం తమ విశ్వాసాలను ఏమాత్రం కోల్పోలేదు. పైగా శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శన టిక్కెట్ల కోసం మరింతగా రెట్టింపవుతున్నారు. ఈ నేపధ్యంలో రోజువారీగా జారీచేస్తున్న 400 టిక్కెట్లను మరో 200వరకు పెంచాలని అత్యధికశాతం మంది భక్తులు తమ అభిప్రాయం వెలిబుస్తున్నారు. ప్రస్తుతం ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న తక్కువ టిక్కెట్లతో భక్తులు కొందరు వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. తిరుమలకు వచ్చిన భక్తులు తమకు ఒక్కరోజుల్లో గోవిందుని దర్శనం చేసుకోవాలనే సుముఖత చూపుతున్న వారంతా శ్రీవాణి బ్రేక్ దర్శనాలపై మొగ్గుచూపుతున్నారు. మరీ టిటిడి ఉన్నతాధికారులు దీనిపై సానుకూలంగానే స్పందిస్తారని భక్తులు ఆశిస్తున్నారు.

# నేటి నుంచి తెలుగురాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 10 ప్రభాతవార్త :** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-యశ్వంతపూర్-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07151 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11 నుంచి సెప్టెంబర్ 26 వరకు ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 6:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07152 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి సెప్టెంబర్ 27 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, గురువారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకీవీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్ (ద్రోణాచలం), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**రాజ్‌కోట్-మహబూబ్‌నగర్-రాజ్‌కోట్ ప్రత్యేక రైళ్లు :**

ప్రతిసోమవారం రాజ్‌కోట్ నుంచి మహబూబ్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 09575 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు, తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి రాజ్‌కోట్ వెళ్లే నెంబర్ 07576 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు. ఈ నెల 15న శనివారం గోరఖ్‌పూర్ నుంచి మహబూబ్‌నగర్‌కు బయల్దేరే నెంబర్05303 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ గోరఖ్‌పూర్ నుంచి శనివారం ఉదయం 8:30 గంటలకు బయల్దేరి ఆదివారం రాత్రి 7:30 గంటలకు మహబూబ్‌నగర్ చేరుకుటుంది.

తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 05304 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17న సోమవారం సాయంత్రం 6:00 గంటలకు మహబూబ్ నగర్ నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 9:00 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖలీయాబాద్, బస్తీ, గోండా, ఐష్‌బాగ్, కాన్పూర్ సెంట్రల్, ఒరయ్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సి, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, ఖాజీపేట, మల్కాజిగిరి, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే సాత్విక శక్తి అవసరం.

- బాబా ఆమ్టే

# ఇటు మబ్బులు.. అటు వరదలు!

మబ్బులు చూసి ముంతలో నీళ్లు పారబోసుకున్నట్లుగా ఉంది రైతుల పరిస్థితి. ఖరీఫ్ సీజన్ ఆరంభంనుండే వానదేవుడు అదిగో ఇదిగో అంటూ రైతుల్లో ఆశలు కల్పిస్తున్నాడు. దట్టమైన మబ్బులు వస్తున్నాయి. మరోకపక్క ఈసారి అవసరం మేరకు వర్షాలు కురుస్తాయని ఎంతో ముందుగానే ఉగాది నాడే పంచాగశ్రవణకర్తలు జోస్యం చెప్పారు. వాతావరణ శాస్త్రజ్ఞులు కూడా వర్షాలకు ఇబ్బంది ఉండకపోవచ్చునని నైరుతి రుతుపవనాలు సకాలంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయని అంచనా వేశారు. అక్కడక్కడ వర్షపు జల్లులు పడుతూనే ఉన్నాయి. ఈ మబ్బులు అప్పుడప్పుడు కురుస్తున్న చిన్నచిన్న వర్షాలతో రైతులు ఆనందంతో సాగుకు శ్రీకారం చుట్టారు. పత్తి, మిర్చి లాంటి వాణిజ్యపంటలతోపాటు వరిసాగుకు నార్లుపోశారు. దాచుకున్న డబ్బుతో కొందరు, అప్పులు చేసి మరికొందరు పెట్టుబడిపెట్టారు. కానీ వర్షాలు ముఖంచాటడంతో సాగు చేసిన అన్నదాతల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. చేతిలో ఉన్న డబ్బుతోసహా అప్పుతెచ్చిందంతా నేలలో పోశారు. మొలకెత్తిన మొక్కలు వాడుముఖంపట్టాయి. కానీ ఇప్పటికీ మబ్బులు మురిపిస్తూనే ఉన్నాయి. ఇంకొక పక్క భారీ వర్షాలంటూ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తూనే ఉన్నారు. కానీ దక్షిణభారతదేశంలో మబ్బులు రైతులతో దోబూచులాడుతుంటే ఉత్తరభారతంలో కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు విరుచుకుపడుతున్నాయి. ఇక్కడ వర్షాభావంతో రైతులు అల్లాడుతుంటే అక్కడ అతివృష్టితో వరదలు చేస్తున్న బీభత్సం కల్లోలం సృష్టిస్తున్నది. ఇప్పటికే వరదల వల్ల పదిహేనుమంది వరకు మరణించినట్లు వార్తలు అందుతున్నాయి. రానున్న రెండురోజుల్లో ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లో భారీవర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా ఢిల్లీలో కురుస్తున్న వర్షాలతో జనజీవనం అతలాకుతలం అవుతున్నది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్లువచ్చి చేరడంతో ట్రాఫిక్‌జామ్‌తో ప్రయాణి కులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఢిల్లీలో 153 మిల్లీమీటర్లు రికార్డుస్థాయిలో 1982 తర్వాత అత్యధిక వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కుండపోత వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను మూడోరోజు కూడా నిలిపివేశారు. అనేకచోట్ల కొండచరియలు విరిగి పడుతుండడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దక్షిణ భారత్‌లో కేరళ, కర్ణాటకలో కూడా వర్షాలు పడుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఏడు జిల్లాల్లో వాతావరణశాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. మొత్తంమీద అతివృష్టికి గురవుతున్న కొన్ని రాష్ట్రాలుతప్ప మిగిలిన భారతదేశవ్యాప్తంగా ఖరీఫ్‌పంటల సాగు ఇరవైఆరుశాతం మేరకు తగ్గుదల నమోదైంది.

నైరుతి రుతుపవనాల ప్రతికూల ప్రభావం ప్రధానంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, తదితర రాష్ట్రాలపై తీవ్రప్రభావం చూపుతున్నది. కేంద్ర, వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం 20.32 మిలియన్‌ల హెక్టార్ల ఖరీఫ్ పంటలు సాగుఅయ్యాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో ప్రధానపంట అయిన వరిసాగు విస్తీర్ణం ఇరవైశాతం తగ్గినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఇబ్బందిగా కన్పిస్తున్నది. సాధారణంగా రోహిణికార్తెలో ఖరీఫ్‌సాగు మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలుపడితే దుక్కులు దున్నడం, నార్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తె బలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢ నమ్మకం. కానీ ఈసారి తీవ్రఆలస్యం కావ దంతో పరిస్థితి తలకిందులవుతుందేమోననే ఆందోళనలో రైతులు ఉన్నారు. మరొకపక్క 'ఎల్‌నినో' ముప్పు పొంచి ఉన్నదనే వార్తలు వెలువడుతున్నాయి. పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత బాగాపెరిగితే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులుసంభవిస్తాయి. దీని ప్రభావంతో అనేకదేశాల్లో రుతుపవనాలు గతితప్పి వర్షపాతం ఊహించనివిధంగా తగ్గిపోతుంది. చివరకి అది తీవ్ర దుర్భిక్షానికి దారితీసే అవకాశాలున్నాయి. దాన్ని ఎల్‌నినో ప్రభావం అంటారు. ప్రతి నాలుగునుంచి పన్నెండేళ్లకు ఒకసారి ఎల్‌నినో ప్రపంచం మీద పరుగెడుతూ ప్రజాజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, బ్రెజిల్‌తో పాటు అమెరికాలోని కొన్నిప్రాంతాలు గతంలో ఎల్‌నినో ప్రభావానికి గురయ్యాయి. భారత్‌లో కూడా దాని ప్రభావం తీవ్రంగాఉంటుంది. ఇండియాలో గడచిన నూటనలభైఏళ్లలో సంభవించిన కరవుల్లో అరవై శాతానికి పైగా ఎల్‌నినోవల్ల వచ్చినవేనని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూతాపంవల్ల రానున్నరోజుల్లో ఎల్‌నినోతరహా వాతావరణ వైపరీత్యాలు మరింతపెరిగే ప్రమాదంఉందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా పసిఫిక్‌మహాసముద్రం చల్లగానే ఉంటుంది. పొడివాతా వరణంలోఉండే ప్రశాంత మహాసాగరమే అంటారు. భూతాపం దుష్ఫలితంగా దాని ఉపరితలాల మీద ఉష్ణోగ్రత ఉన్నట్టు ఉండి 28 డిగ్రీలు మించిపోవడంతో ఉత్పాదకం ఉప్పటిల్లుతున్నది. 1982-83, 1997-98ప్రపంచానికి ఈ కారణంవల్లనే చేదు అనుభవాలు మిగిల్చాయి. ఆ సంవత్సరాల్లో వాతావరణ వైపరీత్యాలవల్ల దాదాపు అన్ని ఖండాల్లోనూ భారీవరదలు ముంచెత్తాయి. మరొకపక్క తీవ్రకరవు కాటకాలు తాండవించాయి. అదేసంకేతాలు ఈ యేడాది కూడా వెలువడుతున్నాయేమోననిపిస్తున్నది. ఖరీఫ్‌కువాతావరణం అంతగా అనుకూలిస్తున్నట్లు కన్పించడంలేదు. పాలకులు ముందస్తు ప్రణాళిక వ్యూహంతో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ అవసరమైన చేయూతనివ్వాల్సిన తరుణమిది.

> ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.
>
> 
>
> విల్సన్ మిజ్నర్

> ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.
>
> 
>
> నేతాజీ

# ప్రజావాక్కు



### హాస్యాస్పదం కాదా?

**తన సొంత** పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేట్ ఏజెన్సీవారి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరాలు కోరడం హాస్యాస్పదంగా విడ్డూరంగా ఉంది. పార్టీకి చెందిన కొన్ని వేలమంది సర్పంచ్‌లు, జెడ్‌పిటిసిలు, వార్డు కార్పొరేటర్లు ఎన్నికైనవారు ఉన్నారు. వారిఎవరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఇలా సొంత ఎమ్మెల్యేలపై వేరే వారి చేత విచారణ జరిపించడం దారుణం. అసలు ఎమ్మెల్యేలు చేయడానికి ఏముంది? మీరు కోట్లు ఖర్చు పెట్టండి, మీకు అయిదు రెట్లుసంపాదించుకోవడానికి అవకాశం ఇస్తానని చెప్పి ఎన్నికల్లో ఖర్చు పెట్టించారు. వారు ఆ విధంగానే ఆ పనిలోనే ఉన్నారు. ఇంకా వారి పనితీరు అడగడం సిగ్గుచేటు. మీ బటన్ నొక్కుడు డబ్బులురాకపోతే వారు గడపగడపకు వెళ్లి శాపనార్థాలు భరించాల్సి వస్తున్నది. ఇంకా చెప్పాలంటే సర్పంచ్‌లనే నిర్బంధించి ఊళ్లలోకివెళ్లే దుస్థితికల్పించారు. ఇందుకు మీరుబాధ్యులుకాదా?

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఎవరికివారే యమునాతీరే!

**కొన్ని** అపార్ట్‌మెంట్లలో మనుషులమనస్తత్వాలు చాలా విచిత్రంగాఉంటాయి. అక్కడ మనుషులమధ్య ఆత్మీయత, అప్యాయత, అనురాగాలు మచ్చుకైనా కనిపించవు. ఒకరికొకరికి సంబంధం లేని వింత జీవితాలు. కోపతాపాలు, అసూయద్వేషాలు, పంతాలు, పట్టింపులు, పైకి కనిపించని కులమత బేధాలు. స్వార్థం, స్వలాభం లేకుండా ప్రవర్తించే మనుషులు. అక్కడ మనసు విప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసున్న మనిషి దొరకడం కష్టం. ఎవరైనా మంచి సలహాలిస్తే అవి పాటించడానికి ఇగో అడ్డువస్తుంది. సమస్యలను ప్రశ్నించేవారిని చెడ్డవారుగా ముద్ర వేస్తారు. స్వార్థమనే అనారోగ్యం సోకి, సంకుచిత మనస్తత్వాలతోఎవరికివారే యమునాతీరేలాగా మారిపోతున్నారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### భ్రష్టుపట్టిపోయిన పోలీసు వ్యవస్థ!

**గత నాలుగు** సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవపరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమరవాణాలో భూకుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ఏది?

జులై మాసంలో పదిరోజులు గడిచినా, రాష్ట్రంలో వర్షాల జాడ లేకుండాపోయింది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కొద్దిపాటి వర్షాలకు రైతులు అదును దాటిపోతుందని ఆందోళనతో విత్తనాలు నాటితే మొలకలు బెట్లకు వచ్చి అవిసిపోతున్నాయి. పోసిన నారుమళ్ల విలవిల్లాడుతున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రస్తుత వర్షాభావపరిస్థితుల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలి. దురదృష్టవశాత్తు పాలకుల్లో, అధికారుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్న స్పృహ లోపించింది. రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయే కంటే పంట విరామం మేలు అన్న భావనకు మానసికంగా సిద్ధం అవ్వాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### సబ్సిడీ తగ్గింపు

**పోషక** విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి రైతులుప్రకృతి వైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నా వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కోర్టు ధిక్కారం

**ఇటీవల** కాలంలో ప్రభుత్వ అధికారులు న్యాయస్థానం ఆదేశాలను పాటించకుండా కోర్టు ధిక్కారానికి పాల్పడటం మరల కోర్టుచివాట్లు పెట్టడం నిత్యంపత్రికల్లో వస్తున్నాయి. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఇందువలన కోర్టుల సమయం వృధా అవ్వడమే కాకుండా ప్రజలకు న్యాయం దక్కడం లేదు. మరోవైపు ప్రభుత్వానికి తలవంపులు కూడా! ఇలా వ్యవస్థనుభ్రష్టుపట్టించడం దుర్మార్గం, ఆయా అధికారులు ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం

**పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరికర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈవిషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికొస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలు పంచుకున్న వారమవుతాము.**



ఎస్.రామకిష్టయ్య

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాలవ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, జీవావరణ జననరేటు అనే వివిధలెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నప్పుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు సమస్యపై అవగాహన కలిగించేందుకు యేటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11.07.1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాల్లోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం 1000వ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వంద కోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150యేళ్ల కాలంలోనే 650 కోట్లను దాటింది. వచ్చే యాభైయేళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారతదేశంలో 1872 నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వసారి 28 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగాఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51,93,978, తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం. రాష్ట్రంలో 2001-11 మధ్యకాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా రాష్ట్రంలో పట్టణ జనాభాశాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్రపట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్రం మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020 మార్చి నాటికి ప్రపంచ జనాభా 7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు 2037 వరకు 9,2055 వరకు10 బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జులై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్టు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7శాతం. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచజనాభాలో సగం శాతాన్ని



ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం . ప్రజలు భూమికి భారమై, శాపమైపోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదలకంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లయ్ తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయ్‌ల మధ్య అగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేక చోట్ల ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షి భూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల భూవనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించిన జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు దొంగతనాలు, చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మనదేశం జనాభా పెరుగుదల ఇదేరీతిలో కొనసాగితే 2025నాటికల్లా భారత్ చైనాను అధిగమించిప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కరలేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చుచేసింది. కారణాలు ఏవైనా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వపథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాల్లో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం, జనజీవన శైలిని, ప్రమాణాలను వృద్ధిపరచడం జరిగింది. ఈ భూమిమీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈవిషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢ నమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. జనాభాను అదుపుచేసి విద్యావ్యాప్తిచేసి ప్రతిఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏ మాత్రమూ లేదు. జనస్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతుంది. భూమాత భారం తగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈరకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్నికొస్తయినా తగ్గించిన వారవుతాము. అభివృద్ధిలో పాలుపంచుకున్న వారమవుతాము.●

# మణిపూర్ వ్యవహారంలో అమెరికా జోక్యమెందుకు?

కనుమ ఎల్లారెడ్డి

భారత్‌లోని మణిపూర్‌లో రెండువర్గాల మధ్య జరుగుతున్న దాడిలో ఇంకా ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు ధ్వంసం అయ్యాయి. పరిస్థితులు అనుకూలించడం లేదు. ఇప్పటికి ఆరని కుంపటిగా మణిపూర్ మండుతూనే ఉంది. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. అల్లర్లు జరుగుతున్న ప్రాంతాల్లో వాటిని సరిదిద్దక ఇంకా జరుగుతున్న నష్టాన్ని చూసి కూడా కేంద్ర పెద్దలు ఆ రాష్ట్రంలో ఎందుకు రాష్ట్రపతి పాలన పెట్టడం లేదు. ఇది అర్థంకాని విషయం. ఇక్కడ రాజకీయ కారణాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రపతి పాలన ప్రవేశపెడితే మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తాత్పర్యం కేంద్రం చేస్తోంది. ఎందుకంటే మణిపూర్‌లో ఉండేది కాషాయ ప్రభుత్వం. అందుకనే కేంద్రం వెనుకంజ వేస్తోంది. ఇదిలా ఉండగా మణిపూర్‌లో పరిస్థితి చక్కదిద్దుతానంటూ అమెరికా ముందుకొచ్చింది. ఏం ఆశించి అమెరికా ముందుకు వచ్చిందో అర్థంకాని ప్రశ్న. విశ్వంలో ఇప్పటికే ఎన్నో సమస్యలు ఉన్నాయి. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధం జరుగుతోంది. యుద్ధంలో రెండు దేశాలు భారీగా నష్టపోయాయి. అనేక ప్రాంతాలు ఉనికి లేకుండాపోయాయి. యుద్ధ నివారణకు అమెరికా నడుం బిగించాల్సిందిపోయి యుద్ధాన్ని ఇంకా ఎగదోస్తోంది. ఇప్పుడేమో తగుదునమ్మా అంటూ భారత్‌లో తలదూర్చడం, భారత్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం అవివేకం. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపు చేసి శాంతిదూతగా అమెరికా పేరు తెచ్చుకుంటే విశ్వం మొత్తం సంతోషిస్తుంది. విశ్వంలో శాంతిని నెలకొల్పి దేశాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయడంలో అమెరికా కృషి చేయాలి. అప్పుడే అందరూ అమెరికాను ప్రశంసిస్తారు. అంతేకాని ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చి ఆ దేశంపై పెత్తనం చేయడం అమెరికాకు తగదు. ఇప్పటికే వెనిజుల దేశంపై పలు ఆంక్షలు చేసిన అమెరికా అపప్రద మూటగట్టుకుంది. వెనిజులలో నిత్యావసరాలు, మందులు, ఆహారం అందకుండా ఆ దేశాన్ని ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. ఇటువంటి కఠోర నిర్ణయాలు, విధానాలు అమలు చేసేవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని వెనిజుల అధ్యక్షుడు జార్జి రోడ్రీగజ్ అసహనం వ్యక్తం చేశాడు. అతను అమెరికాపై ఈతీవ్రస్థాయిలో మండిపడ్డాడు. ఇవన్నీ భారత్ గమనించింది. ఇటువంటి తరుణంలో ఆసియాలో అది దక్షిణ ఆసియాలో ఉన్న భారత్, భారత్‌లో ఉన్న ఒక ఈశాన్య రాష్ట్రం అయినా మణిపూర్‌లో అమెరికా జోక్యం చేసుకుంటానని చెప్పడం హాస్యాస్పదం. భారత్‌కు ఏ సమస్య అయినా సొంతంగా పరిష్కరించుకునే శక్తి ఉంది. మా దేశ వ్యవహారాలలో అమెరికా జోక్యం సహించమని భారత్ దీటుగా చెప్పింది. అమెరికా వాదన చూసేవారికి, వినేవారికి ఎబ్బెట్టుగా ఉంటుంది. నీకుచేతనైతే విశ్వంలో శాంతిని పూయించు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధాని ఆపివేసేలా చేయాలి, ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో 6వ దేశం ఏది ఉండాలో లేక 10 శాశ్వత సభ్యదేశాలుగా చేసి తన పెత్తనం నిరూపించు కోవాలి. అంతేకాని మణిపూర్‌లో జోక్యం చేసుకోవడం, అక్కడ పరిస్థితి చక్కదిద్దుతా అనడం అనవసరం. ఇది సరైనది కాదు. ఒకవేళ అమెరికా జోక్యం చేసుకొని మణి పూర్‌లో శాంతిని నెలకొల్పితే భార్‌తపై ముప్పేటదాడి మొదలవు తుంది. భారత్ చేతకానితనం బయటపడుతుంది. ఇదే అదనుగా భావించి దాయాది దేశం పాకిస్థాన్‌పరిహాసం చేస్తుంది. కనుక భారత్‌లో అమెరికా జోక్యం తగదు. మణిపూర్‌లో త్వరలోనే సాధారణ వాతావరణం నెలకొంటుంది. పరిస్థితి కుదుటపడుతుందని ఆశిద్దాం.●

# సామాన్యులకు సత్వర న్యాయం అందని ద్రాక్షేనా?



యేచన్ చంద్రశేఖర్

ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గల మనదేశ ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రధానంగా నాలుగు స్తంభాల ఆధారంగా మనుగడ కొనసాగిస్తుంది. అందులో మూడవ స్తంభం న్యాయవ్యవస్థ. ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలు, నిర్ణయాలు, వాటి అమలు రాజ్యాంగ నిబంధనల పరిధిలో ఉన్నాయో లేదో రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలకు లోబడి ఉన్నాయో లేదో సమీక్షించడానికి ఏర్పాటు చేసినవ్యవస్థ. న్యాయవ్యవస్థ. భారతదేశ న్యాయవ్యవస్థలో భాగంగా 26జనవరి 1950న స్థాపించబడిన సుప్రీంకోర్టుతోసహా హైకోర్టులు, జిల్లా, మునిసిపల్, గ్రామ స్థాయిల్లో సబార్డినేట్ కోర్టులు పనిచేస్తాయి. వందమంది నేరస్తులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింపబడకూడదు అన్న మౌలికసూత్రం ఆధారంగా పనిచేసే మన న్యాయ వ్యవస్థ 'ఆలస్యంగా అందించే న్యాయం, న్యాయనిరాకరణతో సమానం' అనే విషయాన్ని కూడా స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తే బాగుంటుంది. భారత న్యాయవ్యవస్థలో ఒక వ్యక్తిజాతి, లింగం, ఆర్థిక స్థితిగతులు, అధికారం తదితర అంశాలు న్యాయదేవతను ప్రభావితం చేయజాలవని, ఆమెదృష్టిలో అందరూ సమానమేనని, నిష్పక్షపాతంగా సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకున్న తరువాతనే న్యాయం వెలువరిస్తుందని అంటారు. అయితే సమాజంలో పలుకుబడి గలవారు, సంపన్నులకోసం న్యాయస్థానాలు సెలవు దినాల్లో సైతం పనిచేసిన దృష్టాంతాలు చరిత్రలో ఉన్నాయి. 2002 నాటి గుజరాత్, గోద్రా అల్లర్లకు సంబంధించి తప్పుడు సాక్ష్యాధారాలను సృష్టించి ఉన్నతాధికారులను ఇరికించడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్ కేసు కోసం సెలవు దినం అయినప్పటికీ శనివారం 1, జులై 2023న సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ప్రత్యేకంగా సమావేశమవడం అలాంటిదే. తొలుత సుప్రీంకోర్టులో ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. జస్టిస్ అభయ్ ఎస్ఓకా, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సాయంత్రం 6.30 గంటలకు తీస్తా పిటిషన్‌ను విచారించింది. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో త్రిసభ్య ధర్మాసనానికి కేసు బదలీఅయింది. శనివారం రాత్రి 9.15 గంటలకు దీనిపై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఎఎస్ బోపన్న, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణచేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు బెంచ్ వెంటనే లొంగిపోవాలన్న గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. తీస్తా సెతల్వాద్‌కు ఏడు రోజుల మధ్యంతర రక్షణ కల్పిస్తూ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చట్టప్రకారం మహిళగా ప్రత్యేక రక్షణ పొందేందుకు తీస్తా సెతల్వాద్ అర్హురాలని సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులపై అప్పీలు చేసుకునేందుకు ఆమెకు సమయం ఇవ్వకపోవడం నిర్హేతుకమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. తీస్తా సెతల్వాద్ కేసులో సుప్రీంకోర్టు చూపిన ప్రత్యేక చొరవ, సాధారణ విచారణ ఖైదీల కేసులలో కూడా చూపగలిగిన నాడు మన న్యాయవ్యవస్థ తప్పకుండా ప్రజల మన్ననలు చూరగొంటుంది. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్నమొత్తం ఖైదీలో దాదాపునాలుగు లక్షల మందికిపైగా విచారణ ఖైదీలుండడం మన న్యాయవ్యవస్థ నత్తనడకకు దర్పణంపడుతుంది. ఎందుకు సమాజంలో కేవలం పలుకుబడి గల నిందితులు మాత్రమే సత్వరన్యాయం పొందగలుగుతున్నారు. కోర్టుల దృష్టిని అంతగా ప్రభావితం చేయగల అంశాలు ఏమిటి? అని ప్రశ్నించుకుంటే భారీఫీజులు వసూలు చేసే, పలుకుబడి గల న్యాయవాదుల ద్వారా మాత్రమే సత్వర న్యాయం సాధ్యమవుతుందన్న విషయం మనకు బోధపడుతుంది. అయితే మధ్యాదాయ, స్వల్పాదాయ విచారణ ఖైదీలకు ఇంత భారీ మొత్తంలో ఫీజులు చెల్లించి ఖరీదైన న్యాయవాదులను నియమించుకోవడం సాధ్యమయ్యేపనేనా? దేశంలోని మొత్తం విచారణ ఖైదీలలో దాదాపు 60శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందినవారు కావడంగమనార్హం. అంటే వారి ఆర్థిక పరిస్థితి కారణంగా వారు విచక్షణకు గురవుతూ జైళ్లలో పడి మగ్గాల్సిందేనా? ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఏ రాజకీయవేత్తో, సెలబ్రిటీనో లేదా ధనవంతుడో అయితే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ పూర్తవుతుంది. దేశంలో కొందరు ప్రముఖ న్యాయవాదులు రూ.15 నుండి రూ.20 లక్షలు ఫీజులు వసూలు చేస్తూ సత్వరమే న్యాయప్రక్రియ పూర్తయ్యేందుకు దోహదపడుతున్నారు. అలా అని న్యాయవాదులందరూ అలాగే ఉంటారనుకుంటే పొరబాటే. మనదేశంలో కక్షిదారు ఆర్థిక స్థితిగతులను బట్టి పూర్తి ఉచితంగా లేదా నామమాత్రపు ఫీజుతీసుకుని నిబద్ధతతో వ్యాజ్యాలు నడిపే న్యాయవాదులు లేకపోలేదు. దేశంలోని వివిధ జైళ్లలో ఉన్న ఖైదీలలో 77 శాతం మంది విచారణ ఖైదీలు అని తెలిస్తే ఆశ్చర్యం కలుగకమానదు. నేరం మోపబడి విచారణప్రక్రియ పూర్తి కానందున జైలులో ఉండే నిందితులను విచారణ ఖైదీలుఅంటారు. వీరిలో దాదాపు 60 శాతం మంది దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు. ఆందోళన కలిగించే మరోఅంశం ఏమిటంటే దేశవ్యాప్తంగా దాదాపు 50లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం. ఒకపక్క సాధారణ విచారణ ఖైదీలు దశాబ్దాలతరబడి న్యాయం కోసం పడిగాపులు పడుతుండగా మరోపక్కరాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నులు తమ అర్థబలం పరపతి, పలుకుబడులతో సత్వరం న్యాయ ప్రక్రియను పూర్తి చేయించుకోగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో బలం, పలుకుబడి లేక జైళ్లల్లో మగ్గుతున్న సాధారణ విచారణ ఖైదీల వెతలను గుర్తించిన సుప్రీంకోర్టు ఈ సమస్య పరిష్కారానికి కోర్టులలో పెండింగ్ కేసులను తగ్గించేందుకు దిగువ కోర్టులకు జైలుకు బదులుగా బెయిలులాంటి మార్గదర్శకాలను సూచించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆశించినప్రగతి కనిపించడం లేదు. సమాజంలో పలుకుబడిగల రాజకీయవేత్తలు, సెలబ్రిటీలు, సంపన్నుల కోసం సెలవు రోజున కూడా పనిచేసే కోర్టులు సాధారణ విచారణ ఖైదీల కోసం కూడా అదేప్రక్రియను అవలంభించడానికి వారికి ఉన్న ప్రతిబంధకాలు ఏమిటో మరి. సుప్రీంకోర్టు, హైకోర్టులు జిల్లా కోర్టులు కేసులభారంతో సతమతమవుతుండడంతో న్యాయప్రక్రియలో అపారమైన జాప్యం ఏర్పడి వ్యాజ్యాలు దశాబ్దాలపాటు కొనసాగడానికి కారణమవుతున్నాయి. భారతదేశంలో న్యాయవ్యవస్థప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వ్యాజ్యం అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారంకావడంతో అనేకసందర్భాల్లో సామాన్య ప్రజలు న్యాయపరమైనచర్యలను భరించలేక తమ హక్కులు, దావాలను వదులుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఆర్థికస్తోమత లేనివారికి ప్రభుత్వ న్యాయవాదిద్వారా ఉచితన్యాయ సహాయం అందించే సౌలభ్యం అందుబాటులో ఉన్న విషయం గురించి విస్తృత అవగాహనకల్పించాలి. కుప్పతెప్పలుగా పేరుకుపోతున్నకేసుల సత్వరపరిష్కారానికి న్యాయవ్యవస్థలో సరిపడామానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కూడా ఒక ప్రధాన సమస్య. న్యాయస్థానాలు ఆధునిక సాంకేతికపరిజ్ఞానాన్ని వినియోగించుకుని విచారణ ప్రక్రియ వేగవంతానికి కృషి చేయాలి. ●

విజయవాడ వార్త

# అంబేద్కర్ పార్కు పనులు వేగవంతం

## అధికారులకు మున్సిపల్ కమీషనర్ ఆదేశం

విజయవాడ కార్పొరేషన్,జులై 10,ప్రభాతవార్త: అంబేద్కర్ పార్కు పనులు నిర్ధేశిత గడువు లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లను,ఇంజనీరింగ్ అధికారులను మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కృష్ణలంక లోని అంబేద్కర్ పార్కును సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి,పార్కులో జరుగుతున్న పునరుద్దీకరణ పనులను,గ్రీనరీని పరిశీలించారు. ఈ సందర్భంగా



పార్కులో వేసిన గ్రానైట్ డిసైన్స్‌ను ఆకర్షణీయంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. గ్రీనరీని పరిశీలించి పార్కులో పచ్చదనం పెంపుపై ఏడిహెచ్ మరింత దృష్టి సారించాలన్నారు. పార్క్‌లో చిన్నారుల నుండి పెద్ద వాళ్ళ వరకు ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని అందించేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పార్క్‌లో ఆకర్షణీయంగా ఉండేలా ఏర్పాటు చేయనున్న కళాకృతులను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ్ శ్రీనివాసు,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందనలో 87 ఫిర్యాదులను స్వీకరించిన డిసిపి

విజయవాడ క్రైం,జులై 10,ప్రభాతవార్త: సోమవారం విజయవాడ సిపి కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో డిసిపి వేజెండ్ల అజిత భాధితుల నుండి 87 ఫిర్యాదులను స్వీకరించారు. నడవలేని వికాలంగుల వద్దకు ఆమె స్వయంగా వెళ్ళి ఫిర్యాదులను స్వీకరించిడం విశేషం.ఈ ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించి-21, భార్యాభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-16,సివిల్



వివిదాలకు సంబంధించి-17,వివిధ మోసాలకు సంబంధించి-11,త్వరగా కేసులు పరిష్కరించాలని కోఎరుతూ-11,ఇతర చిన్న చిన్న వివాదాలు,సమస్యలు,సంఘటనలకు సంబంధించి-21లను స్వీకరించారు.వీటిని త్వరగా పరిష్కరించాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.

# 'స్పందన'లో అర్జీలను స్వీకరించిన గుంటూరుజిల్లా ఎస్పీ

గుంటూరు క్రైమ్, జూలై 10, ప్రభాతవార్త : జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం పోలీస్ కార్యాలయం ఆవరణలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ నిర్వహించి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు సంబంధించిన అర్జీదారుల పిటిషన్లు స్వయంగా స్వీకరించారు.అదేవిధంగా ఫిరా ్యదిదారుల సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కంచాలని ఆదేశించారు.స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని స్పందన ఫిర్యాదులు



పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల ప్రాంతాల నుండి జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసిన ప్రజల సమస్యలను ఎస్పీ క్షుణ్ణంగా విని ప్రతి పిటీషనర్‌తో స్వయంగా మాట్లాడి,వారి సమస్యను అడిగి తెలుసుకొని,వారి ముందే సంబంధిత స్టేషన్ అధికారికి ఫోన్‌చేసి సమస ్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స ్పందనలో ఎక్కువగా ఆస్తి వివాదాలు,కుటుంబ కలహాలు,అదనపు కట ్నం కోసం భర్త అత్తారింటి వేదింపులు,ఉద్యోగ మోసాలు,భూవివాదాలు,ఆర్థికమోసాలు,సైబర్ నేరాలు,సమస్యలతో ఎస్పీ కార్యాలయానికి వచ్చారు.పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులకు ఎస్పీ,అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజా,క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు,ట్రాఫిక్ డిఎస్పీ బాల సుందరరావు,డిసిఆర్‌బి డిఎస్పీ శ్రీనివాసరావు,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ పి.సుభాష్,దిశా డిఎస్పీ రామారావు,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సుభాష్,డిసీఆర్‌బి సిఐ బాలసుబ్రహ్మణ్యం,స్పెషల్ బ్రాంచ్ సిఐ నరసింహరావు,స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాసరావు,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 'సోనీ' నూతన ఆవిష్కరణ

విజయవాడ, జూలై 10, ప్రభాతవార్త: ఆడియో టెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణ డబ్ల్యుఎఫ్‌సి700 ఎన్ నిజమై వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌ను విడుదలచేస్తున్నట్టు డబ్ల్యుఎఫ్‌సి-700ఎన్ ప్రకటించింది.. సోనీ ఆడియో లైనప్‌కి ఈ విశేషమైన జోడింపుతో సంగీత ప్రియులు ఇపుడు అసమాన్య స్వేచ్ఛ అనుభవించగలరని పేర్కొంది.. ఈ వైర్‌లెస్ వాయిస్ క్యాన్సిలింగ్ ఇయర్‌బడ్‌లు దేశంలోని సోనీ రిటైల్ స్టోర్స్‌లో ఈనెల 20 నుంచి అందుబాటులో ఉన్నట్టు పేర్కొంది.

# విద్యాభివృద్ధికి నిరంతర కృషి

గుంటూరు కల్చరల్, జూలై 10, ప్రభాతవార్త : చేతివృత్తులు కొరగాని నేటి సమాజంలో విద్య ద్వారానే పద్మశాలీలు వారి కాళ్ళపై వారు నిలబడగలరు అని పద్మశాలీయ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు గుర్రం చిన వీరయ్య పేర్కొన్నారు.గుజ్జనగుండ్ల ప్రగఢ కోటయ్య చేనేత భవన్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 400మంది విద్యారు ్థలకు నోటు పుస్తకాలు,బ్యాగులు ఇతర విదా ్య ఉపకరణాలతో పాటు మెరిట్ స్కాలర్‌షిప్పులు పెద్దఎత్తున అందజేశారు.సభకు నగర అధ్యక్షులు చిన వీరయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న హైకోర్టు న్యాయవాది వైకే మాట్లాడుతూ భావనాఋషి వారసులుగా డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తు తిరిగి తమ తోటి వారికి ఆర్థికంగా సహకరించాలని కోరారు.

# మహిళా సాధికారతతోనే బిసీల సామాజికాభివృద్ధి

గుంటూరు కల్చరల్, జూలై 10, ప్రభాతవార్త : చేతివృత్తుల ద్వారా మానవ నాగరిక సమాజానికి అవసరమైన వస్తువులను అందించి అవసరాలను తీర్చిన వెనుకబడిన వర్గాల ప్రజలు సమాజాభివృద్ధికి మహిళల చైతన్యం,వారి సాధికారిక అత్యంత అవసరమని బహుజనుల జాతీయ ఉద్యమ నేత వి.జి.నారగోని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ బిసి మహాజనసభ ఆధ్వర్యంలో స్థానిక పాతగుంటూరు నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ సమావేశ మందిరంలో "మహిళా సాధికారత-రాజాధికారం"అంశంపై సదస్సు నిర్వహించారు.సభకు రాష్ట్ర బీసి మహాజనసభ అధ్యక్షులు సాంబశివరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు గడిచినా మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంట్ ఇప్పటి వరకు ఆమోదించకపోవడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని విమర్శించారు.దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలకు 50శాతం రిజర్వేషన్లు అన్ని ఉద్యోగ,రాజకీయ రిజర్వేషన్లు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు మహిళలే నాయకత్వం వహించాలని కోరారు.

# కాలువల్లో వ్యర్థాలు నిలవకుండా చూడాలి

## -విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్,జులై 10,ప్రభాతవార్త: వర్షాకాలం దృష్ట్యా కాలువల్లో ఎక్కడా వ్యర్థాలు లేకుండా నీటి పారుదల ఉండేలా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇనస్పెక్టర్,సచివాలయ సిబ్బందిని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం ఆయన ఆటోనగర్ లోని 6వ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు. ప్లాంట్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నందలి చెత్త వాహనాలను,వేయింగ్ మిషన్ బ్రిడ్జి పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. క్లాప్ ఆటోకి అందిస్తున్న చెత్తను పరిశీలించి అక్కడి ప్రజలందరు కూడ తప్పనిసరిగా 3 బుట్టల ద్వారా చెత్తను వేరు చేసి క్లాప్ ఆటోకివ్వాలని పేర్కొన్నారు. ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తే సహించేది లేదన్నారు. పలు వీధులలో పారిశుధ్య,అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణా విధానాన్ని ఆయన పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. వీధుల్లో పారిశుద్ధ కార్మికులు,శానిటరీ సెక్రటరీల పని తీరును పరిశీలించి, విధులకు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం అభివృద్ధి చెందుతున్న సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్లాంటులో జరుగుతున్న పెండింగ్ పనుల వివరాలడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్సెల్ ప్లాంట్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇన్ఫర్మేషన్ పార్క్ పనులను పరిశీలించి పార్కు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాంట్ ఆవరణలో ఉన్న ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్,స్క్రాప్ ప్లేసింగ్



యూనిట్,ఆఫీసు బిల్డింగ్,మాట్రిన్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్,సి అండ్ డి వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్,వెహికల్ పార్కింగ్ వంటి ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఎఇ ఏఎస్ఎన్ ప్రసాద్,సత్యన్నారాయణ,శానిటరీ ఇనస్పెక్టరుల ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్తికరమైన పరిష్కారాలను అందించండి : మేయర్,కమీషనర్

విజయవాడ కార్పొరేషన్,జులై 10,ప్రభాతవార్త: స్పందనలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని, సమస్యలు పునరావృతం కాఉండా తగిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు అధికారులను ఆదేశించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ రూంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వీరిరువురు కలిసి 20 ఫిర్యాదులను అందుకున్నారు.వీటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు తమ విభాగాల పనితీరును మెరుగుపర్చేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాని సూచించారు. వారంలో తమకు కేటాయించిన సచివాలయాలను వారు తప్పనిసరిగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని,సూచించిన గడువు లోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి



చేయాలన్నారు. సర్కిల్- కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం-1,సర్కిల్-3లో పట్టణ ప్రణాళికా విభాగం-2లను అందుకున్నారు.

# మంత్రి రజనీకి వసూళ్లపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

చిలకలూరిపేట,జులై10,ప్రభాతవార్త: మంత్రి రజినికి వసూళ్లపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలపై లేదని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పట్టణంలో మురుగునీటి శుద్ధి కేంద్రం, బొందిలిపాలెం వద్దనున్న ఓగేరు వాగుపై నిర్మించిన వంతెన వద్ద ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ మంత్రి రజిని అసమర్ధత, చేతగానితనం, అబివృద్ధిపై దృష్టి పెట్టకపోవడం, ఓట్లు వేసిన ప్రజలకు కనపడకుండా పోవడం, ప్రజలకు న్యాయం చేద్దామనే ఉద్దేశం లేకపోవడంతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అయ్యాయని విమరి ్శంచారు. టిడిపి ప్రభుత్వ హయంలో రూ16కోట్లతో మురుగునీటి శుద్ధికేంద్రం పనులు ప్రారంభించామని, వైసిపి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్క అంగుళం కూడా కదలలేదని ప్రత్తిపాటి అన్నారు. అమృతపథక ంలో బాగంగా కేంద్ర ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రం మంజూరు చేసిందని, 2018లో శంకుస్థాపన చేశామని తెలిపారు. దానిని పూర్తి చేసి ఉంటే ప్రజలు అంటువ్యాధులు, అనారోగా ్యల బారిన పడకుండా ఎంతో ఉపయోగపడేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. బ్రిడ్జిటు బ్రిడ్జి మధ్య 3 కిలోమీటర్లు ఉంటే మంజూరు చేయకూడదనే జిఓ ఉందని, దానిని కూడ అధిగమించి చం ద్రబాబు ప్రత్యేకంగా ఈ వంతెనకు రూ 7.68 కోట్లు మంజురు చేశారని ఈ సందర ్భంగా ప్రత్తిపాటి వివరించారు. వైసిపి 4.3 ఎళ్లపాలనలో గుత్తేదారుకు రూపాయి కూడా చెల్లించలేదని, ఆ బ్రిడ్జి పనులు పూర్తి చేయలేని అసమర్ధ మంత్రి రజిని నియోజకవర్గ ప్రజలకు ఏం సమాధానం చెపుతారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వంతెన పూర్తిఅయితే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండేదని వారి భూముల ధరలు పెరిగేవని అన్నారు. మంత్రి స్పందిస్తారని కాదని, సమస్యను ప్రజలకు తెలియచేయటానికే సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మంత్రి కుటుంబం



ఓగేరు వాగు వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

బాగుపడటానికి తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. స్మశానానికి దారిలేకుండా చేశారని, ఎవరైనా చనిపోతే స్మశానానికి ఎలా వెళతారని ఆయన ప్రశి ్నంచారు. వంతెనను రజిని తీసుకువచ్చినట్లు 20లక్షలు ఖర్చుచేసి పైలాన్‌మాత్రం కట్టించుకున్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పైలాన్ వేయించుకోవడం కాదని, పనులు పూర్తిచేయాలని ప్రత్తిపాటి హితవు పలికారు. పైలాన్ లాంటిని సామాజిక మాద్యమాలలో పెట్టుకోవడానికి ఉన్న శ్రద్ధ ఓట్లు వేసిన ప్రజల గురించి ఒక్క క్షణమైనా ఆలోచించాలని మంత్రి రజినికి ప్రత్తిపాటి ఛాలెంజ్ చేశారు. వైసిపి ప్రభుత్వానికి, మంత్రి రజినికి ప్రజలు విఆర్ఎస్ ఇవ్వడం ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'కస్తూర్భా పాఠశాలల్లో పనిచేసిన ఉపాధ్యాయులు, అధ్యాపకులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి'

విజయవాడ, జూలై 10, ప్రభాతవార్త: కేజీవిబిల్లో గతంలో పనిచేస్తున్న (పిజిటి అండ్ సిఆర్‌టి) ఉపాధ్యాయులు,అధ్యాపకులను తిరిగి విధుల్లోకి కొనసాగించాలని నూతనంగా ఇచ్చిన నోటిఫికేషన్‌లో గతంలో చేసిన గెస్ట్ ఫ్యాకల్టీలను పిజిటి, సిఆర్టీలను కొనసాఇస్తూ కొత్తవారిని మిగిలిన ఖాళీల్లో



భర్తీచేయాలని ధర్నా నిర్వహించారు. జైభీమ్ దళిత సేన ఎస్సీ ఎస్టీ,బిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదాడి మల్లికార్జునరావు మాట్లాడుతూ, తెలుగు ఫ్యాకల్టీలను, క్రమబద్ధీకరణ చేసి తిరిగి వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని కేజీబివీల్లో గెస్ట్ ఫ్యాకల్టీలను కాంట్రాక్టు పద్ధతిలో కొనసాఇస్తూ తదావత్ర ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.. కార్యక్రమంలో ఎంసి అంకమ్మ, ఎస్.అనిత, పి.ఝాన్సీ, జుబెదా బేగం, బి.అనిత , ఎం.హరిత, యు.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇళ్ల రిజిస్ట్రేషన్‌లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు'

విజయవాడ కార్పొరేషన్,జులై 10,ప్రభాతవార్త: జెఎన్‌ఆర్‌యుఎం పథకం క్రింద కేటాయించిన గృహాల రిజిస్ట్రేషన్‌లలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కొత్త బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాంబే కాలని పథకం రిజిస్ట్రేషన్ గృహాలకు సంబంధించిన



రిజిస్ట్రేషన్ల కౌంటర్లను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల గురించి లబ్ధిదారులకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు,సిబ్బంది వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి చెల్లించాల్సిన ఫీజుల వసూళ్ళ కౌంటర్,డాక్యుమెంటు కౌంటర్,ఇకెవైసి కౌంటర్లను పరిశీలించి,ఎక్కడా కూడ లబ్ధిదారులు ఇబ్బందిపడకుండా చూడాలన్నారు. తక్కువ కాల వ్యవధిలో ఇళ్ళ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,జాయింట్ డైరెక్టర్ (అమృత్)డాక్టర్ కెబిఎస్ఎస్ లత,మేనేజర్ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**తహసీల్దార్, ఎంపీడీవో**

**కారంపూడి, జూలై 10 ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని మండలంలోని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో జి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం నుంచి పార్టీలకు అతీతంగా లబ్ధి అందించాలన్నదే తమ ఉద్ధేశ్యమన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లోని ప్రజల వద్ద నుంచి 150 అర్జీలు అందాయి. ఆదాయం కోసం 64, కుల ధృవీకరణ కోసం 63, ఆధార్ కార్డు సెల్ నంబరు లింకుకు 7, రేషన్ కార్డు కొరకు 6 తదితర అర్జీలు రావడంతో అధికారులు అక్కడికక్కడే పరిష్కరించి అర్హత పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, ఉన్నం శ్రీను, పంగులూరి రామకృష్ణయ్య, లంకా నాగేశ్వరరావు, సూరే చెంచారావు, ఎంపీటీసీ వేంపోగు నిర్మల, సూరె మోషయ్య, చిరుమామిళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసత్యసాయి విద్యా విహార్ విద్యార్థులకు పుస్తకాలు అందజేత

**మాచర్ల, జూలై 10 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యా విహార్ విద్యార్థులకు సోమవారం పట్టణానికి చెందిన గుండా లింగయ్య, ధనలక్ష్మి దంపతులు రూ. 50 వేల విలువైన పుస్తకాలను అందజేశారు. ఉద్యోగరీత్యా అమెరికాలో నివాసముంటున్న తమ కుమారుడు మణికుమార్ ఈ పుస్తకాలను పంపినట్లు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు పుస్తకాలు అందించిన దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ మధురవాణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మాచర్ల, జూలై 10 ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచారం, అబార్షన్ చేయించిన యద్దనపూడి శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, భ్రూణహత్యానేరం నమోదు చేయాలని దళిత మైనర్ బాలిక న్యాయ పోరాట కమిటి కన్వీనర్ పోలేపల్లి అబ్రహం లింకన్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మండలంలోని ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో పాఠశాలకు చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేశారని, అబార్షన్ చేయించారని, బాధిత కుటుంబసభ్యులు ఏడు నెలలుగా తిరుగుతున్నా న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం అందించారు.



# రైతుల భూముల పరిష్కారం కోసమే భూసర్వే

**ఆర్డీవో అద్దెయ్య**

**కారంపూడి, జూలై 10 ప్రభాతవార్త:** రైతుల భూముల పరిష్కారం కోసమే భూసర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్లు గురజాల ఆర్డీవో కె అద్దెయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురజాల డివిజన్ పరిధిలో రెవెన్యూ సిబ్బంది భూమి సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. కారంపూడిలోని వీరలక్ష్మీపురం, గురజాల మండలంలోని తేలుకుట్ల, గంగవరం, గొట్టిముక్కల, గోగులపాడు, దాచేపల్లి మండలంలోని రామాపురం, మాచవరం మండలంలోని ఆకురాజుపల్లి, పిన్నెల్లి, రెంటచింతల మండలంలోని పశర్లపాడు, మాచర్ల మండలంలోని జమ్మలమడక గ్రామాల్లో రీసర్వే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రైతులు రెవెన్యూ శాఖాధికారులకు సహకరిస్తే భూములకు పరిష్కారం చూపుతామని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో టీంలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు భూసమస్యలు చాలావరకు తగ్గుతాయన్నారు.



**రేషన్ డీలర్ల అక్రమాలకు పాల్పడితే సహించం**

ప్రభుత్వం పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని, కొందరు అక్రమార్కులు పేదల బియ్యాన్ని కాజేస్తున్నారని ఆర్డీవో అద్దెయ్య అన్నారు. ప్రతి నెలా పేదల కోసం బియ్యాన్ని అందిస్తున్నామని, కొన్ని గ్రామాల్లో బియ్యం సక్రమంగా పంపిణీ చేయకపోవడం, మరికొన్ని గ్రామాల్లో బియ్యాన్ని డబ్బులకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. పేదలకు అందించాల్సిన బియ్యాన్ని సక్రమంగా అందించాలని, అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని రేషన్ డీలర్లను హెచ్చరించారు.

# గర్భిణీస్త్రీలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలి

**మండల వైద్యాధికారి లక్ష్మీసుధ**

**కొల్లిపర, జూలై 10 ప్రభాతవార్త:** గర్భిణీస్త్రీలు ఫోషక విలువలు గలిగిన ఆహారాన్ని తీసుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు వైద్యపరీక్షలు నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ ప్రతి నెలా గర్భిణీలు వైద్య పరీక్షలు చేయించుకుంటూ వైద్యాధికారుల సూచనలు..సలహాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి వేముల ప్రియాంక, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్స్ ఆశీర్వాదమ్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టణ సిఐకు వినతిపత్రం అందించిన జనసేన నాయకులు

**చిలకలూరిపేట, జులై10, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై సోషల్‌మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వడ్రా రవీంద్రారెడ్డి, గుర్రపాటి దేవేందర్‌రెడ్డి, యనమల నాగార్జున యాదవ్ అనేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన ఆధ్వర్యంలో జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ సోమవారం పట్టణ సిఐ జి రాజేశ్వరరావును కలిసి పిర్యాదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాష, షేక్ మునీర్‌హసన్, స్టీల్ అంజి, యోబు, సాంబ, తోటకూర అనిల్, పసుపులేటి సాయి, వెంకటేష్, సాయిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# సిఎం నిర్ణయం పట్ల అర్చక సమాఖ్య హర్షం

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** దేవాదాయశాఖ పరిధిలో సంవత్సరానికి రూ.5లక్షలలోపు ఆదాయం కలిగిన ఆలయాల నిర్వహణ బాధ్యత వంశపారంపర్య ధర్మకర్తలకు, అర్చకులకు ఆలయ నిర్వహణ కమిటీలకు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల పట్ల రాష్ట్ర అర్చక సమాఖ్య తమ హర్షం ప్రకటించి స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో రాష్ట్ర అర్చక సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ తమిరిశ అనంతాచార్యులు మాట్లాడుతూ ఎంతో కాలంగా దేవాదాయశాఖకు అర్చక సమాఖ్య చేసుకున్న విన్నపాల నేపథ్యంలో ఎట్టకేలకు ప్రభుత్వం తమ విన్నపాలను గుర్తించి జీవో విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల కాలానికి స్వల్ప ఆదాయ దేవాలయాలకు దేవాదాయశాఖ ట్రస్టు బోర్డులను కాని, కార్యనిర్వహణాధికారినిఠి గాని నియమించబోమని గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. అదే విధంగా 43బి రిజిస్టర్‌లో అర్చకుల పేర్లను నమోదు చేయాల్సిందిగా దేవాదాయశాఖ ఉత్తర్వులు ఇచ్చినా కూడా చాలా దేవాలయాల్లో ఇంత వరకు అర్చకుల పేర్లు నమోదు కాలేదనిదీనిపై దేవాదాయశాఖ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బాపట్ల జిల్లా అర్చక సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ మేడూరి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ దూపదీప నైవేద్య స్కీము పట్టణ ప్రాంతాల్లోని చిన్న దేవాలయాల్లో కూడా వర్తింపజేయాలని కోరారు. గుంటూరు జిల్లా అర్చక సమాఖ్య నాయకులు తమిరిశ రఘు మాట్లాడుతూ ఒకరికంటే ఎక్కువ మంది పని చేస్తున్న ఆలయాల్లో అర్చకులకు మారుగా గ్యాడువిటీ హౌస్‌లోన్ సగం మాత్రమే ఇస్తున్నారని, వేద అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తిగా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అర్చక సమాఖ్య నాయకులు వేదాంతం మాధవకుమార్, జంధ్యాల గురునాథప్రసాద్, తమిరిశ హరిబాబు, పెనుమూడి సుబ్బారావు, తమిరిశ లక్ష్మీనారాయణ, వేదాంతం కేశవకుమార్, ఎస్.రామాచార్యులు, పి.ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో మసిపూసి మారేడుకాయలా చేస్తున్న ఎమ్మెల్యే

**టిడిపి బిసి నాయకుల విమర్శ**

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ చెప్పే అభివృద్ధి మసిపూసి మారేడుకాయ చేసిన తీరుగా ఉందని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తూ తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని టిడిపి బిసి నాయకులు మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో బిసి సెల్ తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు గిరి గణేష్ యాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే 15వ వార్డులో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడిన అంశాలను ప్రస్తావిస్తూ అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపెడితే మేము చూస్తామన్నారు. టిడ్కో ఇళ్ళు కట్టించింది తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ఇళ్ళ నిర్మాణం జరిగితే అదంతా ఈ ప్రభుత్వమే చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. 15వ వార్డు డిపో సెంటర్‌లో విచ్చల విడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని, అక్కడి పరిస్థితులు భయానకంగా మారాయని ప్రజలు వాపోతున్నట్లు తెలిపారు. 15వ వార్డులో ఒక్క స్కూల్ ఔట్‌సైడ్ ఫ్లోరింగ్‌కు రూ.5లక్షలు ఖర్చు అయినట్లుగా సాక్షాత్తు ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని, అటువంటిది పేదవాడు కట్టుకోవడానికి కేంద్రం ఇచ్చే లక్షా83వేలు ఎలా సరిపోతాయని పట్టణ బిసి సెల్ అధ్యక్షులు ఫణిధపు దుర్గ ప్రశ్నించారు. ఈ ఎమ్మెల్యే చెప్పే మాటలకు అభివృద్ధికి పొంతన లేనది, పైన పటారం, లోన లోటారం తీరుగా ఈ ప్రభుత్వ పనితీరు ఉందని ఆరోపించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ దివి అనిత, వాసిరెడ్డి సులోచన, చల్లగాలి శంకర్, గిరి ఆంజనేయులు, సాయిచంద్, లక్ష్మయ్య, ముఖేష్, వెంకటేష్, కుదరవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నందివెలుగులో 8వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో చిత్తశుద్ధితో పని చేసిన పాలకులు వారికి ఎంత మేరా ప్రభుత్వ సహాయం సంక్షేమం అందుతున్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మండలంలోని నందివెలుగు గ్రామంలో సోమవారం 8వ రోజుగా కొనసాగించారు. గ్రామంలోని జాషువా నగర్ నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ దూళిపాళ పవన్‌కుమార్, గ్రామ ఎంపిటిసి 2 షేక్ సిలార్‌జాని, పలువురు వైసిపి నాయకులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వెంట రాగా ప్రతి గడపకు వెళ్ళి ఈ ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబంలో అందుతున్న సంక్షేమ వివరాలను ఎమ్మెల్యే శివకుమార్ తెలుసుకున్నారు. అదే విధంగా స్థానికంగా తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల తీరును ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డికి, ఎమ్మెల్యేగా తనకు ప్రజలు అవకాశం కల్పిస్తారన్న భరోసాను శివకుమార్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, మండల స్థాయి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 4వ వార్డులో రెండవ రోజు కొనసాగిన చంద్రన్న భవిష్యత్‌కు భరోసా

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం మాటున సంక్షోభంలో కూరుకుపోతున్నారని, పెరుగుతున్న విద్యుత్ బిల్లులు, నిత్యావసర సరుకుల ధరలు ప్రజలు నడ్డి విరుస్తున్నాయి, చేతగాని పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన జగన్మోహనరెడ్డి పాలనకు చర్మగీతం పాడి చంద్రన్న పాలనకు స్వాగతం పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని 4వ వార్డు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వర రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ మహానాడు సభలో చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిపెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్ళే క్రమంలో తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న భవిష్యత్‌కు భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం 2వ రోజుగా 4వ వార్డులో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలను చైతన్య పరుస్తూ మిని మ్యానిపెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలు, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మహిళలకు ప్రయోజనకరంగా ఉండే పథకాలు, యువత భవితకు తోడ్పడే అంశాలు, రక్షిత మంచినీరు పథకం గురించి ప్రజలకు వివరిస్తూ వార్డులో పర్యటించారు. భాష్యం స్కూల్ వద్ద నుండి ప్రారంభమైన కార్యక్రమంలో గుమ్మడి ప్రసాద్, మాజీ వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరరావు, అక్కిశెట్టి వెంకట్రావు, అడుసుమల్లి రజనీకాంత్, శాఖమూరి చందు, కొత్తపల్లి ఉమామహేశ్వరరావు, దేవీప్రసాద్, ఉమ్మలనేని మధన్, వాసిరెడ్డి చిన్నా, షేక్ రహీమ్, కౌన్సిలర్ దివి అనిత, బోయపాటి అరుణ, రావి చిన్ని, కోగంటి వెంకటేశ్వరరావు, ఆవుల చక్రవర్తి, వేమూరి శేషగిరిరావు, కుదరవల్లి శ్రీనివాస్ పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్పందన...కు 12 ఫిర్యాదులు

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 12 అర్జీలు వచ్చినట్లు సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖలకు పరిష్కరించే పంపించడం జరుగుతుందన్నారు. అందిన అర్జీల్లో ఐదు రెవెన్యూశాఖకు, 3పోలీస్ శాఖకు, 1 విద్యుత్‌శాఖకు, 1ఇరిగేషన్ శాఖకు ఫిర్యాదులు అందాయని, మిగిలిన ఫిర్యాదులు వ్యక్తిగత సమస్యలకు సంబంధించినవిగా తెలిపారు. గ్రీవెన్స్‌లో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.రాజమోహన్ మృతి

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ తెనాలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.రాజమోహన్ సోమవారం స్వర్గస్తులయ్యారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ రాజమోహన్ గృహానికి వెళ్ళి ఆయన భౌతికాయాన్ని సందర్శించి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. రాజమోహన్ మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పార్టీకి అందించిన సేవలు నిరుపమానమని నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.



# చిన్నారులకు అన్నమయ్య సంకీర్తనలు ఉచిత శిక్షణ

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** స్థానిక బోసురోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివారి మండపం నందు ప్రతి ఆదివారం బుధవారం, సాయంత్రం రెండు గంటల పాటు ఉచితంగా చిన్నారులకు అన్నమయ్య సంకీర్తనా కార్యక్రమాల్లో శిక్షణను ఇవ్వడం జరుగుతుందని సంస్థ కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు తెలిపారు. సంగీత విధ్వాంసురాలు కొండపి వసుంధర శిక్షణలో ఈ కార్యక్రమం వారంలో రెండు రోజులు, సాయంత్రం వేళ్ళల్లో నిర్వహించే విధంగా ఏర్పాటు చేశామని, 40మంది చిన్నారులు శిక్షణ పొందేందుకు ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అన్నమయ్య సంకీర్తనా కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించడమే ఉచిత అన్నమయ్య సంకీర్తనా కార్యక్రమాల విశిష్టతగా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందేబాల చంద్రమౌళి, బత్తుల కేశవరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# ఇంకేం కొంటాం..ఇంకేం తింటాం..

**కొల్లిపర, ప్రభాతవార్త:** అరటిపండ్ల ధరలను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. నెల రోజుల క్రిందట వరకు డజను రూ.30 నుంచి రూ.40 మధ్య ఉన్న చక్కెరకేళీ కాయలు ఒక్కసారిగా రూ.90 చేరింది. కొన్నిచోట్ల కాయసైజును బట్టి రూ.100 కూడా విక్రయిస్తున్నారు. కర్పూర అరటి కూడా డజను రూ.40 పైనే ఉంది. అదే పెద్దకాయలైతే రూ.50 లకు అమ్ముతున్నారు. బజారు మార్కెట్‌లో ఉన్న ధరలకు కొనలేక చాలా మంది భక్తులు భగవంతునికి నైవేధ్యంగా ఈ పండ్లను

**వామ్మో అరటి పండు..**
**కర్పూర అరటి డజను రూ.50**
**చక్కెరకేళీ డజను రూ.100**
**ధరలను చూసి బెంబేలెత్తిపోతున్న ప్రజలు**




సమర్పించలేకపోతున్నారు. ఇక ఆరోగ్యానికి మేలు చేసే ఈ పండ్లను చాలా మంది రోజూ భోజనం అనంతరం తినటం ఆనవాయితీ. ప్రస్తుతం ఉన్న ధరలకు కొనలేక వీరంతా నోళ్ళు కట్టేసుకుంటున్నారు. ఇక చిరు వ్యాపారులైతే ఈ ధరలకు అమ్మలేక కొన్ని ప్రాంతాలలో అయితే దుకాణాలను మూసివేస్తున్నారు. తోపుడు పండ్ల వ్యాపారులదీ ఇదే పరిస్థితి. గడసిన 20 ఏళ్ళ కాలంలో ఎన్నడూ ఈ ధరలను చూడలేదని వాపోతున్నారు. గతంలో తుపాన్ వచ్చినప్పుడు ఈ ప్రాంతంలో అరటితోటలు పూర్తిగా నేలమట్టం అవటంతో అప్పుడు పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన గెలలు ధరలు డజను రూ.70 వరకు పలికాయని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. మళ్లీ ఇప్పుడు ఆ స్థాయి ధరలు ఉన్నాయంటున్నారు.

**పెరుగుదలకు కారణాలెన్నో...**

అరటిపండు ధరలు ఒక్కసారిగా ఇలా రికార్డు స్థాయిలో పెరగటానికి ఎన్నో కారణాలను వ్యాపారస్తులు చెబుతున్నారు. డెల్టా ప్రాంతంలో అరటిపండ్లకు పెద్ద మార్కెట్ కొల్లిపర అని చెప్పవచ్చు. నిత్యం ఇక్కడ నుంచి జిల్లాలతో పాటు, అప్పుడప్పుడు పక్క రాష్ట్రాలకు అరటిగెలలు సీజన్‌లో ఎగుమతి అవుతుంటాయి. రెండు నెలల క్రిందట మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవటంతో చాలా మంది రైతులు నష్టపోయారు. మార్కెట్‌కు సరుకు ఎక్కువ వచ్చే రోజుల్లో అయితే కొందరు రైతులు మార్కెట్‌కు తీసుకొస్తే రవాణా ఖర్చులు కూడా రావని భావించి అయినకాడికి తోటలలోనే అమ్ముకున్నారు. మరికొందరు రైతులు పెట్టుబడులు దండగని బావించి చెట్లు నరికేసిన సందర్భాలు లంక గ్రామాలల్లో లేకపోలేదు..కొన్నిచోట్ల ఇటీవల వీచిన తొలకరి గాలులకు తోటలు నేలకొరిగాయి. దీంతో ఈ ప్రాంతంలో దిగుబడులు ఒక్కసారిగా పడిపోయాయి. అందులో అరటిసీజన్ కూడా పూర్తి కావచ్చింది. ఈ ప్రాంతంలో అరటితోటలు ఎకు ్కవుగా కొల్లిపర, దావులూరుపాలెం, తూములూరు, హనుమాన్‌పాలెం, బొమ్మువానిపాలెం, మున్నంగి, వల్లభాపురం, పిడపర్తిపాలెం, అన్నవరం లంక, కొత్తూరులంక గ్రామాల పరిధిలో మెట్ట ప్రాంతాలతో పాటు కొల్లూరు మండలంలోని పెసర్లంక, పెదలంక, చిలుమూరు, ఈపూరు ప్రాంతాలలో పండించిన అరటిగెలలను కొల్లిపర మార్కెట్లకు తీసుకొచ్చి వేలం ద్వారా అమ్ముకుంటారు. రవాణా వ్యవస్థ మెరుగు పడ్డాక తోటల వద్దే బేరాలు కుదుర్చుకుని లారీల ద్వారా అరటిగెలలను తరలిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో అరటిగెలలు సీజన్ పూర్తికావస్తుండటంతో స్థానిక వ్యాపారులకు మార్కెట్‌లో సరుకు దొరకని పరిస్థితి. దీంతో ధరలు అమాంతం పెరిగిపోయాయి. మళ్లీ పంట చేతికొచ్చే వరకు ధరలు దిగకపోవచ్చని వాదనలు మార్కెట్‌లో వినిపిస్తున్నాయి.

# జనాదరణ చూసి ఓర్వలేకే పవన్‌కళ్యాణ్‌పై నిందలు

**తెనాలి, జులై 10, ప్రభాత వార్త :** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర అధికారపక్షం నాయకుల్లో వణుకు పుట్టిస్తుందని, ప్రజల నుండి పవన్‌కళ్యాణకు అనూహ్య ప్రజారదణ లభిస్తుండటంతో ఓర్వలేక సోషల్‌మీడియా అధికార పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు అధికార పార్టీ చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. జనసేన నాయకులు హరిదాసు గౌరీశంకర్ మాట్లాడుతూ వారాహి యాత్రలో తమ నాయకుడికి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని చట్టపరంగా, న్యాయపరంగా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బండారు రవికాంత్ మాట్లాడుతూ గుర్రం దేవేంద్రరెడ్డి, వడ్రా రవీంధ్రర్‌రెడ్డి, అనితారెడ్డిలు సోషల్ మీడియా ద్వారా అసత్యాలను ప్రచారం చేసి జనాల్లో విద్వేషాలు రేపు లబ్ధిపొందే ఆలోచనలో ఉన్నారని, బలమైన సాక్షాల కట్టింగ్‌లను పోలీసులకు ఇచ్చామని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగతంగా చూస్తే వైపానా నాయకులు అందరి డేటా తమ వద్ద ఉందన్నారు. తమ అదినేత చెప్పిన మాట ప్రచారం చట్ట పరిధిలోఏ విషయానైనా తేల్చుకుంటామన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా జనసేన ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, దివ్వెల మధుబాబు, నాగమణి, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## వైకాపాలో పలువురు చేరిక

**అమరావతి, జూలై 10 ప్రభాతవార్త :** అమరావతి మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన కర్ణాటక శ్రీనివాసరావు సుమారు 30 సంవత్సరాల నుండి బిజెపిలో నాయకునిగా ఉంటూ ఆదివారం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉన్నాయని, పథకాలు నచ్చి వైకాపాలో చేరుతున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం పెదకూరపాడులో వైకాపా పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో శ్రీనివాసరావు సాధారణంగా ఆహ్వానించి వైకాపా కండువా వేశారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వైకాపా పార్టీ అభివృద్ధికి కులాలకు, మతాలకు, పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, వైకాపా కన్వీనర్ మస్తాన్‌షరీఫ్, బొత్స హనుమంతరావు, సచివాలయ సంఘం అధ్యక్షులు మాగులూరి అనీల్‌కుమార , రాయవరపు ఉమామహేశ్వరరావు, జిల్లా వైకాపా నాయకులు నూతలపాటి వెంకటశివరావు, ఎస్సీ సెల్ నాయకులు నేలపాటి యోహాను, భయంకర సుభాని, రాజేంద్రబాబు, కల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ లేకుండా మిరప నారుగు అమ్మితే కఠిన చర్యలు

**ఉద్యాన అధికారి పి.శ్రీనివాసరావు**

**పిడుగురాళ్ల ,జులై 10,ప్రభాతవార్త:** లైసెన్స్ లేకుండా మిరప నారుగు అమ్మితే కఠిన చర్యలు తీసుకొంటామని ఉద్యాన అధికారి పి.శ్రీనివాసరావు అనానరు.పిడుగురాళ్ళ మండలం గుత్తికొండ గ్రామంలో నర్సరీలను ఉద్యాన అధికరి శ్రీనివాసరావు సోమవారం సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని నర్సరీ చుట్టూ 8నుండి 14 అడుగుల ఎత్తువరకు రక్షణ కల్పించాలన్నారు.షెడ్ నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి వుండాలని అన్నారు.నెట్ హౌస్‌లో పైన ఉన్న నెట్‌గాను కీటకాలు లోపల ప్రవేశించకుండా ఉండుటకు నెట్ కు ఎక్కడా కూడా రంధ్రాలు లేకుండా చూసుకోవాలన్నారు.నర్సరీ యజమాన్లు విత్తనాన్ని కొనుగోలు చేసినప్పుడు విత్తనాలు ప్యాకెట్ మీద విత్తన రకం లాట్ నంబర్ కంపెనీ యొక్క లేబుల్ గమనించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు.రైతులు విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదులను భద్రపరచుకొని నర్సరీ రిజిస్టర్లు నమోదు చేసుకోగలరని,కొత్తగా షెడ్ నెట్ నర్సరీలు వేసిన వారు కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందవలసినదిగా తెలియజేసారు.అంతేకాకుండా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవలసని నర్సరీలు ఉన్నట్లయితే ఆ నర్సరీ యాజమాన్లు తప్పనిసరిగా ధరఖాస్తు చేసుకొని వారి యొక్క నర్సరీ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరినారు.రైతులకు నాసిరకం నారు అందించిన యెడల అటువంటి నర్సరీలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అధిక ధరలకు నారును రైతులకు విక్రయించిన ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లైసెన్స్ లేకుండా మిరప నారును విక్రయించే నర్సరీలపై శాఖపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.



## అక్రమ మద్యం పట్టివేత

**పిడుగురాళ్ల ,జులై 10,ప్రభాతవార్త:** పిడుగురాళ్ళ సెబ్ స్టేషన్ పరిధిలోని పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ నందు ఉదయం 10గంటల ప్రాంతంలో ప్యాసింజర్‌ను తనిఖీ చేయుచుండగా సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వెళ్ళు జన్మభూమి ఎక్స్‌ప్రెస్ నుంచి ప్యాసింజర్‌లు దిగుచుండగా ఒక వ్యక్తి ట్రాలీ బ్యాగ్ తీసుకొని అనుమానస్పదంగా రావడంతో సదరు వ్యక్తి యొక్క బ్యాగ్ ను తనిఖీ చేయగా 60మద్యం సీసాలు క్యాటర్లు కలిగినవి కనుగొనడం జరిగింది.సదరు మద్యం సీసాలను సీజ్ చేసి దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంకు చెందిన జి.సుందరరావును అరెస్టు చేయడం జరిగింది.ఈ రైడ్‌లో ఆర్.పిఎఫ్ సిబ్బంది,సెబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## కేసానపల్లి రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేశం

**దాచేపల్లి,జులై 10,ప్రభాతవార్త :** దాచేపల్లి మండలం కేసానపల్లి చిన్న బ్రిడ్జి వద్ద రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని రైల్యు పోలీసులు సోమవారం గుర్తించారు.సుమారు 45సంవత్సరాల వయస్సువున్న వ్యక్తి,బట్టతల,తెల్ల గళ్ళచొక్కా,నల్ల ప్యాంట ధరించి ఉన్నాడని,మృతుడు ఎవరు ఏంటి అనే సమాచారం తెలియాల్సి ఉందని అన్నారు.ఆత్మహత్య చేసుకున్నట్లు ఆనవాలుగా గుర్తించామని రైల్వే పోలీసులు తెలిపారు.

## పట్టణ పోలీస్‌స్టేషన్లో జనసేన నేతల ఫిర్యాదు

**మాచర్ల, జూలై 10 ప్రభాతవార్తః** మాచర్ల పట్టణ పోలీస్‌స్టేషన్లో సోమవారం రాత్రి జనసేన పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో తమ అధినేత పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేతలు దారుణంగా పోస్టులు పెడుతున్నారన్నారు. అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి, రామాంజినేయులు, సాంబశివ, లాల్ కృష్ణ, శేషయ్య, అంకారావు, మల్లయ్య, సాయి, లింగం, లక్ష్మణ్, అబ్బాస్, సూరె బాలా, సుమంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## తీవ్ర గాయాలతో వ్యక్తి మృతి

**మాచర్ల క్రైం, జూలై 10 ప్రభాతవార్తః** మొహంతో తీవ్ర గాయాలతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో సోమవారం జరిగింది. రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన దేగల నాగేశ్వరరావు (50) పట్టణంలో పెయింటర్‌గా పనిచేస్తుంటాడు. ఆదివారం రాత్రి సమయంలో భహిర్భూమికని వెళ్లి ఎంతసేపటికీ తిరిగి రాలేదు. అటు వైపుగా వెళ్తున్న వ్యక్తులు నాగేశ్వరరావు తీవ్ర గాయాలతో విగతజీవిగా పడి ఉండడాన్ని గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. మృతుని ముఖంపై తీవ్ర గాయాలున్నాయి. రాత్రి వేళ భహిర్భూమికి వెళ్తూ కింద పడగా రాయి తలకు తగిలి తీవ్ర గాయాలతో మరణించాడని కుటుంబసభ్యులు తెలుపుతున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతునికి భార్య కోటమ్మ, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

## వ్యక్తిగత ఆరోపణలు చేయడం సమంజసం కాదు

**గురజాల, జూలై 10 ప్రభాతవార్తః** తమ అధినేత పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సమంజసం కాదని జనసేన నేతలు మండిపడ్డారు. సోషల్ మీడియాలో పవన్‌కల్యాణ్‌పై వస్తున్న అనుచిత వ్యాఖ్యలపై జనసేన జిల్లా కార్యదర్శి కటికం అంకారావు నేతృత్వంలో సోమవారం పట్టణంలో ఆందోళన నిర్వహించారు. పవన్‌కల్యాణ్ వ్యక్తిగత జీవితం జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమ అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని గద్దె దించడం ఖాయమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మల్లి, ఖాసీం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయక పరికరాలు అందించేందుకు గుర్తింపు శిబిరం

**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** స్థానిక టౌన్‌హాల్లో ఈ నెల 12వతేదీన దివ్యాంగులకు ప్రభుత్వం పంపిణీ చేసే ఉపకరణాలు, సహాయ పరికరాలకు సంబంధించి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశామని ఎంపిడిఓ సోమవారం తెలియజేశారు. దారిద్ర్యరేఖకు లోబడి ఉన్నవారు, సహాయక ఉపకరణాలు తప్పనిసరిగా కావాల్సిన వారు అర్హతను బట్టి ఒకటి కంటే ఎక్కువ ఉపకరణాలు కావాల్సిన వారిని శిబిరంలో గుర్తిస్తామన్నారు. శిబిరానికి సదరమ్ వైద్య ధృవీకరణ పత్రం, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, దివ్యాంగుల ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## మహిళల పట్ల పవన్‌కళ్యాణ్‌కు గౌరవం లేదు

**నరసరావుపేట టౌన్, జూలై 10 ప్రభాతవార్త :** జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌కు మహిళలంటే గౌరవం లేదని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా వాలంటీర్లపై పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. లక్ష మందికి పైగా ఉన్న మహిళా వాలంటీర్లపై నిందలు వేయడం విచారకరమన్నారు. వాలంటీర్లు దళారులని, మహిళలను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మాట్లాడటం హేయం అన్నారు. వాలంటీర్ వ్యవస్థలో అనేక మంది ఆడ పిల్లలు సేవా భావంతో రూ.5వేల గౌరవ వేతనంతో సేవలందిస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ వాలంటీర్లను వేరే మహిళలతో పోల్చడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజానీకం వాలంటీర్ వ్యవస్థను కొనియాడుతుంటే, కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడిన చరిత్ర వాలంటీర్లకు ఉందన్నారు. వారికి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి డిమాండ్ చేశారు.



## ఎస్పీ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం

**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** ఎస్పీ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అత్యధికంగా కుటుంబ, ఆర్థిక, ఆస్తి వివాదాలపై ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ తన స్థలాన్ని వేరే వ్యక్తులు ఆక్రమించుకునేందుకు బెదిరిస్తున్నట్లు తెలిపారు. మెగా కన్వెన్షన్‌లో సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి వరకు బైక్‌లు అడ్డుగా పెట్టి మందు సేవిస్తూ ఇబ్బంది పెడుతున్నారని నరసరావుపేట వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. అనంతరం అన్నదాన కమిటీ అధ్యక్షులు ప్రవల్లిక సత్యం ఆధ్వర్యంలో సాంబశివరావు ఆర్థిక సహాయంతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రామచంద్రరాజు, అదనపు ఎస్పీ చంద్రశేఖర్, డిఎస్పీలు కె.వి.మహేష్, పల్లపు రాజు, ఆదినారాయణ, యు.రవీంద్ర, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.



## అత్యంత వేగంగా సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమం జగనన్న సురక్ష

**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** అత్యంత వేగంగా ఇంటి వద్దకు వెళ్ళి సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమం జగనన్న సురక్ష పథకం అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం 31వ వార్డులోని రూ.9.1 కోట్లతో నిర్వహించిన సంక్షేమ పథకాల వివరాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జగనన్న సురక్ష పథకం సభలో వివరించారు. రూ.68 లక్షలతో వార్డులో అభివృద్ధి జరిగిందన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోకూడదని సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకునే దౌర్భాగ్య స్థితి ప్రజలకు తొలగించేందుకే గడిచిన నాలుగేళ్ళలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా నేరుగా లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామన్నారు. ఎవరికీ ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా పారదర్శక సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా ఎప్పుడూ పేదలను ఇంత ప్రేమగా చూసిన ముఖ్యమంత్రి లేడన్నారు. ప్రజలు తమకు సర్టిఫికెట్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే అప్పటికప్పుడే ధృవీకరణ పత్రాలు అందిస్తున్నారన్నారు. సురక్ష కార్యక్రమం ప్రతి సచివాలయంలో జరుగుతుందన్నారు. మంచి పాలన అందిస్తున్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ్మోహన్‌రావు, ఎంఈ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వార్డు ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రా హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా 50వ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రా హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. అండర్-11 కేటగిరిలో పాఠశాల విద్యార్థి వల్లెపు యఙ్ఞేశ్వర్ జిల్లా విన్నర్‌గా నిలిచారు. మార్కాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఆ విద్యార్థి పాల్గొన్నారు. కోచ్ డాక్టర్ బి.శరత్‌చంద్ యఙ్ఞేశ్వర్‌ను అభినందించారు. స్కూల్ డైరెక్టర్ కె.నరేంద్ర, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కాసు మహేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఇందిరాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామ్‌సుందర్, ఎం.రత్నరాజు, అరవింద్, వినీల్ తదితరులు పాల్గొని విజేతగా నిలిచిన యఙ్ఞేశ్వర్‌ను అభినందించారు.



## అమరావతి రాజధాని అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**: జి.వి.ఆంజనేయులు**

**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేసేది తెలుగుదేశంపార్టీయేనని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జి.వి.ఆంజనేయులుతో పాటు పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, షేక్.రఫీ, కూరపాటి హనుమంతరావు, జగ్గారావు తదితరులు మాట్లాడారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత సిఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం మూడు రాజధానులుగా చేశారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే మూడు రాజధానులు నినాదం ఎత్తుకున్నారని విమర్శించారు. ఏ స్వార్థం లేకుండా వేల ఎకరాలు రైతులను రైతులు రాజధాని కోసం ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి రాజధానిని రక్షించుకునేందుకు చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులు, మహిళలు 1300 రోజుల నుండి పోరాటం చేస్తున్నారని తెలిపారు. పేదలంటే, రాజధాని అంటే వైకాపా ప్రభుత్వానికి చులకన అని అన్నారు. ప్రజా వేదికను కూల్చిన నాటి నుండే ప్రభుత్వ పతనం ప్రారంభమైందన్నారు. రాజధానిని విశాఖకు తీసుకెళ్లడం ఎవరి తరం కాదన్నారు. వైకాపాకు ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని, ఇదే చివరి అవకాశమన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. రాజధాని రైతులపై ఉన్న కేసులను టిడిపి అధికారంలోకి రాగానే ఎత్తి వేస్తామన్నారు. యువగళం పాదయాత్ర రెండు వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చల్లా సుబ్బారావు, నాగూర్, శ్రీను, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## నేడు ప్రజా సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం

**వినుకొండ,జులై10,ప్రభాతవార్త:** నేడు స్థాని సీపీఎం కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గిరిజన సంఘం నాయకులు వి. కోటానాయక్ సోమవారం తెలిపారు. సమావేశంలో భూ సమస్యలు, ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా విమర్శిస్తే ఉపేక్షించం

**వినుకొండ,జులై10,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార పార్టీ వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు చర్య అని నియోజకవర్గ జనసేన నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. కుట్ర పూరితంగా సోషల్ మీడియా పవన్ కళ్యాణ్ కుటుంబంపై అసభ్యకరమైన పోస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వైకాపా అధికారికంగానే ఇటువంటి చర్యలను ప్రోత్సహిస్తుందని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజలు వైకాపా పాలనపై విసుగు చెంది పవన్‌కళ్యాణ్‌కు మద్దతుగా నిలుస్తుండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. నైతికత లేని వైకాపా దుష్ట రాజకీయాలను జనసైనికులంతా ఏకమై ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బొల్లాపల్లి మండలంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**బొల్లాపల్లి,జులై10,ప్రభాతవార్త:** మండలంలోని గుట్లపల్లి, కండ్రిక గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గ్రామాల్లోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి లబ్ధి వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీ యజమానులు నిబంధనలు తప్పక పాటించాలి

**వినుకొండ,జులై10,ప్రభాతవార్త:** మండలంలోని చీకటీగలపాలెం, శివాపురం పరిధిలో ఉన్న షెడ్ నెట్ నర్సరీలను ఉద్యాన అధికారి షేక్ నబి రసూల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు 2010 చట్టం ప్రకారం నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని చెప్పారు. రైతులకు నాసిరకం నారు అందించిన యెడల అటువంటి నర్సరీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## మహిళపై దాడి కేసులో జైలు శిక్ష

**వినుకొండ,జులై10,ప్రభాతవార్త:** పొలం వివాదంలో మహిళపై దాడి చేసి కేసులో ముద్దాయికి ఆరు నెలలు జైలు శిక్ష, ఆరు వేలు జరిమానా కోర్టు విధించింది. బ్రహ్మణపల్లి గ్రామానికి చెందిన దేశిరెడ్డి పద్మావతిపై భవనం చిన్న వెంకటేశ్వర్‌రెడ్డి దాడి చేయడం, అసభ్య పదజాలంలో దూషించడంపై 2016 అప్పటి ఎస్సై లక్ష్మీనారాయణరెడ్డి కేసు దర్యాప్తు కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ మేరకు న్యాయస్థానంలో నేరం రుజువు కావడంతో శిక్ష ఖరారు చేసినట్లు ఏపీపీ డండే వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత

**సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో 150 మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో కూడిన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ షిర్డిసాయిబాబా సేవా సమాజం సహకారంతో 150 మంది గర్భిణీలకు అన్నదానం నిర్వహించామన్నారు. నెలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అన్నదానం చేస్తే బాగుంటుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇక నుంచి ప్రతి నెల ఒక రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ విజిటల్ ప్రేమ్‌కుమారి, వైద్యులు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్లకు పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

**సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వాలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పాలని పలువురు వాలంటీర్లు సోమవారం పట్టణంలో ధర్నా నిర్వహించారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా రాష్ట్రంలోని ప్రజలకు వైకాపా ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలతో సంక్షేమ పథకాలు అందజేసేందుకు కృషి చేస్తుంటే ఓర్వలేని పవన్‌కళ్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. కేవలం రూ.5వేలు గౌరవ వేతనం తీసుకుంటూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేస్తున్నారని, వాలంటీర్ల వలనే 30 వేల మంది మహిళలు కనిపించకుండాపోయారని అనడం దుర్మార్గమన్నారు.

## నీటి వివాదంలో దాడి

**సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త :** పట్టణంలోని రఘురాంనగర్‌లో పక్క వాటాలో ఉన్న దంపతులపై గోగులపాడు వైకాపా సర్పంచ్ భూలక్ష్మి భర్త దాడికి పాల్పడ్డాడు. పలువురు అనుచరులతో కలిసి రాత్రి సమయంలో కత్తులు, కర్రలతో పక్కా వాటాలో ఉంటున్న పున్నారెడ్డి, రుక్మిణి దంపతులపై దాడి చేశారు. ఈ దాడిలో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. నీటి విషయంలో ఏర్పడిన వివాదంతో తమపై దాడికి పాల్పడ్డాడని సత్తెనపల్లి పోలీస్‌స్టేషన్‌లో బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారు.

## పవన్‌కళ్యాణ్‌పై అసభ్యకర పోస్టులు మానుకోవాలి

**సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త :** సామాజిక మాధ్యమాలలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై అసభ్యకర పోస్టులు పెట్టడం మానుకోవాలని లేదంటే తగిన విధంగా బుద్ధి చెప్తామని ఆ పార్టీ వీర మహిళలు వైకాపా నాయకులను హెచ్చరించారు. సోమవారం పట్టణంలో వీర మహిళలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో వైకాపాకు చెందిన రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టులు, వ్యక్తిగత ధూషణలకు పాల్పడుతూ పోస్టులు పెడుతున్నారన్నారు. అధినేత పవన్‌కళ్యాణ్ తమకు సంస్కారం నేర్పారని లేదంటే అలాంటి వాళ్ళు రోడ్లపై కూడా తిరిగే పరిస్థితి లేదని హెచ్చరించారు. ప్రజల తరపున సమస్యలను ప్రస్తావిస్తుంటే చేతకాని వారిలా వ్యక్తిగత ధూషణలకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అన్నారు. అనంతరం డిఎస్పీ కార్యాలయంలో సి.ఐ. శోభన్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి, వీర మహిళలు ఎం.సౌజన్య, ఎస్.పుష్పలత, నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, రూరల్ మండల అధ్యక్షులు నాగేండ్ల నాగేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు కేశవ, బత్తుల వీరాంజనేయులు, దార్ల శ్రీనివాస్, రాజశేఖర్, రామిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఇస్మార్ట్ గ్రాండ్ లాంచ్

ఉస్తాద్ రామ్, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకులను అలరించనుంది.. వారి కల్ట్ బ్లాక్‌బస్టర్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ కోసం వీరిద్దరూ మళ్లీ కలిశారు. ఈసారి డబుల్ మాస్, డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతోంది.. పూరి కనెక్ట్స్ పై పూరీజగన్నాథ్, చార్మి కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విషురెడ్డి సిఇఒగా వ్యవహరిస్తున్నారు. సోమవారం కోర్‌టీమ్, కొంతమంది ప్రత్యేక అతిథుల సమక్షంలో డబుల్ ఇస్మార్ట్ లాంచ్ వేడుక



గ్రాండ్‌గా జరిగింది.. చార్మి క్లాప్ ఇచ్చారు. హీరో రామ్ పోతినేనిపై చిత్రీకరించిన తొలి సన్నివేశానికి స్వయంగా పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించారు. ముహూర్తపు సన్నివేశంలో ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్ట్ అని రామ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఈనెల 12 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది. తెలుగు తమిళ, కన్నడ, మలయాళ , హిందీ భాషల్లో 2024 మార్చి 8న మహాశివరాత్రికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'బ్రో' ఎంతో మందిని కదిలిస్తుంది

**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'బ్రో'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా సంగీత దర్శకుడు థమన్ మీడియాతో మాట్లాడారు.**

**రీమేక్ చిత్రాలకు సంగీతం అందివంచటం అనేది ఛాలెంజ్ కదా?**

ఎవరెస్ట్‌ని అధిరోహించటం లాంటిది.. నాకు పవన్‌కల్యాణ్‌గారితో మూడు సినిమాలూ రీమేక్‌లో వచ్చాయి. వకీల్ సాబ్ గానీ, బీమ్లానాయక్‌గానీ, బ్రో గానీ సంగీతం పరంగా నేనుచేయాల్సింది చేస్తున్నాను.. సాంగ్స్ సినిమాకు హెల్ప్ చేస్తాయి.. వకీల్‌సాబ్ లో మగువ, మగువ వంటి పాటను కూడ మాసీగా ఫైట్‌కి ఉయోగించాం.. బ్రో అనే సినిమా విడుదలయ్యాక, ఎంతోమందిని కదిలిస్తుంది.. హత్తుకునే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి.. స్క్రీన్‌ప్లే, డైలాగులు అద్భుతంగా ఉంటాయి.. త్రివిక్రమ్‌గారి రచన సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇక పవన్‌కల్యాణ్‌గారు ఉన్నారంటే సహజంగానే సినిమా స్థాయి పెరుగు తుంది..

**మాతృక ప్రభావం మీ సంగీతంపై ఉందా?**

ఒరిజినల్ ఫిల్మ్‌లో పాటల్లేవు.. నేపథ్య సంగీతం మాత్రం బాగా చేశారు.. అక్కడ ఆ పాత్ర సముద్రఖనిగారు చేశారు కాబట్టే అది సరిపో తుంది.. కానీ ఇక్కడ పవన్‌కల్యాణ్ గారు కాబట్టి ఇంకా ఎక్కువ వర్క్‌చేయాల్సి ఉంటుంది. ఆయన తెర మీద కన్పిస్తే చాలు సంగీతం అడిగేస్తాం... అందుకే బ్రో శ్లోకం స్వరపరిచాం.. నేపథ్య సంగీతం పరంగా అయితే చాలా సంతోషంగా ఉన్నాను. ఉన్నతస్థాయిలో ఉంటుంది.



**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పాట అంటే ఏమైనా ఛాలెంజింగ్‌గా అన్పించిందా?**

ఆ పాటను మాస్‌గా చేయలేం.. సామెతలు లాగానే చెప్పాలి.. ప్రత్యేక గీతాలు లాంటివి స్వర పరచలేం.. ఇది అలాంటి సినిమాకాదు.. కొనననిఇన పరిధులు ఉన్నాయి.. కాలం ఎంత ముఖ్యం అనే దానిపై ఒక ప్రమోషనల్ సాంగ్ చేస్తున్నాం. త్వరలో తేజ్ డ్యూయట్ సాంగ్ ఒకటి రానుంది.. అలాగే శ్లోకాలను అన్నింటినీ కలిపి ఒక పాటలా విడుదల చేయబోతున్నాం.. అంత కాకుండా క్లైమాక్స్‌లో ఒక మాంటేజ్ సాంగ్‌కి సన్నాహాలు చేస్తున్నాం. మొత్తం నాలుగు పాటలు ఉంటాయి. పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ అద్భుతంగా నటించారు. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి.

**పవన్‌కల్యాణ్‌కు మ్యూజిక్ చేయటం ప్లెజరా? ప్రజరా?**

ఒక అభిమానిగా ప్లెజర్.. అభిమానుల నుంచి ప్రెజర్ (నవ్వుతూ) ..అలాంటి ఒత్తిడి ఉన్నపుడే మన అనుభవం సహాయపడుతుంది.. సినిమాను బట్టి సంగీతం ఉంటుంది. భీమ్లానాయక్ సినిమాలో మాస్ పాటలకు ఆస్కారం ఉంది కాబట్టి..లాలా బీమ్లా.. వంటి పాటలు చేయగలిగాం.

**తమ్ముడు సినిమాలోని 'వయ్యారి భామ..' సాంగ్ వస్త్రధారణలో పవన్‌కల్యాణ్ కన్పిస్తున్నారు కదా.. ఆ సన్నివేశం గురించి చెప్పండి?**

మీరు సినిమాచూడండి.. ప్రతి సన్నివేశం నచ్చుతుంది.. పవన్‌కల్యాణ్ చాలాబాగా చేశ్వారు.. చాలా రోజుల తర్వాత నేను వేరే పవన్‌కల్యాణ్‌గారిని చూస్తున్నాను. ఈసినిమాలో వకీల్‌సాబ్, బీమ్లానాయక్ సినిమాలకు భిన్నంగా కొత్త పవన్‌కల్యాణ్‌గారిని చూస్తాం.

**మీ సంగీతం ఎలా ఉండబోతోంది?**

బీమ్లానాయక్ తరహాలో బ్రో సినిమాలో మాస్ పాటలు ఉండవు.. సినిమాకు ఎలాంటి పాటలు అవసరమో అలాంటి పాటలు స్వరపరుస్తాను. సంగీతమైనా, సాహిత్యమైనా సినిమాలోని సందర్భానికి తగట్టుగానే ఉంటాయి.. సముద్రఖని గారు, త్రివిక్రమ్‌గారు లాంటి దిగ్గజాలు ఉఆన్నరు. ఈ కథలో ఏం కావాలో ఎలాంటి పాట రావాలో వారికి తెలుసు. దానికి తగ్గట్టుగానే పాటలు ఉంటాయి. బ్రో సినిమాలో పాటల్లోనూ, నేపథ్య సంగీతంలోనూ కొత్తదనం కన్పిస్తుంది. దర్శక, నిర్మాతల తో పాటు ఇతర యూనిట్ ఇప్పటికే ఈచిత్రం చూసి నేపథ్య సంగీతానికి కంటతడిపెట్టుకున్నారు. మేమందరం సినిమా పట్ల సంగీతం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం.

**సోషల్ మీడియా ట్రోల్స్‌ని పట్టించుకుంటారా?**

ట్రోల్స్ చూస్తూనే ఉంటాను.. అందులోమంచిని తీసుకుంటాను.. చెడుని పక్కన పెట్టేస్తాను. ప్రశంసలు తీసుకున్నపుడు , విమర్శలు కూడ తీసుకోగలగాలి.. నేను సంగీతం మీద ఎంత శ్రద్ధ పెడతానో, సంగీతం కోసం ఎంతో కష్టపడతానో మా దర్శక,నిర్మాతలకు తెలుసు. కొందరేదో కావాలని సోషల్‌మీడియాలో విమర్శలు చేస్తే, మనం వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

**'గుంటూరు కారం' సినిమా గురించి చెప్పండి?**

ఆరు నెలల నుంచి దానిమీద పనిచేస్తున్నాం.. బయట జరిగే అసత్య ప్రచారాలను పట్టించుకోకండి... ఏదైనా ఉంటే నిర్మాతలే అధికారికంగా ప్రకటిస్తారు.. కావాలని ఎవరూ ఫ్లాప్ సినిమాలు చేయరు.. కొన్నిసార్లు సినిమా ఆలస్యమవ్వటం అనేది సహజం.. దానిని భూతద్ధంలో పెట్టి చూస్తే పదేపదే దాని గురించి రాయాల్సిన అవసరం లేదు.

**ఒకేసారి ఇన్ని సినిమాలకు ఎలా చేయగలుగుతున్నారు?**

నేను ఈస్థాయికి రావటానికి 25 ఏళ్లు పట్టింది.. నేర్చుకుంటూ, ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇంత దూరం వచ్చాను.. ఒత్తిడిని తట్టుకుని పనిచేయటం నేర్చుకున్నాను.. 2013-14 సమయంలో ఒకే ఏడాది నేను పనిచేసిన పదికి పైగా సినిమాలు విడుదలయ్యాయి. ఎన్ని సినిమాలు చేతిలో ఉన్నా.. నా వల్ల ఎపుడూ ఆలస్యం అవ్వదు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా కష్టపడి సమయానికి సంగీతం పూర్తిచేస్తాను.




## బి రెడీ ఫర్ సెకండ్ సింగిల్ జామ్ జామ్ ..

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైన ర్ భోళాశంకర్.. సెకండ్ సింగిల్ జామ్ జామ్ జజ్జనక.. ఈనెల 11న విడుదల కానుంది. మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. రామబ్రహ్మ సుంకర నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. మొదటి సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ఇపుడు మరో ట్రీట్ రెడీ అయ్యింది. సెకండ్ సింగిల్ జామ్ జామ్ .. ఈనెల 11న విడుదల కానుంది.. ఈ పాట ప్రోమోను సోమవారం సాయంత్రం విడుదల చేశారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. అనిల్ సుంకర ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కిషోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. చిరంజీవి, తమన్నా , కీర్తిసురేష్, సుశాంత్, రఘుబాబు, మురళీశర్మ, రవిశంకర్, వెన్నెల కిశోర్, తులసి, సురేఖావాణి, శ్రీముఖి, హైపర్ ఆది, వైవా హర్ష, ప్రదీప్, అనీ, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, వేణు టిల్లు, తాగుబోతు రమేష్ , రష్మీగౌతమ్, ఉత్తేజ్, వీర్, షావర్ ఆలీ, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు.




## 'బేబీ' ఫ్రెష్ అప్రోచ్ లవ్‌స్టోరీ

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన చిత్రం బేబీ.. సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ సినిమా రూపొందుతోంది.. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీనుంచి విడుదలైన టీజర్, పాటలు ఇప్పటికే మంచి స్పందన రాబట్టుకున్నాయి.. ఈనెల 14న ఈచిత్రం విడుదల కాబోతోంది. ఈనేపథ్యంలో హీరో విరాజ్ అశ్విన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. ఈసినిమాలో నా పాత్ర పేరు విరాజ్.. తొలిసారి రియల్ నేమ్ క్యారెక్టర్ చేయటం సంతోషంగా ఉంది.. ఈసినిమాలో ఆనంద్, వైష్ణవి నా పాత్రలు చుట్టూ సహజంగా ఉంటాయి రియల్ వరల్డ్‌తో కనెక్ట్ అయినట్టు బిహేవ్ చేస్తుంటాయి.. నేను కాలేజ్ స్టూడెంట్ క్యారెక్టర్ చేస్తున్నాను. జీవితం గురించి ఏమీ తెలియని ఓ కుర్రాడు యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఈచిత్రం గురించి చెప్పాలంటే దర్శకుడు సాయి రాజేష్ ప్రతి విషయాన్ని జాగ్రత్తగా డీల్ చేశారు. ప్రతి క్యారెరకట్‌కు ఒక బ్యాక్‌స్టోరీ చెప్పారు..



దాంతో నా క్యారెక్టర్ అలా ఎందుకు బిహేవ్ చేస్తుంది అనేది తెలిసిపోయి యాక్టింగ్ ఈజీ అయ్యింది. మాసినిమా ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. బేబీ సినిమాలో డైలాగులు ప్రత్యేకంగా ఉంటాయి. నా సినిమాల్లో ప్రాపర్‌గా థియేటర్ రిలీజ్‌కు వస్తున్న సినిమా ఇది.. ఇందులో ప్రతి క్యారెక్టర్‌కు యాక్టింగ్‌కు స్కోప్ ఉంటుంది.. నా క్యారెక్టర్‌కు కూడ యాక్టింగ్ స్కోప్ బాగుంది. ఈసినిమాలో ప్రేమను పెయిన్ ద్వారా చూపించాం.. అందుకే ఇదొక ఎమోషనల్ లవ్‌స్టోరీ అనుకుంటున్నారు. మంచి కాన్సెప్ట్ ఉన్న మూవీస్ సెలక్ట్ చేసుకుంట్నూను.. ప్రస్తుతం మరీచిక అనే మూవీ చేస్తున్నాను. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్సు ఉన్నాయి.

## అందుకే మళ్లీ రిలీజ్ : ఆర్.నారాయణమూర్తి

స్నేహచిత్ర పిక్చర్స్ బ్యానర్‌పై నేను తీసిన యూనివర్సిటీ సినిమా జూన్ 9న రిలీజ్ అయ్యిందని, అపుడు ఎండలు, వడగాల్పులు వలన సినిమా చూసేందుకు ప్రేక్షకులు బయటకు రాకవటం వల్ల నా సినిమా నలిగిపోయిందని ప్రముఖ నటుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. చూసిన కొద్దిమంది చాలా బాగా తీశావని, విద్యార్థుల ఎగ్జామ్స్ టైంలో పేపర్ లీకేజ్‌లు ఎందుకు జరుగుతున్నాయి.. ఎవరు జరుపుతున్నారు. అనే విషయాన్ని, ఉద్యోగుల ప్రశ్నపత్రాలను ఎందుకులీవకవుతున్నాయి? ఎవరు లీక్ చేస్తున్నారు. అనే విషయాన్ని చాలా బాగా చూపించావు దానివల్ల విద్యార్థులు , నిరుద్యోగులు ఎలాంటి కష్టాలకు గురవుతున్నారు అనే విషయాన్ని చాలా బాగా చూపించావని ప్రశంసించారని అన్నారు. మళ్లీ ఈచిత్రాన్ని వచ్చేనెల్లో విడుదల చేస్తున్నట్టు తెలిపారు. సహకరిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు ధన్యవాదాలు అని నారాయణమూర్తి పేర్కొన్నారు.



## రవితేజ,గోపీచంద్ మలినేని కొత్తచిత్రం





రవితేజ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని సక్సెస్‌ఫుల్ కాంబినేషన్.. వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ విజయాలను పూర్తిచేశారు. ఇపుడు బ్లాక్‌బస్టర్ కాంబో నాలుగోసారి చేతులు కలిపింది. ఈ ప్రాజెక్టును టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తోంది.. తాజాగా ఆర్‌టి4జిఎం సినిమా అధికారికంగా అనౌన్స్ చేశారు. గోపీచంద్‌మలినేని గత బ్లాక్‌బస్టర్ మూవీస్ క్రాక్, వీరసింహారెడ్డి లానే వాస్తవ సంఘటనల ఆధారంగా యూనిక్ అండ్ పవర్‌ఫుల్ కథను రాశారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో భయానక స్థితిలో ఉన్న ఒగ్రామం, కాలిపోతున్న ఇల్లు, డేంజర్ బోర్డు కన్పిస్తున్నాయి.. టెర్రిఫిక్‌గా ఉన్న ఈ పోస్టర్ క్యూరియాసిటీని పెంచుతోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించనున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు.

## విజయభాస్కర్ కమ్‌బ్యాక్ మూవీ 'జిలేబి'

ప్రముఖ దర్శకుడు కె.విజయభాస్కర్ చాలా విరామం తర్వాత చేస్తున్న చిత్రం జిలేబి.. ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు రామకృష్ణ ఎస్ఆర్కే ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అంజు అశ్రాని ఈచిత్రా న్ని





సమర్పిస్తున్నారు.. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో శివాని రాజశేఖర్ హీరో యిన్‌గా నటిస్తోంది. నటకిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో కన్పించ నున్నారు. ఇప్పటికే విడు దలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. జిలేబి హిలేరియస్ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ అని టీజర్ భరోసా ఇచ్చింది. తాజాగా మేకర్స్ ఈసినిమా రిలజ్ డేట్‌ను అనౌన్స్‌చేశారు.. ఈనెల 21న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రిలీజ్ డేట్ పోస్టర్‌లో శ్రీకమల్, శివాని దేన్నో చాటుగా చూడటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సాంగ్

నవీన్ పోలిశెట్టి, అనుష్కశెట్టి కాంబినేషన్‌లో రూపొందు తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యూనిట్ బిజీగా ఉంది.. తాజాగా ఈచిత్రం నుంచి లేడీ లక్ అంటూ సాగే వీడియో పాటను రిలీజ్ చేశారు. లేడీ లక్ అంటూ సాగే పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. కార్తిక్ ఆలపించారు.. థమన్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది.. హీరో, హీరోయిన్ల లుక్ ఆకట్టుకునేలా ఉన్నాయి.. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, పాటల కు మంచి స్పందన వచ్చింది.. స్టార్ హీరో ధనుష్ పాడిన పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది, అన్విత రవళి శెట్టి పాత్రలో అనుష్కశెట్టి, స్టాండప్ కమెడియన్ సిద్ధు పోలిశెట్టి పాత్రలో నవీన్ పోలిశెట్టి నటిస్తున్నారు.



## 'బ్లడ్ అండ్ చాక్లెట్' గీతాలు

లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ ఎస్‌పిక్చర్స్ పతాకంపై రూపొందిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్ మాల్ వంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అదే పంథాలో దర్శకుడు శంకర్ ప్రొడక్షన్‌లో మొదటసారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు. షాపింగ్ మాల్, ఏకవీర వంటి సెన్సిబుల్ చిత్రాలను రూపొందించి, జాతీయ అవార్డు కూడ సొం తం చేసుకున్న వసంతబాలన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. అర్జున్ దాస్ హీరోగా, దుశా రా విజయన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రం ఆడియోను దర్శకుడు శంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందించారు.. దర్శకుడు శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చూడగానే చాలా బాగా నచ్చిందన్నారు. మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21న విడుదల కానుందని తెలిపారు. తెలుగులో ఎస్ఆర్‌డిఎస్ సంస్థ ఈచిత్రాన్ని విడుదల చేయనుంది.. వనితా విజయ్‌కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి తదితరులు నటించారు.



## 'స్లమ్ డాగ్ హజ్బెండ్' ప్రీరిలీజ్ వేడుక

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'. చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా మూవీ రిలీజ్ డేట్‌ను జూలై 12 పోస్టర్‌ను హీరో సత్యదేవ్ విడుదల చేశారు. సత్యదేవ్ మాట్లాడుతూ, ఈచిత్రం కాన్సెప్ట్ ముందే




తెలుసని,జ్యోతిలక్ష్మి టైంలోనే విన్నానని అన్నారు. కానీ ఇంత ఎంటుర్‌టైనర్‌గా ఉంటుం దని అనుకోలేదన్నారు. ట్రైలర్ బాగుందన్నారు. ఈసినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటు న్నానని అన్నారు. నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ, మొదటి నుంచి ఈసినిమాకు ఇదే టైటిల్ అనుకున్నామని, ఈ టైటిల్ చూసి నేను స్క్రిప్టును విన్నానని అన్నారు. ఇది వినోదాత్మకంగా ఉంటుందన్నారు. కొత్త పాయింట్ ఆకట్టుకుంటుందన్నారు. సంజయ్ ఓ డాగ్ లవర్ అని, ఈసినిమా ఆయనకు రాసిపెట్టి ఉందన్నారు. కార్యక్రమంలో సంజయ్‌రావు, బ్రహ్మాజీ, దర్శకుడు శ్రీధర్, ప్రణవి మానుకొండ, కోప్రొడ్యూసర్ నిహార్ దేవెళ్ల, మైక్ టివి సిఇఒ చక్రధర్ మాట్లాడారు.

# ఉత్తరకొరియాలో ఆహార కొరత..

## మరోవైపు రూ.5 లక్షల మద్యంతో కిమ్ విందు!



**ప్యాంగాంగ్, జులై 10:** ఉత్తరకొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా, ఈ దేశ నియంత కిమ్ జోంగ్ ఉన్ విలాసాలు ఏ మాత్రం తగ్గడంలేదు. ఉత్తరకొరియా నియంత విలాసవం తమైన జీవితం గడుపుతున్నట్లు యుకే రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు. అతడు అత్యధికం గా 7వేల డాలర్ల విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని తాగుతాడని పేర్కొన్నారు. అతడికి అవసరమైన విలాసవంతమైన మద్యం బ్రాండ్ల దిగుమతికే యేటా 30మిలియన్ డాలర్లు వెచ్చిస్తారని పేర్కొ న్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్ల క్రితం చైనా జన రల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ బహిర్గతం చేసి నట్లు వెల్లడించారు. ఇక కిమ్‌కు ఇష్టమైన బ్రెజిలి యన్ కాఫీ కోసం యేటా 9.6లక్షల డాలర్లను యేటా వెచ్చిస్తున్నారు. అతడు తాగే సిగరెట్లు ప్రత్యేకమైన బంగారపు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. ఇంతేకాకుండా కిమ్ మద్యంతోపాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారు చేసే పర్మాహామ్, స్విస్ చీజ్‌ను ఉత్తరకొరియా దిగుమతి చేసుకొంటోంది. ఈ విషయాన్ని ఒకప్పటి కిమ్ వంటవాడు వెల్లడించాడు. గతంలో కూడా కిమ్, అతడి తండ్రి కలిసి కొబె స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో ఆహారం తీసుకొనేవాడని అతడి వద్ద పనిచేసిన వారు వెల్లడించారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ఇటలీ నుంచి ప్రత్యేకంగా ఓ చెఫ్‌ను రప్పించారు. 2014లో కిమ్ లైంగిక సామర్థ్యం పెరిగేందుకు ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని తెలిసింది. గతంలో కిమ్ 136 కిలోల బరువు దాటిపోయిన విషయం విదితమే. అప్పట్లో దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థ పరిశోధనల్లో కిమ్ ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై సమర్పిం చిన నివేదికలో వెల్లడించింది. అమెరికా నుంచి మార్ల్‌బోరో సిగరెట్లు, నిద్రలేమికి చికిత్స చేసే జల్పిడెమ్ వంటి వాటిని దిగుమతి చేసుకొనేవారు. కరోనా అనంతరం ఉత్తరకొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొన్నట్లు అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్న విషయం విదితమే. పొరుగు దేశమైన చైనా నుంచి ఎరువులు, ఆహా రోత్పత్తికి అవసరమైన పరికరాలతోపాటు ధాన్యాల దిగుమతి కూడా నిలిపేసింది. దీంతో 2.6 కోట్ల జనాభా ఉన్న ఉత్తర కొరియాలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలయింది.

# ప్రియురాలికి రూ.900 కోట్ల ఆస్తి రాసిచ్చిన ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోని



**రోమ్, జులై 10:** ఇటలీని సుదీర్ఘకాలం పాలించి తిరుగులేని నేతగా గుర్తింపు పొందిన మాజీ ప్రధా నమంత్రి సిల్వియో బెర్లుస్కోని ఇటీవల కన్ను మూశారు. అయితే వేల కోట్లకు అధిపతి అయిన సిల్వియో ఆస్తి పంపకాలకు సంబంధించి వీలు నామాను ఇటీవల మీడియా సమక్షంలో వార సులకు చదివి వినిపించారు. ఇందులో ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. సిల్వియో తన 33 యేళ్ల ప్రేయసి కోసం ఏకంగా రూ.900 కోట్లను రాసిచ్చారు. 33 యేళ్ల మార్టా ఫాసినా అనే మహిళతో సిల్వియో బోర్లుస్కోని (86) ప్రేమాయణం నడిపారు. 2020 మార్చిలో వీరి బంధం మొదలైంది. ఇద్దరి మధ్య వయసులో దాదాపు 53 యేళ్ల వ్యత్యాసం ఉంది. ఫాసినాను సిల్వియో చట్ట ప్రకారం వివాహం చేసుకోనప్ప టికీ, ఆమెను భార్యగా చెప్పేవారు. అందుకే తన వీలునామాలో ఆమె కోసం 100 మిలియన్ యూరోల అంటే దాదాపు రూ.905 కోట్లు ఆస్తిని రాసిచ్చారు. ఫాసినా కూడా రాజకీయ నాయకు రాలే. ఇటలీ పార్లమెంట్ దిగువ ఛాంబర్‌లో 2018 నుంచి సభ్యురాలిగా కొనసాగుతున్నారు. సిల్వియో స్థాపించిన ఫోర్జా ఇటాలియా పార్టీ లోనే ఆమె సభ్యురాలిగా ఉన్నారు. మీడియా టైకూన్, వ్యాపారవేత్త, రాజకీయ నేతగా పేరొందిన సిల్వియో సామ్రాజ్యం విలువ దాదాపు 6 బిలియన్ యూరోలకు పైనే. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.54వేల కోట్లకుపైమాటే. చట్టపరంగా ఆయనకు ఇద్దరు వివాహం చేసు కోగా, మరో ఇద్దరితో డేటింగ్ చేశారు. సిల్వియోకు మొత్తం ఐదురుగు సంతానం. ప్రస్తుతం ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని తన పెద్ద కుమార్తె మారినా, పెద్ద కుమారుడు పీర్ సిల్వియో చూసు కుంటున్నారు. వ్యాపారంలో ఎగ్జిక్యూటివ్ పదవుల్లో ఉన్న వీరికి, ఫిన్‌వెస్ట్ ఫ్యామిలీ హోల్డింగ్‌లో 53శాతం వాటాలున్నాయి. సిల్వియో వీలునా మాను ఇటీవల తన ఐదుగురు పిల్లలు, ఇతర సాక్షుల సమక్షంలో చదవి వినిపించారు. ఆస్తుల్లో చాలా వరకు పిల్లలకే పంచిన సిల్వియో మాజీ ప్రధాని, 100 మిలియన్ యూరోలను తన సోదరుడు పాలోకు రాసిచ్చారు. తన ఫోర్జా ఇటాలియా పార్టీ తరపున మాజీ సెనెటర్‌గా ప్రాతినిధ్యం వహించిన తన అప్పుడు మార్సెల్లో డెల్ఉట్రికి మరో 30 యూరోలు రాసిచ్చారు. కొన్నేళ్లుగా లుకేమియాతో బాధపడు తున్న 86యేళ్ల సిల్వియో జూన్ 12న ఆసు పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇటలీకి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వ ర్తించిన ఆయన, దేశాన్ని సుదీర్ఘకాలం పాలిం చిన నేతగా గుర్తింపు పొందారు. స్థానికంగా తిరు గులేని మీడియా అధినేతగా ఎదిగిన ఆయన, ప్రస్తుతం దేశంలో మూడోసంపన్న వ్యక్తిగా ఉన్నారు. ఆయన జీవితం అనేక వివాదాస్పద అంశాలతో ముడిపడి ఉంది. విలాసాలతో పాటు అనేక లైంగిక ఆరోపణలు, అవినీతి కేసులు ఎదు ర్కొన్నారు.

# అసెంబ్లీకి కత్తితో వచ్చిన మహిళ..

## కర్ణాటకలో కలకలం



**బెంగళూరు, జులై 10:** కర్ణాటక అసెంబ్లీలో ఇటీవల ఓ సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న ఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకుంది. విధాన సౌధలోని ఓ మహిళ కత్తితో ప్రవేశించేందుకు ప్రయత్నించింది. భద్రతా సిబ్బంది ఆమెను గుర్తించి వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విధాన సౌధ వద్ద ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఓ మహిళను తనిఖీ చేస్తుండగా, ఆమె వద్ద కత్తి లభించడం కలకలం రేపింది. తూర్పు ద్వారం గుండా ఆ మహిళ లోపలికి వస్తుండగా, అక్కడున్న సిబ్బంది ఆమెను తనిఖీ చేశారు. ఆమె బ్యాగ్‌ను స్కానింగ్ మెషిన్‌లోకి పంపగా అందులో ప్రమాదకర వస్తువులు ఉన్నట్లు సిగ్నల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే బ్యాగ్‌ను తనిఖీ చేయగా, కత్తి బయటపడింది. దీంతో పోలీసులు ఆ కత్తిని స్వాధీనం చేసుకుని సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. అయితే ఆమె ఎవరనే వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా ఆమె అసెంబ్లీ ప్రాంగణంలోనే ఉన్న ఓ విభాగంలో పని చేసే సిబ్బంది అని పేర్కొన్నాయి. ఘటన నేపథ్యంలో విధానసౌధ స్పీకర్ అసెంబ్లీ పరిసరాలను పరిశీలిస్తున్నారు. గతవారం బడ్జెట్ సమావేశాల సమయంలో ఓ వ్యక్తి దర్జాగా సభలో ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్న విషయం విదితమే. జెడిఎస్‌కు చెందిన ఎమ్మెల్యే కరియమ్మ కూర్చోవాల్సిన స్థానంలో గుర్తుతెలియని వ్యక్తి కూర్చున్నట్లు అదే పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో మార్షల్స్ అతడిని బయటకు తీసుకెళ్లారు. సదరు వ్యక్తిని 70యేళ్ల తిప్పే రుద్రప్పగా గుర్తించారు. విజిటర్స్ పాస్ సంపాదించిన రుద్రప్ప, తాను ఎమ్మెల్యేనని చెప్పి లోపలకు ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే అనుకుని మార్షల్స్ కూడా అడ్డుచెప్పకపోవడంతో సభలోకి సులువుగా ప్రవేశించి ఎమ్మెల్యే స్థానంలో కూర్చున్నాడని వివరించారు. రుద్రప్పపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్న కాంగ్రెస్

## గోద్రా ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



**గోద్రా, జులై 10:** 'మొహబ్బత్ కి దుకాణ్' నినాదంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ దానికి భిన్నంగా ప్రజల మనసులను ద్వేషపూరితం చేస్తున్నాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సోమవారం విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ ఆ పార్టీ ఇతర నాయకులు ద్వేషం చిమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పంచమహల్ జిల్లాలోని గోద్రా పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష పార్టీలపై దుమ్మెత్తిపోశారు. ఆయా పార్టీలన్నీ కుటుంబ పార్టీలయ్యాయని, అంతేతప్ప ప్రజల బాగోగులు, సంక్షేమం వాటికి పట్టవని జెపి నడ్డా అన్నారు. ప్రపంచ వేదికపై ప్రధాని మోడీ ప్రశంసలు అందుకుంటే కాం గ్రెస్ పరివారం దాన్ని జీర్ణించుకోలేకపోయింది. పైగా దేశ ప్రధానిని వ్యతిరేకిస్తుండడంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు దేశాన్ని కూడా వ్యతిరేకించడం మొదలుపెట్టారని ఆయన అన్నారు. మన దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ తన బ్రిటన్ పర్యటనలో చెప్పుకొచ్చారు. అయితే ఆయన ఒక విషయం మరిచిపోయినట్టున్నారు. 1975లో దేశంలో అత్యయిక పరిస్థితి అమలుచేసింది స్వయానా నాన్నమ్మ అని (అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ), ఆ కాలంలో దాదాపు లక్షా 50మందిని జైలుకు పంపిన విషయం మరిచిపోయిన రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యం గురించి చిలుక పలుకులు పలుకుతున్నారని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తీవ్రంగా విమర్శించారు. అంతే కాకుండా కాంగ్రెస్ నాయకులు నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీని రకరకాలుగా చులకనచేస్తూ అపకీర్తిపాలు చేస్తున్నారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు ప్రధాని సేవలందిస్తుంటూ కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారు. ఈర్ష్య పడుతున్నారు. ఒకవైపు మోడీపై ద్వేషం వెల్లగక్కుతూనే మరోవైపు మొహబ్బత్ కీ దుకాణ్ అంటూ ప్రేమానురాగాలు ఎలా కురిపిస్తారో తనకు ఆశ్చర్యం కలుగుతుందని జెపి నడ్డా అన్నారు. ఓవైపు ప్రధాని దేశానికి సేవ చేయడంలో తలమునకలవుతుంటే.. విపక్ష పార్టీలన్నీ తమ తమ కుటుంబాలను కాపాడుకోవడంతో ఎంతో బిజీగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. రకరకాల పార్టీలన్నీ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, బిఆర్ఎస్, ఎన్‌సిపి, నేషనల్ కాన ఫ్రెన్స్, పిడిపి, చౌతాలా, బాదల్ పార్టీలన్నీ వారి స్వార్థం చూసుకుంటున్నాయే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని, ఆయా పార్టీలకు విరుద్ధంగా మోడీ దేశం కోసం అహరహరం శ్రమిస్తున్నారని జెపి నడ్డా అన్నారు.



# ఎఐ సరికొత్త ప్రయోగం

## వార్తలు చదువుతున్న కృత్రిమ యాంకర్!

**భువనేశ్వర్, జులై10:** కృత్రిమ మేధస్సు రోజు రోజుకూ చాలా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఒడిశాలో ఈ టెక్నాలజీని ఉపయోగించి వార్తలు చదివించే కృత్రిమ యాంకర్‌ను తయారుచేశారు. ఒడిశాలోని ఓటివి అనే వార్తా ఛానెల్ లిసా అనే కృత్రిమ మహిళా యాంకర్‌ను సిద్ధం చేశారు. ఈ మేరకు లిసా ఆవిష్కరణ కార్యక్రమం భువనేశ్వర్‌లో జరిగింది. టివి జర్నలిజంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎఐ న్యూస్ యాంకర్‌ను పరిచయం చేశామని ఎండి జిగి మంగత్ పండా తెలిపారు. రాష్ట్రంలో ఇదే తొలి సారి కావడం గమనార్హం. ఈ యాంకర్ చాలా రకాల భాషలు మాట్లాడగలదని, ప్రస్తుతం ఇంగ్లీష్, ఒడియాలో వార్తలు చదువుతోందని వార్తా సంస్థ ఎండి లితిషా మంగత్ పండా తెలిపారు. ఒడియాలో లిసాకు శిక్షణ ఇవ్వడం చాలా కష్టమైన పని. అయినప్పటికీ మేం సాధించాం. మనుషులు మాట్లాడేంత స్పష్టంగా ఉచ్చారణ లేకపోయినా గూగుల్ అసిస్టెంట్ కంటే మెరుగ్గానే ఉంటుంది. త్వరలోనే ఇతరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా తయారుచేస్తాం అని ఆమె పేర్కొన్నారు. ఓటివి భువనేశ్వర్‌కు చెందిన వార్తా సంస్థ. ఇది 1997లో భువనేశ్వర్, కటక్ ప్రారంభమైంది. ఆ తర్వాత నెమ్మదిగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలకు విస్తరించింది. దీనిని జిగి మంగత్ పండా ప్రారంభించారు. ఓటివి రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రైవేట్ ఎలక్ట్రానిక్ మీడియా. ఇది 2006లో కేబుల్ నుంచి శాటిలైట్ ఛానెల్‌గా మారింది.

# చైనాలో పిల్లలస్కూల్‌లో కత్తిపోట్లు..ఆరుగురు మృతి

**చైనా, జులై 10:** చైనాలోని ఆగ్నేయ గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులు మరణించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఈ దాడికి పాల్పడిన 25యేళ్ల వ్యక్తిని అరెస్టు చేశారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులు, ఓ టీచర్, ఇద్దరు పేరెంట్స్ ఉన్నట్లు స్థానిక ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడి సోమవారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 7.40 సమయంలో చోటు చేసుకొంది. దాడి జరిగిన 20 నిమిషాల్లోనే




నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన దాడి అని పోలీసులు వెల్లడించారు. చైనాలో ఇటువంటి దాడులు చాలా తక్కువగా చోటు చేసుకొంటాయి. కానీ ఇటీవల కాలంలో కత్తిపోటు ఘటనలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. వీటిల్లో పాఠశాలల వద్ద జరిగే దాడులు కూడా అధికంగానే ఉంటున్నాయి. గతేడాది ఆగస్టులో కూడా జియాగ్సీ ప్రావిన్స్‌లోని ఓ కిండర్‌గార్టెన్‌లో కత్తిపోట్ల ఘటన చోటు చేసుకొంది. దీనిలో ముగ్గురు మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఇక ఏప్రిల్ 2021లో గువాగ్సీ ఝువాంగ్ అటానమస్ ప్రాంతంలో చోటు చేసుకున్న కత్తిపోట్ల ఘటనలో ఇద్దరు చనిపోగా, 16 మంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి దాడుల సమయంలో విద్యార్థులు ఎలా తప్పించుకోవాలనే అంశంపై పాఠశాలల్లో శిక్షణ ఇవ్వడం కూడా మొదలుపెట్టారు. చైనా ప్రభుత్వం 2010 నుంచే పాఠశాలల వద్ద భద్రతను పెంచినా ఇటువంటి ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. విద్యార్థులు, టీచ్ల భద్రతను పెంచాలని అదే యేడాది పబ్లిక్ సెక్యూరిటీ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీచేసింది.

# ఢిల్లీ ఆర్డినెన్స్: కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జులై10:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేజ్రీవాల్ సర్కార్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా రాజకీయంగా తీవ్ర పోరాటం చేసిన ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చివరకు సుప్రీంకోర్టు తలుపుతట్టారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. దీనిపై వైఖరి ఏంటో తెలపాలని అందులో ప్రశ్నించింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంఈ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. ఢిల్లీలో ప్రభుత్వ అధికారులు బదలీలు, నియామకాల విషయంలో తమ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాగేసుకుందని, ఢిల్లీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఎన్నికైన ప్రభుత్వం నుంచి విచక్షణ అధికారాల విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి మధ్య వివాదం సాగుతోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని ప్రభుత్వ అధికారుల మీద అధికారాల నియంత్రణ విషయంలో కేంద్ర ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ



చేపట్టిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో తమ వైఖరిని తెలపాలని కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేశారు. దీనితోపాటు ఈ పిటిషన్‌ను సవరించి లెఫ్టినెంట్ గవర్నర్‌ను ప్రతివాదిగా చేర్చాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఈ ఢిల్లీ ఆర్డినెన్స్ అంశంలో తదుపరి విచారణను సుప్రీంకోర్టు జులై 17కు వాయిదా వేసింది. ఢిల్లీలోని ప్రభుత్వ అధికారులు, ఐఎఎస్‌ల ట్రాన్స్‌ఫర్లు, నియామకాలపై స్థానికంగా ఎన్నికైన ఆమ్ ఆద్మీపార్టీకే అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు గతంలో ఢిల్లీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా మే19వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. దీని ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కమిటీని నియమించింది. ఈ కమిటీలో తుదినిర్ణయం లెఫ్టినెంట్ గవర్నర్‌కు లోబడే ఉంటుందని ఆర్డినెన్ తెచ్చింది. అయితే అప్పటి నుంచి ఆ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తున్న కేజ్రీవాల్ సర్కార్ భారీ ఉద్యమం చేపట్టింది.

# మరోసారి భగ్గుమన్న అమెరికా-చైనా విభేదాలు



**న్యూఢిల్లీ, జులై 10:** అమెరికా-చైనా మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి వీరి గొడవకు ఢిల్లీ కేంద్రంగా నిలిచింది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గంలో మానవహక్కుల విభాగం ఉన్నతాధికారి ఉజ్రా జియో, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయ్యారు. వీరి భేటీకి ఢిల్లీ వేదికైంది. దీంతో అమెరికా తీరుపై చైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెట్ సంబంధిత అంశాల పేరిట అమెరికా తమ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలని చైనా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని చైనా దౌత్యకార్యాలయ ప్రతినిధి వాంగ్ షియావ్‌జియాన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'షిజాంగ్ టిబెట్ చైనీస్ పేరు) మా దేశంలో అంతర్భాగమన్న దాని నిబద్ధతకు కట్టుబడి ఉండేందుకు అమెరికా గట్టి చర్యలు తీసుకోవాలి. షిజాంగ్ పేరిట చైనా అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడం ఆపాలి. దలలామా బృందం చేపట్టే చైనా వ్యతిరేక కార్యకలాపాలకు ఎటువంటి మద్దతు ఇవ్వకూడదు' అని పేర్కొన్నారు. షిజాంగ్ వ్యవహారాలు పూర్తిగా చైనా అంతర్గతమైనవి. వీటిల్లో బాహ్యశక్తుల జోక్యానికి ఎటువంటి అర్హత లేదు. టిబెట్ స్వాతంత్ర్యం కోరుకొనే శక్తులు, విదేశీ దౌత్యవేత్తల మధ్య ఎటువంటి సంబంధాలనైనా చైనా బలంగా వ్యతిరేకిస్తుంది' అని చైనా ప్రతినిధి తేల్చిచెప్పారు. అంతేకాకుండా అమెరికా ఉన్నతాధికారిని ఉజ్రా జియాకు అక్కడి ప్రభుత్వం టిబెట్ వ్యవహారాల సమన్వయకర్త హోదా ఇవ్వడంకూడా పూర్తిగా నేరపూరితమని పేర్కొన్నారు. చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి, టిబెట్‌లో అభివృద్ధి, స్థిరత్వాన్ని తక్కువచేసి చూపడానికి తీసుకొన్న చర్యగా అభివర్ణించారు. టిబెట్ ప్రవాస ప్రభుత్వాన్ని పూర్తిగా వేర్పాటువాద రాజకీయ సంఘంగా చైనా ప్రతినిధి పేర్కొన్నారు. అదిచైనా చట్టాలకు వ్యతిరేకమన్నారు. దానికి ప్రపంచంలో ఏ దేశం గుర్తింపు లభించలేదని తెలిపారు. అమెరికా మానవహక్కుల విభాగం ఉన్నతధికారి ఉజ్రా జియా తన భారత పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని దలైలామాతో భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ప్రవాస టిబెట్ ప్రభుత్వం కోసం పనిచేసే సెంట్రల్ టిబెటియన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఉజ్రా జియో జులై 8 నుంచి 14వతేదీవరకు భారత్, బంగ్లాదేశ్‌లో పర్యటించనున్నారు. ఈపర్యటనలో భాగంగా ఆమె భారత్‌లోని ఉన్నతాధికారులను కూడా కలవపనున్నారు. ఈ పర్యటనలో ఆమెవెంట అమెరికా విదేశాంగ సహాయమంత్రి డొనాల్డ్‌లూ ఉన్నారు.

# మోడీ ఫ్రాన్స్ పర్యటనలో కీలక ఆయుధ కొనుగోళ్లు

## పర్యటనకు ముందే మంత్రి వర్గ విస్తరణకు అవకాశం

**న్యూఢిల్లీ, జులై10:** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం జులై 14 సందర్భంగా ప్రత్యేక అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పారిస్ వెళుతున్నారు. ప్రధాన మోడీ పర్యటన నేపథ్యంలో భారత్, ఫ్రాన్స్ దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తరించనుంది. ఇప్పటికే ఫ్రాన్స్ నుంచి శత్రుభీకర రాఫెల్ యుద్ధ విమానాలను అందుకున్న భారత్, మోడీ పర్యటనను మరిన్ని ఆయుధ కొనుగోళ్లకు అవకాశంగా మలుచుకోనుంది. మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా 26 రాఫెల్ యుద్ధ విమానాలు, 3 స్కార్పియన్ క్లాస్ జలాంతర్గాముల కొనుగోలుకు మేక్రాన్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ముందు భారత నేవీ పలు ప్రతిపాదనలు ఉంచింది. ఫ్రాన్స్‌తో ఒప్పందం కుదిరితే 22 సింగిల్ సీటర్ రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలతో పాటు 4 ట్రైనర్ ఎయిర్ క్రాఫ్టులు కూడా భారత్‌కు అందచేస్తారు. హిందూ మహాసముద్రంలో అరేబియా సము ద్రంలో భద్రతా సవాళ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో భారత నేవీ ఆయుధాల కొరతను ఎదుర్కొంటోంది. రాఫెల్ యుద్ధ విమానాలు, స్కార్పియన్ సబ్‌మెరైన్లు అత్యవసరంగా కావాలని నేవీ కోరుకుంటోంది.



ఒకవేళ ఫ్రాన్స్ గనుక రాఫెల్ మెరైన్ ఎయిర్ క్రాఫ్టలను అందిస్తే, ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకల నుంచి కార్యకలాపాలు సాగించనున్నాయి. ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటనకు ముందు కేంద్ర మంతివర్గ విసర్ణ ఉండవచ్చునని జోరుగా వార్తలు వస్తున్నాయి. జులై 14 నుంచి 16 మధ్య మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. అంతకంటే ముందే బుధవారం మంత్రవర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే ప్రచారం సాగుతోంది. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే లోపు మాత్రం విస్తరణ ఉండవచ్చునని భావిస్తున్నారు. ప్రధాని మొదటి టర్మ్ మూడుసార్లు తన మంత్రివర్గాన్ని విస్తరించారు. ప్రస్తుత రెండో టర్మ్ ఇప్పటికే రెండుసార్లు మార్పులు చేర్పులు చేయగా, ఇది మూడోసారి అవుతుంది. ఈసారి ఏకంగా 20 మంది కొత్తవారికి కేబినెట్లో చోటు దక్కవచ్చునని భావిస్తున్నారు. త్వరలో పలు రాష్ట్రాల్లో కీలక అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత వచ్చే యేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏ వర్గాల్లోను అసంతృప్తి లేకుండా ఈసారి కేబినెట్ విస్తరణ ఉంటుందని అంటున్నారు.

# ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరిరంగన్‌కు గుండెపోటు

**న్యూఢిల్లీ, జులై10:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మాజీ చైర్మన్ డా.కృష్ణస్వామి కస్తూరి రంగన్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం శ్రీలంక పర్యటనలో ఉన్న 83యేళ్ల కస్తూర రంగన్‌కు గుండెపోటు రాగా మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం. కస్తూరిరంగన్ గతంలో జెఎన్‌యు ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2003, 09 మధ్య రాజ్యసభ సభ్యుడిగాను ఉన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం రద్దయిన ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ము సాయిదా కమిటీకి కస్తూరి రంగన్ అధ్య క్షుడిగా ఉన్నారు. కస్తూర రంగన్‌కు గుండె పోటు రావ డంపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. త్వరగా కోలుకో వాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.



# 'శివసేన'పేరును మా తాతగారు సూచించారు

## శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే



**ముంబయి, జులై10:** మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే విదర్భ పర్యటనలో రెండో రోజు అత్యంత భావోద్వేగంతో మాట్లాడారు. శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్ థాకరే సూచించారని, ఆ పేరును ఎన్నికల కమిషన్ ఇతరులకు ఇవ్వకూడదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చునన్నారు. తాను ముఖ్యమంత్రి పదవిని పొందాలని ఎన్న డూ కోరుకోలేదని, అయితే శివసేన పార్టీకి ఆ పదవి లభించాలని కోరుకు న్నానని చెప్పారు. తన తండ్రి బాలాసాహెబ్ థాకరేకు తాను ఇచ్చిన హామీకి అనుగుణంగానే శివసేనకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకున్నానని చెప్పారు. విదర్భలో పర్యటిస్తున్న థాకరే సోమవారం అమరావతి సభలో మాట్లాడారు. పార్టీలను చీల్చడం కొత్త విషయం కాదని, ఇప్పుడు మాత్రం ఏకంగా వాటిని దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. శివసేన పార్టీ పేరును ఏక్‌నాథ్ షిండే వర్గానికి కట్టబెడుతూ ఇసి తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, శివసేన పార్టీ పేరును తన తాతగారు కేశవ్‌థాకరే సూచించారని, ఆ పేరును ఇతరులకు ఇచ్చే అధికారం ఇసి లేదని అన్నారు. ఎన్నికల గుర్తుపై ఇసి నిర్ణయం తీసుకోవచ్చున్నారు. శివసేన పేరు, ఎన్నికల గుర్తు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని వర్గానికి చెందుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఉద్ధవ్ థాకరే వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సుప్రీంకోర్టు దీనిని సోమవారం విచారణకు స్వీకరించింది. ఈ నెల 31న విచారణ జరుపుతామని తెలిపింది. శివసేన మాదిరిగానే ఎన్సీపి కూడా చీలిపోయిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపిని ఆయన సమీప బంధువు అజిత్ పవార్ చీల్చి, తన వర్గంలోని ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి, శివసేన కూటమి ప్రభుత్వంలో చేరారు. శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అజిత్ పవార్ వర్గాన్ని ప్రభుత్వంలో చేర్చుకున్నారని కొందరు విమర్శిస్తున్నారు. దీనిపై ఉద్ధవ్ స్పందిస్తూ 2019లో శాసనసభ ఎన్నికల్లో గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని రెండున్నరేళ్ల చొప్పున బిజెపి, శివసేన పంచుకోవాలని నిర్ణయం జరిగిందని, ఈ మేరకు అమిత్ షా హామీ ఇచ్చారని చెప్పారు. ఎన్నికల అనంతరం బిజెపి ఈ హామీని నిలబెట్టుకుని ఉంటే, ఇప్పుడు ఇతర పార్టీల తివాచీలను మోయవలసిన అవసరం వచ్చేది కాదన్నారు. కొత్త తలనొప్పులను బిజెపి ఎలా నిభాయించగలదో చూస్తానన్నారు.

## ఇలా తయారవుతావను కోలేదు పవన్: మాజీ మంత్రి పేర్నినాని

### వలంటరీ వ్యవస్థఅంటే పవన్ కల్యాణ్‌కు భయం పట్టుకుంది



**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ ఎవ్వరి ఆనందం కోసమో తన స్దాయి దిగజార్చుకుంటున్నారని ఏపీ మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ కీలక స్పోక్స్ మ్యాన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. పవన్ ఇలా తయారవుతావను కోలేదన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్‌కు రోజు,రోజుకు రాజకీయ పరిస్దితులు చూస్తుంటే అసహనం పట్టుకుందన్నారు. పవన్, చంద్రబాబు ఎంత విష్ప్రచారం చేస్తున్నా ప్రజలు జగన్‌ను పట్లే నిలిచి ఉండటాన్ని తట్టుకోలేని స్దితిలో ఉన్నారన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్ద అంటే చంద్రబాబు పవన్ కల్యాణ్ గజ,గజ వణికిపోతున్నారన్నారు. అందుకే వాలంటీర్లుకు వ్యతిరేకంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేసారన్నారు. ఒంటరి మహిళను రెడ్‌లైట్ ఏరియాకు అమ్మేస్తున్నారన్నారని పవన్ కల్యాణ్ మాట్లాడొచ్చు అని పేరి ్న నాని ప్రశ్నించారు. చంద్రబాబు జపం చేయడం తప్ప పవన్ కల్యాణ్‌కు మరో పనిలేదన్నారు. తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్ల వ్యవస్దను రద్దు చేసి జన ్మభూమి కమిటీలను ఏర్పాటు చేస్తామని దమ్ముంటే మీ మేనిఫెస్టోలో పెట్టాలని టీడీపీ, జనసేనలకు ఆయన సవాల్ విసిరారు. సీఎం జగన్ ప్రజల గుండెల్లో సుస్దిరమైన స్దానాన్ని సంపాదించుకున్నారన్నారు. మేం ఏం మాట్లాడినా జగన్‌గారిని ఏమీ చేయలేకపోతు న్నారని ఇలాంటి చవక బారు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు పవన్ కల్యాణ్ నీచ వ్యక్తిత్వాన్ని గమనిస్తున్నారని ఆరోపించారు. రా ష్ట్రంలో తమ పార్టీ అత్యధిక ప్రజాదరణతో తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. రాజకీయంగా చంద్రబాబు, పవన్‌లకు రాబోయే ఎన్నికలే చివరివన్నారు.

## అక్టోబర్‌లో నంది నాటకోత్సవాలు

### 5 విభాగాల్లో 73 నంది అవార్డులు: కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి



**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రంగస్దలానికి పూర్వవైభవం తీసుకుని వచ్చే దిశలో అక్టోబరులో రాష్ట్రంలో నంది నాటకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఐఅండ్‌పీఆర్ కమీషనర్, చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్ద ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్టీసీ సభా ప్రాంగణంలో నందిగామ నాటకోత్సవాలు, నిర్వహణ అంశంపై పలువురు నాటక రంగ ప్రముఖులతో తుమ్మా విజయకుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. వారి అభిప్రాయాలను సూచనలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు నాటక రంగం దేదీప్యమానంగా వెలగాలని రంగస్దలానికి పునర్ వైభవం తీసుకురావాలన్న సత్ సంకల్పంతో సీఎం జగన్ ఆదేశాలను అనుగుణంగా ఉత్సవాల నిర్వహణ జరుగుతుందన్నారు. సామాజిక అంశాలను సృజిస్తూ, ప్రగతిశీల ఆలోచన కలిగించే నాటకాలు, నాటికలకు ప్రోత్సహంగా ఈ ఏడాది నంది నాటకోత్సవాలను సమర్దవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పద్య, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటికలు, పిల్లలు, కళాశాల, విశ్వవిద్యాలయాల రూపక ప్రదర్శనలు అనే అయిదు విభాగాల్లో అవార్డులు అం దజేయాలని నిర్ణయించామన్నారు. ఆప్పటికే ఇందుకు సంబంధించి ఈ నెల న నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. నంది నాటకోత్సవాల్లో పాల్గొనే వారు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు5వ తేది తుది గడువు అని చెప్పారు. ఏ కారణం చేతనైనా ఎంట్రీలను ఉపసంహరించుకోవాలంటే అందుకు 12వ తేది ఆగస్టు వరకు అవకాశం కల్పించామన్నారు. కళే శ్వాస, ధ్యాసగా బతికే ఎంతో మంది కళాకారులకు ఇదొక మంచి అవకాశమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018 నుంచి 2022 వరకు వివిధ నాటక సమాజాల నుండి ప్రదర్శించిన నాటకాలను ఈ ఏడాది నిర్వహించే నందిగామ నాటకోత్సవాలు ఎంట్రీలకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఎంట్రీలను స్వీకరించి ప్రాథమిక న్యాయ నిర్దేతల ద్వారా స్క్రూటిని చేసి తుది పోటీలకు 10 పద్యనాటకాలు, 6 సాంఘిక నాటకాలు, 12 సాంఘిక నాటికలు, 5 బాలలు నాటికలు, 5 కళాశాలు, విశ్వవిద్యాలయాలకు చెందిన యువత నాటికలను ఎంపిక చేస్తామన్నారు. 2017లో నంది నాటకోత్సవాలు జరిగాయన్నారు. ఇప్పుడు ప్రభుత్వం పట్టుబట్టి ఈ ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్ద జనరల్ మేనేజర్ నాటకోత్సవాలు ఆరు రోజులు జరుగుతాయని, 7వ రోజున నంది అవార్డులు ఇస్తామన్నారు. ప్రసిద్ద నాటక, చలనచిత్ర రచయిత బుర్రా సాయిమాధవ్, కళారాధన సమితి కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ నంద్యాల తదితరులు పాల్గొన్నారు.

## బురద రాజకీయం చేయొద్దు

### పవన్‌కు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం హితవు



**తిరుపతి టౌన్, జులై 10, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అమ్మవారి పేరుతో ఉన్న పవిత్రమైన వారాహి పేరు పెట్టుకున్న వాహనం నుండి వరాహాలు బురదలో పొర్లడం కంటే నీచ బురద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో పలువురి మహిళల అదృశ్యం వెనక మహిళ వాలంటీర్లు వున్నారని ఆరోపించడం దుర్మార్గం అన్నారు. అలాగే ఈ విషయం కేంద్ర నిఘా వర్గాల ద్వారా తెలిసిందని చెప్పడం అంటే రహస్య సమాచారం తనకు చేరవేస్తున్నట్లు బహిరంగంగా చెబుతున్న పవన్ కళ్యాణ్ పై అతనికి చేరవేస్తున్న నిఘా అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రధాని మోడీ అమిత్ షాను పత్రికా ముఖంగా కోరుతున్నట్లు తెలియజేసారు. ఈ చర్య క్రిమినల్ చర్య అవుతుందన్నారు. అలాగే దీనిపై పోలీసులు సుమోటోగా పవన్ కళ్యాణ్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాష్ట్ర డిజిపిని కోరారు. అట్లు చేయని ఎడల తామే కంప్లైంట్ ఇచ్చేకి కూడా వెనకాడమని దీని విషయమై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. మహిళ వాలంటీర్లు ప్రజల మన్నల్ని పొందుతున్నారు. వాలంటీర్ వ్యవస్థ ఇంటింటికి వెళ్లి ప్రజలు అవసరాలు, సంక్షేమ పథకాలు ప్రతి పౌరుడి ముంగిటికి చేరుస్తున్న అద్భుతమైన వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని కొనియాడారు. ఇలాంటి వ్యవస్థ భారత దేశంలోని ఏ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఇలాంటి వ్యవస్థ లేదని గుర్తు చేశారు. గుడ్ గవర్నన్స్ గుడ్ గవర్నన్స్ అని జబ్బలు చరుచుకుని బకాలు ఊదించుకున్న పవన్ కళ్యాణ్ అదృశ్య బాస్ అయిన చంద్రబాబు నాయుడుకి ఇలాంటి అద్భుతమైన వాలంటీర్ వ్యవస్థపై అపవాదులు ఆపాదించడం దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి పైన వారాహికి వరాహికి తేడా తెలియదని విమర్శించే అర్హత పవన్ కళ్యాణ్‌కి లేదని అన్నారు. పొరపాటున దీర్ఘం పలకనంత మాత్రాన్నే అంత పెద్ద ఎత్తున విమర్శించిన పవన్ కళ్యాణ్ వారాహి మీ నుంచి వరాహ బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. అలాగే రంగులేసుకున్న సినిమా నటుణ్ణి చూడడానికి ప్రజలు వచ్చినంత మాత్రాన ఇప్పుడే తమ అజ్ఞాత బాస్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినట్లు కలల్లో విహరిస్తున్నాడు. ఒక పార్టీ అధినేతగా ఉండి బూతులు ప్రవేశపెట్టిన ఘనత ఎవరికైనా ఉంది అంటే పవన్ కళ్యాణ్‌కి మాత్రమే అని ఎద్దేవా చేసారు. ప్రపంచ రాజకీయాల్లో బూతులు ప్రవేశపెట్టిన అధినేతలకు నోబెల్ ప్రైజ్ ఇవ్వాల్సి వస్తే పవన్ కళ్యాణ్‌కి ఇచ్చేకి నోబుల్ కమిటీకి సిఫార్సు చేస్తానని ఎద్దేవ చేసారు. వాలంటీర్లపై నిరాధార అపవాదులు నీచమైన ఆరోపణలు చేయడమంటే లక్షలాది వాలంటీర్లపై అపవాదులు వేసినట్లే అని స్పష్టం చేసారు. మరోసారి ఇలా చేస్తే వాలంటీర్లే పవన్ కళ్యాణ్‌కి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ముక్కును నేలకురాసి లక్షలాది వాలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. అలాగే చేసిన యజ్ఞంలో వాడిన పవిత్ర జలంతో తమ కంపు నోరును ప్రక్షాళన చేసుకోవాల్సిందిగా పవన్ కళ్యాణ్‌కి సూచించారు.

## జగ్గయ్యపేటలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలు దగ్ధం

**జగ్గయ్యపేట, జూలై 10, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను వాలంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం దగ్ధం చేశారు. వాలంటీర్లపై అభ్యంతరకరమైన తీవ్రమై వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో ఆందోళన చేపట్టి తీవ్ర అగ్రహావేశాలు ప్రదర్శించారు. పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని 14 సచివాలయాలకు సంబంధించిన వాలంటీర్లు తమ నిరసన వ్యక్తంచేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వాలంటీర్ల గురించి పవన్‌కళ్యాణ్ ఆరోపణలు చేయటం తగదని వెంటనే వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఏ బాజి, ఆవాల భవానిప్రసాదు, మహిళా విభాగం అధ్యక్షురాలు మునిని రాజ్యలక్ష్మి, కన్నమాల శామ్యూల్, నాయకులు కాసర్ల బాలస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను దగ్ధం చేస్తున్న వాలంటీర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు

# పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మ దగ్ధం

### వలంటీర్లలో పెల్లుబికిన నిరసనలు , ఆ మాటలు ఉపసంహరించుకోవాలి, క్షమాపణ చెప్పాలని డిమాండ్



తాడేపల్లిగూడెం పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న వాలంటీర్లు

**తాడేపల్లిగూడెం,జూలై10,ప్రభాతవార్తం** మహిళల అదృశ్యానికి వాలంటీర్లే కారణమని, ఒంటరి మహిళల సమాచారాన్ని సంఘ విద్రోహ శక్తులకు ఇస్తున్నారంటూ...జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలతో వాలంటీర్లలో నిరసనలు పెల్లుబికాయి. ఏలూరులో ఆదివారం జరిగిన వారాహి విజయయాత్ర సభలో పవన్ ప్రసంగిస్తూ వాలంటీర్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. దీంతో సోమవారం వాలంటీర్లు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా రోడ్లు పైకి వచ్చి నిరసనలకు దిగారు. మానవ హారాలు, ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో పవన్ వ్యాఖ్యలపై ఫిర్యాదులు చేసారు. పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను చెప్పులతో కొట్టి నిప్పు పెట్టారు. వీరికి వైకాపా నాయకులు సంఘీభావం తెలిపారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రెండో విడత వారాహి విజయ యాత్ర నిర్వహిస్తుండడం, జిల్లాలోనే మకాం చేయడం, మరోవైపు వివాదాస్పద వ్యాఖ్యలతో వాలంటీర్లు అగ్రహోదగ్రులై నిరసనలకు దిగడంతో తీవ్ర ఉత్కంఠ పరిస్థితులకు దారి తీస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం, పట్టణం లోని పోలీస్ ఐలాండ్ సెంటర్, పెంటపాడు మండలం పెంటపాడు సెంటర్ లోను వందల మంది వాలంటీర్లు రోడ్లు పైకి వచ్చి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లాడారు. తాము ఎంతో సేవాభావంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారు ఇంటిలో నుంచి బయటకు రాకుండానే అవసరమైన ప్రక్రియ అంతా తామే పూర్తి చేసి అర్హులకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. కోవిడ్ క్లిష్ట సమయంలో కూడా ప్రాణాలకు తెగించి సైతం సేవలు అందించామని వాలంటీర్లు గుర్తు చేసారు. కోవిడ్ సోకిన వారి దగ్గరకు వారి కుటుంబీకులు, రక్త సంబంధీకులే వెళ్లలేని అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోను తమ ప్రాణాలను పణంగా పెట్టి కోవిడ్ బాధితులకు సైతం సేవలు అందించామన్నారు. ఈ రాష్ట్రంలో కోవిడ్ సమయంలో వాలంటీర్లు అందించిన సేవలను కేంద్ర ప్రభుత్వం సైతం ప్రశంసించిందనే విషయాన్ని వాలంటీర్లు గుర్తు చేసారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారని, ఏమైపోయారని వాలంటీర్లు ప్రశ్నించారు. అలాంటి తమను పట్టుకుని మహిళలను అదృశ్యం చేస్తున్నామని, ఒంటరి మహిళల సమాచారాన్ని సంఘ విద్రోహ శక్తులకు చేరవేస్తున్నామంటూ తీవ్రమైన ఆరోపణలు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఎక్కడ ఎవరిని అదృశ్యం చేసాం, ఎవరికి సమాచారం అందించామో పవన్ కళ్యాణ్ కు దమ్ము ఉంటే బయట పెట్టాలని వారు డిమాండ్ చేసారు. అంతే కాకుండా కేంద్ర నిఘా సంస్థలు తనను హెచ్చరించాయంటూ పవన్ కళ్యాణ్ అనడం ఇంకా హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర నిఘా సంస్థలు పవన్ ను హెచ్చరించాయంటే ఒకవేళ పవన్ అలాంటి పనులు ఏమైనా చేస్తున్నారేమో అని వాలంటీర్లు అనుమానం వ్యక్తం చేసారు. నలుగురు పెళ్లాలను మార్చిన పవన్ కళ్యాణ్ ఇంత కంటే బాగా మాట్లాడతారని తాము ఊహించలేమని, పవన్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వాలంటీర్లకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. లేదంటే రాష్ట్రంలో ఉన్న 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లంతా ఏకమై పవన్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని వాలంటీర్లు హెచ్చరించారు.

**వైకాపా నాయకులు సంఘీభావం:** పవన్ వ్యాఖ్యలను నిరసిస్తూ వాలంటీర్లు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు వైకాపా నాయకులు సంఘీభావం తెలియజేసారు. స్థానిక పోలీస్ ఐలాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పట్టణ వైకాపా అధ్యక్షులు గుండుబోగుల నాగు, వన్ టౌన్, టు టౌన్ కన్వీనర్లు కొలుకులూరి ధర్మరాజు, కర్రి భాస్కర రావు, టౌన్ మహిళా ప్రెసిడెంట్ బోణం విజయనిర్మల, వార్డు ఇన్‌ఛార్జులు రాజా త్రినాథ్, వెల్నాటి సత్తిబాబు, చామన సూర్యచంద్రరావు, కోడే శ్రీను, అడ్డాల నరసింహారావు, హ్యాండీ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానుకొండ వెంకటేశ్వరరావు, ఇంకా పలువురు వార్డు ఇన్‌ఛార్జులు పాల్గొని సంఘీభావం తెలియజేసారు. అలాగే తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురంలో జరిగిన వాలంటీర్ల నిరసనలో మండల కన్వీనర్, మాజీ జడ్పీటీసీ ముప్పిడి సంపత్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు వెలిశెట్టి నరేంద్రకుమార్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ముప్పిడి వెంకట్రామిరెడ్డి పెద్దబ్బు, వైస్ ఎంపిపి కట్టా రంగబాబు, సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, ఎమ్పీటీసీ నార్ని నాగులు, మెహర్ ప్రసాద్‌లు, పెంటపాడులో మండల వైకాపా గౌరవాధ్యక్షులు గుండుమోగుల సాంబయ్య, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఎంపిపి దాసరి హైమావతి, సర్పంచ్‌లు కట్టా దానయ్య, గొర్రెల కోటేశ్వరరావు, భావన ధాన్యలక్ష్మి, పెంటపాడు ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాదరెడ్డి, ఎమ్పీటీసీ రెడ్డి సూరిబాబు, వైకాపా నాయకులునల్లమిల్లి అంజిరెడ్డి, కొవ్వూరి భాస్కరరెడ్డి, దేవాబత్తుల బాబి, మట్టా సత్యనారాయణ, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సంపతరావు లక్ష్మణరావు వాలంటీర్లకు సంఘీభావం తెలియజేసారు.

## వేధించిన అధికారులను ఎక్కడ ఉన్నా వదిలిపెట్టం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



సోమవారం బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**కావలి (నెల్లూరు), జులై 10 ప్రభాతవార్తం** సైకో జగన్ పాలనలో టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించి తప్పుడు కేసులు బనాయించిన అధికారుల్ని ఎక్కడ వున్నా వదిలిపెట్టేది లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. రానున్న టిడిపి పాలనలో వేధించిన అధికారులందరిని ఉద్యోగాల్లో నుంచి డిస్మిస్ చేసి జైలులో తోయిస్తానని అధికారులను హెచ్చరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో జాతీయ రహదారిపై పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సోమవారంరాత్రి జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ తనదైన శైలిలో ప్రభుత్వానికి, అధికారులకు హెచ్చరికలతో కూడిన సవాళ్లు విసిరారు. బహిరంగ సభకు తరలివచ్చిన జనప్రభంజనాన్ని చూసిన నారా లోకేష్ కావలి తనకు జోష్ ఇచ్చిందంటూ మాట్లాడారు. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానన్నారు. కేసులకు ఎవరు భయపడనక్కరలేదన్నారు. తనపైనే 20 కేసులు పెట్టారన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీ, హత్యాయత్నం కేసులు కూడా పెట్టారన్నారు. భయం మన ఒంట్లో లేదన్నారు. అధికారులు ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకొని పాలన సాగించాలని హెచ్చరికలు చేశారు. యువగళం పాదయాత్రతో భయంపట్టుకున్న జగన్ ఢిల్లీకి వెళ్లి పెద్దల కాళ్లు మొక్కుతున్నాడన్నారు. ఈ అశేష జనవాహినికి క్విజ్ పోటీ పెడుతున్నా నన్నారు. బాబాయి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని రక్షించాలని ఎ9గా జగన్‌ను ఈ కేసులో పెడు తున్నారని, భారతిరెడ్డిని కూడా చార్జ్‌షీట్‌లో పెడుతున్నారని తెలుసుకొని ఢిల్లీకి వెళ్లి పెద్దలకు ప్రదక్షణం చేస్తున్నాడన్నారు. సొంత పిన్ని తాళిబొట్టు తెంచిన వ్యక్తి ఈ సైకో జగన్ అన్నారు. ఆస్తులు పంచకుండా తల్లిని, చెల్లిని వేధిస్తున్నా దన్నారు. ఎవరిది ఈ రక్త చరిత్ర...ఇది జగనాసుర రక్తచరిత్ర అని దుయ్యబట్టారు. 152 రోజుల **పాదయాత్రలో మహిళల కన్నీరును చూశా:** 152 రోజుల యువగళం పాదయాత్రలో మహిళల కన్నీటిని చూసి తన హృదయం ద్రవించిపోయిందని నారా లోకేష్ తెలిపారు. మహిళల కన్నీళ్లు తుడుస్తానన్నారు. అందుకే మహానాడులో మహిళాభ్యుదయానికి పెద్దపీట వేశామన్నారు. మహాశక్తి పథకం కింద ఆడబిడ్డ నిధి 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500, ఏడాదికి 18 వేలు ఐదు సంవత్సరాలకు 90 వేలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. తల్లికి వందనం కింద ప్రతి తల్లికి ఏడాదికి ఒకరికైతే 15 వేలు, ఇద్దరు వుంటే 30 వేలు అందిస్తామన్నారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసింది ఒక్క టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా రత్నం, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువ పారిశ్రామికవేత్త దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పోతుగంటి అలేఖ్య, మలిశెట్టి విజయలక్ష్మి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీద గిరధర్, నెలవల సుబ్రమణ్యం, మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలపై నీకున్న చిత్తశుద్ధి ఇదేనా కేతిరెడ్డి

### వారిపై ప్రేమ ఉంటే విజయవాడలో నువ్వు ధర్నా చేసేవాడివి

### టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జులై 10 ప్రభాతవార్త బ్యూరో:** ధర్మవరం చేనేత వ్యాపారులు ఒకరి చేతిలో దాడికి గురై ఘోర అవమానం పాలైతే ఇంటికి పిలిపించుకుని పరామర్శిస్తావా..అంటూ ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డిపై టిడిపి ఎమ్మెల్సీ పంమర్తి అనురాధ తీవ్ర స్తాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల విజయవాడలో ఆలయం వస్త్ర వ్యాపారి అవినాష్ చేతిలో దాడికి గురైన ధర్మవరం చేనేత వ్యాపారులను ఆమె పరామర్శించారు. మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తో కలిసి ఆమె ధర్మవరం వెళ్లారు. భాధిత కుటుంబాలను పరామర్శించారు. ఏ మాత్రం అధైర్య పడవద్దని మీకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. ధర్మవరం పట్టణంలో నేటి నుంచి చేపట్టిన బంద్‌కు మద్దతు కూడా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఒకప్పుడు జోలె పట్టుకుని ఓట్ల కోసం ధర్మవరం వచ్చారని ఇప్పుడు గుర్రాల కోట కట్టుకుని చేనేతలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతవ్యాపారులను టార్గెట్‌చేసుకునిఇబ్బందులు పెట్టడంసరైన చర్యకాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎం జగన్ పేరును ఉచ్చరించే స్థాయి పవన్‌కు వుందా?

### చంద్రబాబు స్క్రిప్ట్‌తో కాకుండా విషయ పరిజ్ఞానంతో మాట్లాడు, అసత్య ప్రచారాలు మానుకో: పవన్ వ్యాఖ్యలపై ఘాటు సమాధానాలిచ్చిన ఆళ్లనాని



.ఏలూరులో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో వైకాపా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి పేరును ఉచ్చరించే స్థాయి వుందా అనేది పవన్ కళ్యాణ్ ఆలోచించుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు జిల్లా వైకాపా అధ్యక్షులు ఆళ్ళనాని విమర్శించారు. రాబోయే 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్‌కు ఆయన గెలుపుపైనే నమ్మకం లేదని, పవన్ చేస్తున్న పోరాటం అంతా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేయడం కోసమేనని ఎద్దేవా చేశారు. సోమవారం ఏలూరులోని సారథి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆళ్ళనాని జనసేన అధినేత పవన్‌కు ఘాటు సమాధా నాలిచ్చారు. ఈ నెల 9వ తేదీన ఏలూరులో జరిగిన పవన్ బహిరంగ సభలో అంబేద్కర్ సాక్షిగా అవాస్తవాలు మాట్లాడి జగన్ ప్రభుత్వంపై అబాండాలు వేశారన్నారు. జగన్మోహనరెడ్డిని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు మార్గదర్శకంతో లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ విషయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్‌తో కాకుండా కాస్త ఇంగితజ్ఞానాన్ని ప్రదర్శించి మాట్లాడితే అర్థం వుండేదన్నారు. చంద్రబాబు పరిపాలన సమయంలో జరుగుతున్న అవినీతి గురించి కాగ్ ప్రతీ ఏడాది ప్రశ్నించేదని చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు చేసిన అవినీతి గురించి కాగ్ నేరుగానే ప్రశ్నించిందని ప్రస్తావించారు. వివేకానంద రెడ్డి హత్య సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వున్నారని, ఆ హత్య విషయంలో జగన్‌కు ప్రమేయం వుంటే ఆ సమయంలో జగన్మోహనరెడ్డిపై అప్పటి టిడిపి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదనేది రాష్ట్ర ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఏలూరులో అంతుచిక్కని మూర్ఛ వ్యాధి వచ్చినప్పుడు సిఎం జగన్ నేరుగా సమీక్షించి కేంద్ర సంస్థలైన ఐసిఎంఆర్, డబ్ల్యుహెచ్‌ఓ సంస్థల నిపుణులతో పరిశోధనలు చేయించి ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో అందుబాటులో వుంచారని చెప్పారు. అంతేకాకుండా గోదావరి జలాలు ఏలూరుకు తరలించేందుకు రూ.300 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. పవన్ వారాహి యాత్ర పేరుతో పట్టుమని 10 నియోజకవర్గాలు తిరగక ముందే వైకాపా ప్రభుత్వంకు వస్తున్న ఆదరణ తెలుసుకుని నిరుత్సాహం, నిరాశకు గురై వైకాపాపై లేనిపోని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇదే గనుక కొనసాగితే పవన్‌ను వారాహి యాత్ర కొనసాగించే పరిస్థితి కూడా వుండదని, ఇప్పటికే పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. పవన్ కళ్యాణ్ ఎంతో దిగజారుడు మాటలు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను, పాలకులను వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని చెప్పారు. పవన్ కళ్యాణ్ కుటుంబ వ్యక్తులను వైకాపా నేతలెవ్వరూ దూషించడంలేదని అన్నారు. ఏలూరు బహిరంగ సభ సాక్షిగా సిఎం జగన్‌ను ఏకవచ నంతో పిలుస్తానని పవన్ కళ్యాణ్ చెబుతున్నారని, అయితే పవన్ కళ్యాణ్ తన మ్యానిఫెస్టో ప్రకటించకుండా వైకాపా ప్రభుత్వంపై నిందలు వేయడాన్ని తప్పుబట్టారు. గతంలో పవన్ కళ్యాణ్ పాదయాత్ర చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని కుంటి సాకులు చెప్పి ప్రజల మధ్యకు వెళ్ళే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్నా రన్నారు. పవన్ నిజంగా పాదయాత్ర ద్వారా ప్రజల మధ్యకు వెళితే తన ఇమేజ్ డామేజ్ అయ్యి సినిమా ఛాన్సులు కూడా పోతాయనే భయంతో పాదయాత్రకు పూనుకోలేదని విమర్శించారు.

ప్రతీ కుటుంబానికి వాలంటీర్లను దగ్గర చేసి వారి సేవల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికే అందించేలా సిఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. అయితే 9వ తేదీన జరిగిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ లక్షలాది మంది వాలంటీర్లను ఎంతో నీచంగా మాట్లాడి వారిని అసాంఘిక శక్తులుకు సమాచారం చేరవేసే వారుగా చిత్రీకరించడం దారుణమన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు ఎంతో మందికి సేవ చేసి ప్రాణాలు కాపాడారని, అటువంటి పవిత్రమైన వృత్తి కొనసాగిస్తున్న వారి గురించి తప్పుగా మాట్లాడి సమాజం తలదించుకునేలా పవన్ కళ్యాణ్ చేశారని విమర్శించారు. ఏలూరు వరద ముంపునకు గురైన విషయాన్ని అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డికి ఫోన్ ద్వారా తెలియజేస్తే ఏలూరులో స్వయంగా పర్యటించిన వైఎస్ఆర్ తమ్మిలేరుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.19 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. తదనంతరం అధికారం చేపట్టిన టిడిపి ఈ రక్షణ గోడ నిర్మాణ పనులు పట్టించుకోకపోవడంతో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్మోహనరెడ్డికి రక్షణ గోడ విషయాన్ని తెలియజేయడంతో రూ.80 కోట్లు నిధులు మంజూరు చేసి 7 కిలోమీటర్లు పొడవునా రక్షణ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయించారన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సకల సౌకర్యాలు అందుబాటులో వున్నాయని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో రూ.500 కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెల నుండి 150 సీట్లతో వైద్య కళాశాల తరగతులు ప్రారంభించనున్నామని, అంతేకాకుండా మరో 2 ఏళ్ళలో పిజి సీట్లు కూడా కేటాయింపులు జరిగిన తర్వాత సూపర్ స్పెషాలిటీగా మార్చనున్నారన్నారు. ఒక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో వున్న ఎన్ఎంసి అనుమతి తప్పనిసరి అని, కేంద్ర బృందం పర్యటనలో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతే ఏలూరుకు మెడికల్ కళాశాల మంజూరు చేయడం జరిగిందనే విషయాన్ని పవన్ కళ్యాణ్ గమనించాలని సూచించారు.

ఏలూరు నగరంలోని ప్లాష్ స్వచ్ఛంద్ద సంస్థ సేవ పేరుతో స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించి, దహన సంస్కారాలకు రూ.15వేలు వరకు వసూలు చేస్తూ ఏసిగదులు నిర్మాణం చేసుకుని కార్యకలాపాలు సాగిస్తుంటే తాము చేతులు కట్టుకుని కూర్చోవాలా అంటూ ఆళ్ళనాని ప్రశ్నించారు. ఏలూరులో పనిచేస్తున్న జెసి అరుణ్ బాబు సమర్థతను గుర్తించిన సిఎం జగన్ పక్క జిల్లాలోనే కలెక్టర్‌గా పదోన్నతి కల్పించిన విషయం కూడా తెలియని పవన్ కళ్యాణ్ సిఎం ఎలా అవ్వాలనుకుంటున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఈడా ఛైర్‌పర్సన్ మధ్యాహ్నాపు ఈశ్వరి బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యాసంస్థల బంద్

### ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

### ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీని నియంత్రించాలి

### బంద్‌కు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు (బుధవారం) రాష్ట్రంలోని విద్యా సంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలను అందించాలని. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్‌ను అందించాలని 9 వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాలు ప్రకటించాయి. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు, ఏఐఎస్‌బి, పీడీఎస్‌యు, పీడీఎస్‌యు(విజృంభణ) విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింప చేయాలన్నారు. ఇందుకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న రాష్ట్రంలోని విద్యా సంస్థలను బంద్ చేస్తున్నట్లు వారు తెలిపారు.

### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పిటిషన్ విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎంఎల్‌సీ కవిత పిటిషన్‌పై సోమవారం సుప్రీం కోర్టులో జరగాల్సిన విచారణ వాయిదా పడింది. లిక్కర్ స్కాం కేసులో ఈడీ తనకు ఇచ్చిన సమన్లను రద్దు చేయాలని కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో పాటు తనపై ఈడీ అధికారులు ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలని కూడా ఆమె కోరడం విదితమే. కవిత పిటిషన్‌పై సోమవారం విచారణ జరగాల్సి వుంది. అయితే ఈ పిటిషన్‌ను విచారణ చేయాల్సిన కోర్టు నంబర్ 2, 8లో కార్యకలాపాలు జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్ అందుబాటులో లేని కారణంగా రద్దయ్యాయి. దీంతో కవిత పిటిషన్‌కూడా విచారణ జరగకుండానే వాయిదా పడింది. దీనిపై తదుపరి విచారణ తరువాత వెల్లడిస్తామని కోర్టు వర్గాలు తెలిపాయి.

## సోషల్ మీడియాలో పైశాచికత్వం

### బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు పోస్టింగ్

### కేసు నమోదు చేసిన పోలీసులు



బాధితుడు గణేష్ (ఫైల్)

**హైదరాబాద్ (అల్వాల్), జులై 10, ప్రభాతవార్త:** ఆర్థికపరమైన లావాదేవీల్లో ఉన్న కక్షల నేపథ్యంలో బతికివున్న వ్యక్తి చనిపోయినట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షమైన పోస్టింగ్ కలకలాన్ని రేపింది. బాధితుని భార్య పోస్టింగ్ చూసి అనారోగ్యానికి గురై ఆసుపత్రిపాలైన ఘటన అల్వాల్‌లో జరిగింది. మచ్చ బొల్లారంలో నివసించే గణేష్ పాతబస్తీకి చెందిన దూరపు బంధువు అనిల్ నుంచి అప్పు తీసుకున్నాడు. ఇరువురి మధ్య ఆదే విషయమై తరచూ గొడవలు జరుగు తున్నాయి. గణేష్‌పై కోపం పెంచుకున్న అనిల్ అదునుకోసం వేచి ఉన్నాడు. ఆదివారం అనిల్ స్నేహితులతో కలిసి శ్రీశైలం వెళ్లాడు. అదేరోజు సోషల్ మీడియాలో గణేష్ చనిపోయినట్లు అనిల్ పోస్టింగ్ పెట్టాడు. విషయం గణేష్ భార్యకు తెలియడం.. ఆదే సమయంలో ఆమెకు భర్త సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో ఒక్కసారిగా కుప్పకూలింది. గతంలో ఆమెకు గుండెపోటు కూడా వచ్చింది. కుటుంబసభ్యులు వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా ఆరోగ్యం నిలకడగా ఉంది. శ్రీశైలం నుంచి తిరిగివచ్చిన గణేష్ పోస్టింగ్‌కు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎం కెసిఆర్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎంపి రవీంద్రనాయక్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీలోగా కెసిఆర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభకు ఆహ్వానం లేదన్నారు. నరేంద్రమోదీ సభ సందర్భంగా తనకు అవమానం జరిగిందన్న వాస్తవమన్నారు. నరేంద్రమోదీ అవినీతి జరిగిందని చెప్తున్నామని, వెంటనే సుమోటోగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపితో వచ్చింది కేవలం కెసిఆర్‌ను ఓడించేందుకే అని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సాధికారం, స్వయం పాలన కోసం తెలంగాణ పోరాటం చేశామన్నారు. కానీ ఇవి ఏమీ కెసిఆర్ ప్రభుత్వంలో లేవన్నారు. దేశ సంపదను దోచుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు. ప్రధానిమంత్రి ఆధారాలు లేకుండే విమర్శలు చేయరన్నారు. వెంటనే సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. నరేంద్రమోదీ గిరిజన మహిళను రాష్ట్రపతి చేశారని, కెసిఆర్ దళితులను సిఎం చేస్తానని మోసం చేశారన్నారు. సీతక్కను సిఎం చేస్తానన్న రేవంత్‌రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నానని అన్నారు. ఒకడైనమిక్ పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. బిసిలు ఎదుగుతున్న సమయంలో బండి సంజయ్‌ను అధ్యక్షపదవి నుంచి తప్పించడం అన్యాయం అన్నారు. సంజయ్‌ను తొలగిస్తే మరో బిసికి అధ్యక్ష పదవి ఇవ్వాల్సిందేనన్నారు.

## 'కాళేశ్వరం' తెలంగాణ నెత్తిన గుదిబండ

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు జలజాతర కాదు, రాష్ట్రం నెత్తిన గుదిబండ అని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు సోమవారం ట్వీట్ చేశారు. ఊరుగొప్ప, పేరు దిబ్బ లెక్కుందన్నారు. దొరగారి డ్రీమ్డ్ ప్రాజెక్టు కాళేశ్వరం దుస్థితి. కష్టమొస్తే విలువ తెలుస్తదని చెప్పిన మాటలకు, కష్టకాలంలో ప్రాజెక్టు చూపే ప్రతిభకు పొంతన లేదన్నారు. ఎగువ నుంచి వరద నీరు పోటెత్తుతున్నా, ఎత్తిపోయాల్సిన బాహుబలి మోటాలర్లు దొర లెక్కన నిద్రపోతున్నాయన్నారు. వారంలో 21 టిఎంసిలు తోడాల్సిన కెసిఆర్ కీర్తి కిరీటం 4 టిఎంసిలకు చతికిల పడిందన్నారు. రోజుకు 3టిఎంసిలు అని చెప్పిన ప్రాజెక్టు అసలు స్వరూపం అర టిఎంసి దాటలేదన్నారు. 17 మోటార్లకు పట్టుమని పది మోటార్లు కూడా నడుస్తలేవన్నారు. కాళేశ్వరానికి అన్ని తానై కట్టిన దొర అండ్ ఇంజనీరింగ్ పనితనం మూడు నాళ్లముచ్చటే అన్నారు. వర్షాలు లేకున్నా కోటి ఎకరాల మాగానికి సాగునీరు అని చెప్పి, నార్లు పోసేందుకు చుక్కనీరు అందకపోయే అన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో సంగం కరెంటు వాటి ఏ ప్రాజెక్టు నింపలేదన్నారు. నికరంగా ఎకరాకు రూ.6లక్షలు ఖర్చు పెట్టినా, కనీసం రైతుకు లక్ష ప్రయోజనం కూడా దక్కలేదన్నారు. ఒక్కతడికైనా సాగునీరు పారాలంటే ఎకరాకు అయ్యే ఖర్చు అక్షరాల రూ.46 వేలు అన్నారు. రైతు పండించే పంటకు వచ్చే లాభం కంటే దొర కాళేశ్వరంపై పెట్టే ఖర్చే తడిసిమోపెడు అన్నారు. రాష్ట్ర సంపదను కాళేశ్వరం చిల్లులు పెడుతుంటే దొర ఖజానాలో కాసులు గలగలమంటున్నాయన్నారు.

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పెరిగిన నిఘా

- రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు



**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తరభారతవానికి గంజాయి, డ్రగ్స్ తరలించడానికి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి వెళ్లే జాతీయరహదారులను స్మగ్లర్లు ఉపయోగిస్తుండటంతో చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్‌అధికారులు నిఘాను పెంచుతున్నారు. సలాబాత్‌పూర్, సాలురా, కందకుర్తి చెక్‌పోస్టులలో నిర్లక్ష్యం కారణంగానే అక్రమ మాదక ద్రవ్యాల రవణా సాగుతోందని నిరంతరం తెలంగాణ ప్రజల నుంచి ఎక్సైజ్‌శాఖ విమర్శలు ఎదుర్కొంటున్నది. నిజామాబాద్ జిల్లా సాలూర చెక్‌పోస్టు, కామారెడ్డి జిల్లా సలాబత్‌పూర్ చెక్ పోస్టు వద్ద గట్టి నిఘా పెంచి ఎపి నుంచి సరఫరా అవుతున్న మత్తుపదార్థాలను కట్టడి చేయడానికి ఎక్సైజ్‌శాఖ ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నది. తెలంగాణ ఎక్సైజ్ కమీషనర్ ముఫరాఫ్ అలీ ఫారుఖీ ఆదేశాలతో సోమవారం జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని సలబాత్‌పూర్ చెక్‌పోస్టువద్ద తనిఖీలు చేశారు. బిచుకుందా ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ నాయత్వంలో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రతివాహనం నిలిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దక్షిణాది నుంచి గంజాయి డ్రగ్స్ ఉత్తరభారతదేశానికి అదే విధంగా మహారాష్ట్ర నుంచి దేశీదారు అదే విధంగా కర్ణాటక నుంచి గుడుంబా వంటివి తరలించడానికి నిజామాబాద్ జిల్లా సాలూరా, కామారెడ్డి జిల్లా సలబాత్‌పూర్ ప్రధానరహదారులను, వీటి సరిహద్దు గ్రామాలలోని డొంకదారులను ఉపయోగించుకుంటున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లానుంచి మత్తుమందు రవాణా అవుతుండటంతో ఆయా జిల్లాల ప్రజలకు కూడా సులభంగా మత్తుమందు అందుబాటులోకి వస్తున్నది. దీనితో పలువురు యువత వీటికి బానిసలవుతున్నారు. బోధన్ పట్టణంలో 11 నెలల కాలంలో రూ. 15లక్షల గంజాయి స్వాధీనం చేసుకోగా అందులో రూ.ఐదులక్షల విలువగలవి సిగరేట్లుఉన్నాయి. మోర్తాడు మండల కేంద్రంలో ఈ సంవత్సరం ఏప్రిల్ చివరి వారంలో ఆర్మూర్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్ ప్రభాకర్ రావు నాయకత్వంలో నలుగురు గంజాయి సరఫరాదారులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ఐదు వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ బస్టాండ్ లో గత అక్టోబర్ నెల చివరివారంలో 2.5 కిలోల గంజాయిని ఎసిపి ప్రభాకర్ రావు నాయకత్వంలోని పోలీసులు పట్టుకోవడంతో అప్పట్లో సంచలనం కలిగింది. జిల్లాలో హషీష్ ఆయిల్ కూడా పోలీసులు ఈ సవంత్సరం స్వాధీనం చేసుకున్నారు. బాల్కొండ సమీపంలో గతంతో ఆగివున్న కారును ఒక లారీఢీకొట్టడంతో ఆ లారీలో పెద్దఎత్తున సరఫరా అవుతున్న మత్తుమందును పోలీసులు కనుగొన్నారు. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి కారులో ప్రయాణించే ఇద్దరు సజీవదహనం కూడా అయ్యారు

## బిఆర్ఎస్‌కు కోకాపేటలో భూకేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 10:** బిఆర్ఎస్‌కు భూ కేటాయింపుపై హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది. కోకాపేటలో ఖరీదైన భూమిని భారత్ రాష్ట్ర సమితి కార్యాలయం కోసం కేటాయిచారని తెలిపింది. రూ.50 కోట్ల విలువైన భూమిని రూ.3.41కోట్లకే కేటాయించారని పేర్కొంది. ఐదు రోజుల్లోనే కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారని ఎఫ్‌జీజీ పేర్కొంది. భూకేటాయింపు డాక్యుమెంట్లనీ రహస్యంగా పెట్టారని వివరించింది. శిక్షణ,ఎక్సలెన్స్ కేంద్రం పేరిట బిఆర్ఎస్ భూమి పొందిందని అన్నారు. బిఆర్ఎస్‌కు బంజారాహిల్స్‌లో పార్టీ కార్యాయలం ఉన్నప్పటికీ మళ్లీ భూమి కేటాయించారని.. వెంటనే ఈ భూ కేటాయింపు జీవోను రద్దు చేయాలనిఇ న్యాయ స్థానాన్ని కోరింది. కోకాపేటలో నిర్మాణ పనులు జరపకుండా స్టే ఇవ్వాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టును కోరింది. ఇటీవలే కోకాపేటలో బిఆర్ఎస్ మానవ వనరుల కేంద్రానికి ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కెసిఆర్ భూమి పూజ చేసిన విషయం తెలిసిందే. పార్టీ నాయకులకు కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ పేరుతో భారత్ రాష్ట్ర సమితి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. పార్టీ నాయకులకు శిక్షణ, సంబంధిత కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. ఇందుకోసం కోకాపేటలోని 239,240 సర్వే నంబర్లకు చెందిన 11 ఎకరాల భూమిని బిఆర్ఎస్‌కు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో కేటాయించారు. వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో వెంటనే భవన నిర్మాణం కోసం అనుమతులు తీసుకునే ప్రక్రియను చేపట్టారు. బిఆర్ఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం అన్ని రకాల అనుమతులు లభించినట్లు సమాచారం. పార్టీ నేతలు,శ్రేణులకు శిక్షణ ఇవ్వడం, వసతి సౌకర్యం,గ్రంధాలయాలు,సెమినార్ హాల్స్ ఉండేలా ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కానీ ఇప్పుడు తాజాగా బిఆర్ఎస్ భూ కేటాయింపును రద్దు చేయాలని హైకోర్టులో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పిల్ దాఖలు చేసింది.

### ఒయు ఇంజనీరింగ్ కళాశాలకు మరో పదేళ్లపాటు

## యుజిసి స్వయంప్రతిపత్తి హోదా

**హైదరాబాద్ (తార్నాక), జులై 10, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల మరో మైలురాయిని అధిగమించింది. ఒకేసారి మరో పదేళ్ల పాటు యుజిసి స్వయంప్రతిపత్తి హోదాను సాధించింది. 1929లో స్థాపించిన ఈ కళాశాల గతంలో రెండు సార్లు ఆరేళ్ల చొప్పున ఆటనామస్ గుర్తింపు దక్కింది. తాజాగా 3వసారి పదేళ్లగుర్తింపు దక్కించుకుంది. ఈ మేరకు యూజీసీ ఉత్తర్వులను జారీ చేసింది. ఓ.యూకు న్యాక్ ఏప్లస్ గుర్తింపు ఉండటం, ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న అన్ని విభాగాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు సాధించడం లాంటి అంశాలను యూజీసీ పరిగణలోకి తీసుకుంది. దీంతో ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించకుండానే పదేళ్లపాటు స్వయం ప్రతిపత్తి అమల్లో ఉంటుంది. ఇంత సుదీర్ఘ కాలం పాటు అటనామస్ హోదా కల్గిన క ళాశాలలు దేశంలోనే అతి స్వల్పమని ఓ.యూ అధ్యాపకులు పేర్కొన్నారు. తమ కళాశాలకు దక్కిన ఈ హోదాతో కోర్సులు, సలబస్ రూపకల్పన అంశాల్లో స్వేచ్ఛ ఉంటుందని, పరి శోధనా ప్రాజెక్టుల్లోను ప్రాధాన్యత ఉంటుందని ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలో మౌళిక వసతులు కల్పన కోసం ఇటీవలే పనులు ప్రారంభించడంలో పాటు ఆధునిక కోర్సు లు, అందుబాటులోకి తీసుకొచ్చామని వైస్‌చాన్సలర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొ న్నారు. రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ మాట్లాడుతూ పదేళ్లపాటు స్వయంప్రతిపత్తి హోదా దక్కటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## నేడు బిజెపి పదాధికారుల సమావేశం

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర పధాధికారుల సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 1గంటలకు రాష్ట్ర కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాతీయ పధాధికారులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్రపధాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్లు పాల్గొంటున్నారన్నారు. బిజెపి రాష్ట్రంలో చేపట్టబోయే కార్యక్రమాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, పలు అంశాలపై చర్చించనున్నారన్నారు.

## పిఎం కిసాన్ కోసం రైతులకు ఇ-కెవైసి తిప్పలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం త్వరలో కేంద్రం నిధులను జమ చేయనున్న నేపథ్యంలో ఈ కేవైసీ రైతులకు పెద్ద సమస్యగా తయారైంది. ప్రతీ ఏటా రైతులకు పెట్టుబడి సాయం కింద మూడు విడతలుగా విడతకు 2 వేల రూపాయల చొప్పున పిఎం కిసాన్ సమ్మాన్ నిధులను కేంద్రం విడుదల చేస్తోంది. అయితే కొందరు స్థానికంగా లేకపోవడంతో ఈకేవైసీ చేయించుకోలేదు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన రైతులను స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించి వారిని కేవైసీ చేయించుకునేలా సహకరించాల్సి ఉంది. మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక ఇబ్బందులుంటే ఈకేవైసీ యాప్‌తో పాటు, ఆధార్ లింక్‌తో లేదా మీ సేవా కేంద్రాల్లో బయోమెట్రిక్ ద్వారా చేసుకునే అవకాశం ఉంది. కానీ కొంత మంది రైతులకు ఇవి తెలియక ఈకేవైసీ చేయించుకోకపోవడంత వారికి పిఎం కిసాన్ నిధులు వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి.

## 1,940 మంది డిగ్రీ గెస్ట్‌లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య




డిగ్రీ లెక్చరర్లతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కాలేజీల్లో పని చేస్తున్న 1940 మంది గెస్ట్ లెక్చరర్లను యథావిధిగా కొనసాగించాలని వారికి 9నెలలకు కాకుండా 12నెలల కన్సలిడేట్ జీతం ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై పలువురు గెస్ట్ లెక్చరర్లతో కలిసి మాట్లడారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 132 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో దాదాపు 3లక్షల మంది నిరుపేద బడుగుల బలహీనవర్గాల పిల్లలు విద్యనభ్యసిస్తున్నారన్నారు. వారిని సరైన మార్గంలో నిర్దేశింపజేసేది ఆకశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకంటే ముందు నుంచి డిగ్రీ కళాశా లల్లో పనిచేస్తున్న అతిధి అధ్యాపకులకు మొదట ఒకగంటలకు రూ.50చొప్పున ఒకనెలలో 72 గంటలకు 3600 చెల్లించేవారని, ఆతర్వాత దానికి గంటకు 100 చేశారన్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా కడియం శ్రీహరి ఉన్నప్పుడు గంటకు 300చొప్పు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. దీంతో 72గంటలకు నెలకు 21600 జీతం వచ్చేదన్నారు. అలాగే ఆనెలలో పండగ సెలవులు లాంటివి ఉంటే అధ్యాపకులకు జీతాలు ఇవ్వట్లేదన్నారు. విద్యార్థులకు అధ్యాపకులు 72గంటలకు మించి క్లాసులు చెప్పినా వారికి మాత్రం 72గంటలకే చెల్లిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో సంవత్సర కాలానికి కూడా వీరికి జీతాలను పొందని సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇన్ని ఇబ్బందులు పడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికోసం పాటుపడుతున్న వీరికి ప్రభుత్వం ఎలాంటి ప్రధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. దాదాపు పదేళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న వీరిని కాదని కొత్తవారికి పెట్టుకుంటే ఊరుకునేది లేదని వారిని యథావిధిగా కొనసాగించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లపల్లి అంజి, రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, సందగోపాల్, తెలంగాణ ఢిగ్రీ లెక్చరర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జె.నాగేశ్వర్‌రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.జయరాములు, బి.వెంకటస్వామి, గెస్ట్ లెక్చరర్లు భార్గవిగౌడ్, మమత, శ్యామల, కరుణాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కామన్‌పిజి ఎంట్రన్స్ పరీక్షలు

### 87.12 శాతం విద్యార్థులు హాజరు

### 19 నుంచి 22 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలకు అవకాశం

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పరీక్షలకు 87.12 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఎంట్రన్స్ పరీక్షలను జూన్ 30 నుంచి 10 వరకు కొనసాగాయి. రాష్ట్రంలో 69,377 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 60,443 మంది (87.12 శాతం) హాజరయ్యారు. పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా 45 సెంటర్లలో పరీక్షలను నిర్వహించారు. పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీలను వెబ్ సైట్‌లో పొందుపరుస్తామని.. అభ్యంతరాలను ఈ నెల 19 నుంచి 22 వరకు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయ దంపతుల బదలీలు తక్షణమే చేపట్టాలి

- స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఆవేదన సభకు ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి మద్దతు
- బోనాలతో నిరసన తెలిపిన మహిళా ఉపాధ్యాయులు




స్పౌజ్ ఫోరమ్ ఆవేదన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 10, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దంపతుల బదలీలు వెంటనే చేపట్టాలని వేరువేరు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దంపతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో స్పౌజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో 13 జిల్లాల ఉపాధ్యాయ దంపతులు ఆవేదన సభ పేరుతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఫోరం అధ్యక్షుడు వివేక్, సభ్యులు నరేష్ తదితరులు మాట్లాడుతూ భార్య ఒక జిల్లాలో భర్త ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఉండటం వల్ల కుటుంబాలు విడిపోయి, పిల్లలను చూసుకోలేక, వయోవృద్ధులైన తల్లితండ్రులను చూసుకోలేక నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ మా ఆవేదన గుర్తించి, తక్షణమే భార్యాభర్తలు ఇరువురూ ఒకే ప్రాంతంలో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఒకటి రెండు క్యాడర్లు మినహా మిగతా అన్ని విభాగాల్లోపూ స్పౌజ్ బదలీలు నిర్వహించటానికి 13 జిల్లాలో అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే బదలీలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు ప్రత్యేక బోనాలతో ర్యాలీగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

### మద్దతు తెలిపిన ఉపాధ్యాయ సంఘాలు

ఉపాధ్యాయ దంపతుల బదిలీలను తక్షణమే జరపండి అంటూ ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పౌజ్ ఆవేదన సభకు టీఎస్ యూటీఎఫ్ నుండి చావ రవి, టీపిటిఎఫ్ నుండి రవీందర్, తపస్ నుండి హనుమంతరావు, ఎస్టీయూ నుండి సదానంద్‌గౌడ్, ఆర్‌యుపిపిటిఎస్ నుండి జగదీష్, టిఎస్‌టియూ నుండి అబ్దుల్లా, పిఆర్‌టియు తెలంగాణ నుండి చెన్నయ్య పాల్గొని, ఆవేదన సభకు మద్దతు తెలిపారు. స్పౌజ్ ఫోరం ఆవేదన సభకు హాజరైన ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ 13 జిల్లాల్లో మిగిలిపోయిన 1600 మంది ఉపాధ్యాయ దంపతులకు బదలీలు చేయటం జటిలమైన సమస్య కాదని స్పష్టం చేశారు.సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని, అవసరమైతే కౌన్సిల్‌లో నిలదీస్తానని హామీ ఇచ్చారు.

## బోనాల జాతరవేళ కత్తులు, వేటకొడవలి, డమ్మీ తుపాకుల అమ్మకాలు

- టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రాజస్థాన్‌కు చెందిన తండ్రీకొడుకులు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాజస్థాన్‌కు చెందిన తండ్రి కొడుకులైన ఇద్దరు వ్యాపారులు చిన్నపాటి చేనేత వస్త్రాల వ్యాపారం చేస్తూ నగరంలో వుండసాగారు. అయితే తమ వ్యాపారంలో పెద్దగా లాభాలు లేకపోవడంతో ఉన్నట్లుండి కత్తులు, వేట కొడవళ్లతో పాటు డబుల్ బోర్ తుపాకులను తలపించే డమ్మీ తుపాకులను తమ ఊరి నుంచి కొనుగోలు చేసి ఏకంగా బోనాల జాతర సమయంలో బోయిన్‌పల్లి ప్రాంతంలో అమ్మకాలకు పెట్టారు. అయితే దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మూడు పొడవాటి పదునైన కత్తులు, ఒక వేటకొడవలి, నాలుగు డమ్మీ తుపాకులను జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాల ను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన వినయ్ శర్మ కొలారియా (53), అ తని కుమారుడు ఆకాష్ కొలారియా (23)లు కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు వలసవచ్చి చిన్నపాటి చేనేత వస్త్రాలను అమ్ముతూ పొట్టపోసుకుంటున్నారు. అయితే ఇం దులో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో ఇద్దరు దారితప్పారు. ఉన్నట్లుండి ఏమనుకున్నారో? ఏమో? పదునైన పొడవాటి కత్తులతో పాటు ఓ వేట కొడవ లి, అసలైన డబుల్ బోర్ తుపాకులను తలపించే విధంగా వున్న రెండు డమ్మీ తుపాకులను తమ సొంత ఊరు జైపూర్ నుంచి చేనేత వస్త్రాలతో పాటు ట్రాన్స్‌పోర్టులో తీసుకువచ్చి వాటిని బోనాల జాతరలో అమ్మకాలకు పెట్టారు. జంట నగరాలలో పండగల సీజన్‌లో కొన్నిచోట్ల వీటిని ఊరేగింపు సమయాలలో వాడడం తెలిసిందే. అ యితే అసలైన ఆ యుధాలకు బదులు బొమ్మ ఆయుధాల వరకే ఊరేగింపులో అనుమతి వుంది. దీనికి భిన్నంగా వినయ్ శర్మ, ఆకాష్ కొలారియాలు అసలైన కత్తులు, వేట కొడవలితో పాటు డమ్మీ తు పాకులను అమ్మేందుకు యత్నించారు. ఒక్కో కత్తిని డిమాండ్‌ను బట్టి ఆరు వేల రూపాయల నుంచి 15 వేల రూపాయల వరకు, డమ్మీ తుపాకులను మంచి ధరకు అమ్మేందుకు యత్నించారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలో ని పోలీసు బృందం ఆదివారం రాత్రి బోయిన్‌పల్లిలోని సౌజన్య కాలనిలో వీరుండే ఇంటిపై దాడిచేసింది. ఈ సందర్భంగా మూడు పదునైన కత్తులు, ఒక వేట కొడవలి, నాలుగు డమ్మీ తుపాకులను జప్తు చేశారు. పట్టుబడ్డ తండ్రి కొడుకులును తదుపరి విచారణ నిమిత్తం బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు.




కత్తులు, వేట కొడవలి, డమ్మీ తుపాకులతో టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రాజస్థాన్ వ్యాపారులు.




## యాషెస్ 2023: ధోనీ రికార్డు బద్దలు కొట్టిన బెన్ స్టోక్స్!

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి విజయం సాధించింది. హెడింగ్లే వేదికగా జరిగిన మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో ఆస్ట్రేలియా ఆధిక్యం 2 ,1 తగ్గింది. ఇదే జోరు కొనసాగించి నాలుగో టెస్టులో కూడా గెలవాలని ఇంగ్లండ్ అనుకుంటోంది. మూడో టెస్టు విజయంతో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో టీమిండియా లెజెండ్ ఎంఎస్ ధోనీ రికార్డును బద్దలుకొట్టాడు. హెడింగ్లేటెస్టులో ఇంగ్లండ్ 251 పరుగుల టార్గెట్‌ను కేవలం 50 ఓవర్లలోనే ఛేజ్ చేసింది.దీంతో అత్యధిక సార్లు 250 స్కోర్లను ఛేజ్ చేసిన జట్టు కెప్టెన్‌గా బెన్‌స్టోక్స్ రికార్డు సృష్టించాడు. స్టోక్స్ కెప్టెన్సీలో ఇలా 250 స్కోరును ఛేజ్ చేయడం ఇంగ్లండ్‌కు ఇది అయిదో సారి కావడం గమనార్హం. ఇంతకు ముందు ఈ రికార్డు ఎంఎస్‌ధోనీ పేరిట ఉండేది. ధోనీ హయాంలో భారత జట్టు నాలుగు సార్లు 250 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ అయిదు వికెట్లతో చెలరేగాడు. ఒకానొక సమయంలో ఇంగ్లండ్ ఈ మ్యాచ్ గెలవడం అసాధ్యంగా కనిపించింది. అయితే యువ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అరుదైన ఇన్నింగ్స్ ఆడాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన అతను ఈ క్రమంలో అత్యంత తక్కువ బంతుల్లో 1000 టెస్టు పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు. అతనితో పాటు క్రిస్‌వోక్స్ కూడా రాణించాడు. ఇక మార్క్‌వుడ్ కేవలం 8 బంతుల్లోనే 16 పరుగులతో అజేయంగా నిలిచాడు. బంతితో కూడా అతను చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీసుకున్న అతను రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. దీంతో అతనికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# కెకెఆర్ సంచలన నిర్ణయం



**హైదరాబాద్:** ఐపిఎల్ 2024 సీజన్ నేపథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ 2023 సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారిపట్టడంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఆగ్రహంగా ఉంది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 విజయాలు మాత్రమే నమోదు చేసిన కెకెఆర్ 12 పాయింట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకుంది. రింకూసింగ్ సెన్సేషనల్ బ్యాటింగ్ మినహా కెకెఆర్ అభిమానులకు సంతోషాన్నిచ్చే అంశం ఒక్కటి కూడా లేదు. కెప్టెన్‌గా నితీశ్ పర్వాలేదనిపించినా స్టార్ ఆటగాళ్ల వైఫల్యం జట్టు ఓటములకు కారణమైంది. ముఖ్యంగా ఆండ్రీరస్సెల్, సునీల్ నరైన్,ఉమేశ్‌యాదవ్, లాకీ ఫెర్గూసన్, లిటన్‌దాస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయారు. దాంతో కోల్‌కతా తరచూ టీమ్ కాంబినేషన్‌ను మార్చింది. యువ

### ముగ్గురు భారత ఆటగాళ్లకు గుడ్‌బై!

ఆటగాళ్లు నారాయణ్‌జగదీషన్, మన్‌దీప్ సింగ్‌లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ఈ క్రమంలోనే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు ముగ్గురు భారత ఆటగాళ్లపై వేటు వేసేందుకు కెకెఆర్ సిద్ధమయింది. వెన్నుగాయంతో ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఇంకా కోలుకోకపోవడంతో అతన్ని వేలంలోకి వదిలేయాలని కెకెఆర్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతని స్థానంలో మరో భారత ప్లేయర్‌ను తీసుకోవాలనుకుంటోంది. ఐపిఎల్ 2024 సీజన్‌కు అయ్యర్ అందుబాటులో ఉంటే మాత్రమే అతన్ని కొనసాగించనుంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో మన్‌దీప్ సింగ్ దారుణంగా విఫలమయ్యాడు. 3 మ్యాచ్‌ల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో తుది జట్టు నుంచి మన్‌దీప్ సింగ్‌ను కెకెఆర్ తప్పించింది. ఈ యేడాది డిసెంబర్‌లో జరిగే ఐపిఎల్ 2024 మినీ వేలానికి ముందు అతన్ని కెకెఆర్ వదిలేసే అవకాశం ఉంది. నారాయణ్‌జగదీషన్ దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరిచిన జగదీషన్ ఐపిఎల్ 2023 సీజన్‌లో దారుణంగా విఫలమయ్యాడు. 6 మ్యాచ్‌ల్లో 89 పరుగులే మాత్రమే చేశాడు. అత్యధిక స్కోర్ 36 మాత్రమే. ఓపెనర్‌గా ఒక్క ఇన్నింగ్స్ కూడా సరిగ్గా ఆడని జగదీషన్‌ను వదులుకునేందుకు కెకెఆర్ సిద్ధమైంది. ఇప్పటికే వదిలేసుకునే ఆటగాళ్లతో కెకెఆర్ ఓ జాబితాను సిద్ధం చేసుకుంది.




## లక్నో సూపర్‌జెయింట్స్ హెడ్‌కోచ్‌గా ఆసీస్ మాజీ ఓపెనర్..

**న్యూఢిల్లీ:** వచ్చే ఐపిఎల్ సీజన్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ ఇప్పటి నుంచే సన్నాహకాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఆ జట్టు తమ హెడ్‌కోచ్‌ను మార్చాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం హెచ్‌కోచ్‌గా ఉన్న ఆండీ ఫ్లవర్ కాంట్రాక్ట్ 2023 సీజన్‌తోనే ముగియడంతో ఆ జట్టు కొత్త కోచ్ అన్వేషణలో పడింది. ఈ పదవి కోసం ఎల్‌ఎస్‌జి మేనేజ్‌మెంట్ అసీస్ మాజీ హెడ్ కోచ్, ఆ జట్టు మాజీ ఓపెనర్ జస్టిన్ లాంగర్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై లాంగర్ కాని, ఎల్‌ఎస్‌జి యాజమాన్యం కాని ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, ఇరు వర్గాల మధ్య మంతనాలు జరుగుతున్నట్లు క్రికెట్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే వచ్చే సీజన్ నుంచి ఎల్‌ఎస్‌జి హెడ్‌కోచ్‌గా లాంగర్ వ్యవహరించే అవకాశం ఉంది. 52 ఏళ్ల జస్టిన్ లాంగర్ ఆసీస్‌ను 2021 టి20 వరల్డ్‌కప్ విజేతగా, బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చర్స్‌ను మూడుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఇదిలా ఉంటే కెఎల్ రాహుల్, కృనాల్‌పాండ్యాల నేతృత్వంలో, ఆండీ ఫ్లవర్ ఆధ్వర్యంలో ఎల్‌ఎస్‌జి గత రెండు సీజన్లలో ఓ మోస్తరు ప్రదర్శనలతో పర్వాలేదనిపించింది. ఈ రెండు సీజన్లలో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచింది. వ్యాపార దిగ్గజం సంజీవ్ గోయెంకా కొనుగోలు చేసిన ఎల్‌ఎస్‌జి ఫ్రాంచైజీకి టీమిండియా మాజీ ఓపెనర్‌గౌతమ్ గంభీర్ మెంటార్‌గా, మోర్నీ మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా, జాంటీరోడ్స్ ఫీల్డింగ్ కోచ్‌గా, విజయ్ దాహియా అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.



## రోహిత్ ఒక్కడినే విమర్శించడం అన్యాయం: హర్భజన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా ఓటమికి రోహిత్ శర్మ ఒక్కడినే బాధ్యుడిని చేస్తూ విమర్శలు గుప్పించడం సరికాదని మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ అనేది టీమ్ గేమ్ అని, ఒక్కడి ప్రదర్శనతో ఫలితం రాదని తెలిపాడు. ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా ఓటమిపాలైన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ కెప్టెన్సీ వైఫల్యంతోనే టీమిండియా ఓటమిపాలైందని భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌తోపాటు ఇతర మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా స్పందించిన హర్భజన్‌సింగ్ వాటిని తప్పుబట్టాడు. మరో మూడు నెలల్లో వన్డే ప్రపంచకప్ ఉన్నందున బిసిసిఐ రోహిత్‌కు అన్నిరకాలుగా మద్దతుగా నిలవాల్సిన అవసరముందని హర్భజన్‌సింగ్ అభిప్రాయపడ్డాడు. అప్పుడే కెప్టెన్‌గా అతను సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోగలడని హర్భజన్‌సింగ్ పేర్కొన్నాడు. భారత జట్టుతో పాటు ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ టీమ్‌లోని ప్రతి ఒక్కరూ రోహిత్ శర్మను ఎంతో గౌరవిస్తారని హర్భజన్‌సింగ్ గుర్తు చేశారు. రోహిత్ శర్మ కెప్టెన్సీపై వస్తున్న విమర్శలు చూస్తున్నా. క్రికెట్ అనేది ఒక జట్టు ఆట. ఒక్క ఆటగాడి ప్రదర్శనతో ఫలితాలు రావు. ఏ ఒక్క ఆటగాడో జట్టును ఉన్నతస్థాయిలో నిలబెట్టలేడు. డబ్ల్యుటిసి ఫైనల్లో టీమిండియా బాగా రాణించలేదు. ఆ ప్రదర్శన గురించి మాట్లాడి ముందుకు సాగాలి. అంతేకానీ ఒక్క రోహిత్‌నే విమర్శించడం అన్యాయం. రోహిత్ మళ్లీ రాణిస్తాడు. బిసిసిఐ తన కెప్టెన్లందరికి ఏ విధంగానైనా మద్దతుగా నిలిచిందో రోహిత్‌కు కూడా అదే విధంగా అండగా నిలవాలి అని హర్భజన్‌సింగ్ బిసిసిఐకి రిక్వెస్ట్ చేశాడు.

## ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్ రవీంద్ర జడేజా

**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియాలోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ ఫీల్డర్‌గా గుర్తింపు సాధించిన భారత క్రికెటర్ రవీంద్ర జడేజా. మైదానంలో చురుగ్గా ఫీల్డింగ్ చేయడమే కాకుండా ఆల్‌రౌండర్‌గాను జడేజాకు



పేరుంది. కష్టకాలంలో భారత జట్టును ఓటమి అంచుల నుంచి అతడు గట్టెక్కించిన సందర్భాలు క్రికెట్ అభిమానులకు సుపరిచితమే. జడేజా ఫీల్డింగ్‌కు సంబంధించిన కొన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఐసిసి ఓ వీడియోను షేర్ చేసింది.

## చైనా ఆటగాడికి చుక్కలు చూపించిన లక్ష్యసేన్


### కెనడా ఓపెన్ టైటిల్ సొంతం



**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ సంచలనం, కామన్వెల్త్ క్రీడల ఛాంపియన్ లక్ష్యసేన్ మరోసారి అదరగొట్టాడు. కెనడా ఓపెన్ పురు =షుల సింగిల్స్ ఫైనల్‌లో ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ , చైనాకు చెందిన షై ఫెంగ్‌పై విజయం సాధించాడు. 21,18, 22,20 తేడాతో వరుస గేముల్లో ప్రత్యర్థిని చిత్తుచేసి టైటిల్ సాధించాడు. లక్ష్యసేన్‌కు ఇది రెండో బిడబ్ల్యుఎఫ్ సూపర్ 500 టైటిల్. ప్రపంచ 19వ ర్యాంకర్‌గా ఉన్న లక్ష్యసేన్ ప్రపంచ 10 వ ర్యాంకులో ఉన్న షై ఫెంగ్‌పై అసాధారణ ఆటతీరుతో కెనడా ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అతడిపై 4,2గా ఉన్న రికార్డును ఈ మ్యాచ్‌లో గెలిచి 5,2గా మార్చాడు. ఈ మ్యాచ్‌కు ముందు షై ఫెంగ్‌తో ఆరుసార్లు తలపడ్డ లక్ష్యసేన్ 4 సార్లు పై చేయి సాధించాడు. ఈ మ్యాచ్ విజయంతో ఆధిక్యాన్ని మరింత పెంచుకున్నాడు. 21 యేళ్ల లక్ష్యసేన్‌కు 2023లో ఇదే తొలి టైటిల్ కావడం గమనార్హం. జనవరి 2022లో ఇండియా ఓపెన్ గెలిచిన తర్వాత లక్ష్యసేన్ గెలిచిన రెండో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇదే కావడం విశేషం. తీవ్ర ఒత్తిడిలోనూ లక్ష్యసేన్ అద్భుతంగా రాణించాడు. ఫైనల్‌లో అసాధారణ ఆటతీరుతో సత్తా చాటాడు. ఈ టోర్నీ అసాంతం లక్ష్యసేన్ అద్భుత ఆట తీరును కనబర్చాడు. టోర్నీ ప్రారంభంలోనే నాలుగవ ర్యాంకర్ ఆటగాడు కున్లావుడ్ విటిడ్‌సర్న్‌ను ఓడించి తానేంటో నిరూపించుకున్నాడు. సెమీఫైనల్‌లో నాలుగో సీడ్ జపాన్‌కు చెందిన నిషిమొటోను చిత్తు చేశాడు. వరుస సెట్లలో 21,17, 21, 14తో ఓడించాడు. కేవలం 44 నిమిషాల్లోనే మట్టికరిపించాడు.

## మెటా థ్రెడ్స్ సరికొత్త రికార్డు!

**వాషింగ్టన్, జూలై 10:** థ్రెడ్స్ యాప్ సరికొత్త సంచలనం సృష్టించింది. ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా లాంచ్ చేసిన వారంరోజుల్లోపే ఈ యాప్ 100 మిలియన్ల యూజర్లు దాటినట్ల పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నానికి 100 మిలియన్ యూజర్లను దాటింది. ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా మెటా అధినేత మార్క్ జుకర్ బర్గ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాగ్రామ్ యాప్‌కు లింక్ చేస్తూ థ్రెడ్స్ అనే యాప్‌ను యూజర్లకు అందించారు. యూరోపియన్ యూనియన్ మినహాయించి 100కిపైగా దేశాల యూజర్లు ఈ యాప్‌ను వినియోగించుకునే అవకాశం కల్పించారు. అలా ఈ యాప్ లాంచ్ అయ్యిందో లేదో తొలి రెండు గంటల్లోనే 20 లక్షల మంది ఖాతాలు తెరవగా, 4 గంటల్లో ఆ సంఖ్య 50 లక్షలకు చేరింది. రోజులు గడిచే కొద్దీ యూజర్ల సంఖ్య రాకెట్ వేగంతో దూసుకెళ్తుంది. యూజర్లు అంతకంతకూ పెరగడానికి ముఖ్య కారణం ఇన్‌స్టాగ్రామ్‌కు థ్రెడ్స్‌ను జత చేయడమే. ఇన్‌స్టా నెలవారీ 2.35 బిలియన్లకు పైగా యాక్టీవ్ యూజర్లు ఉన్నారు. వారే థ్రెడ్స్ యాప్‌నూ ఉపయోగించేందుకు మక్కువ చూపుతున్నారు. థ్రెడ్స్ యాప్‌ను ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌కు ఇంటిగ్రేషన్ చేసి ఉంది. ఇక్కడే యూజర్లకు సమస్యలు తలెత్తుతున్నాయి. థ్రెడ్స్‌కు లాగిన్ అవ్వాలంటే ఇన్‌స్టా అకౌంట్‌ను డీయాక్టివేట్ చేయాల్సి వస్తుంది. దానికి పరిష్కారం చూపేందుకు ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మోస్సేరి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో వినియోగదారులు ప్లాట్‌ఫారమ్‌లో వారి ప్రొఫైల్, పోస్ట్‌లను హైడ్ చేసి థ్రెడ్ అకౌంట్‌లను డీయాక్టివేట్ చేసుకోవచ్చు.



## ఈ వారం మార్కెట్లోకి నాలుగు ఐపిఒలు

**ముంబై, జూలై 10:** ఈ వారం భారతీయ స్టాక్ మార్కెట్ చాలా బిజీగా ఉండనుంది. ఈ వారంలో నాలుగు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు రానుండగా, మరో ఐదు రోజుల్లో ఆరు కంపెనీల షేర్లు స్టాక్ ఎక్స్చేంజీలలో లిస్ట్ కానున్నాయి. ఈ వారం ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐపిఒ మాత్రమే మెయిన్‌బోర్డ్ ఆఫర్‌గా రానుంది. ఈ ఐపిఒ జులై 12 ప్రారంభమై 14న ముగుస్తుంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు షేర్ ప్రైస్ బాండ్ రూ.23 నుంచి రూ.25గా ఉంది. సంస్థాగత కొనుగోలు దారుల కోసం దాని యాంకర్ బుకింగ్ జులై 11న ఒక రోజు పాటు తెరవనుంది. ఐపిఒలో 75శాతం క్యూఐబిలకు, 15 శాతం, 10 శాతం రిటైల్ పెట్టుబడిదారులకు రిజర్వ్ చేశారు. భవిష్యత్తు కోసం మూలధనాన్ని సమీకరించడానికి ఐపిఒ ప్రారంభించాలని నిర్ణయించిట్లు కంపెనీ తెలిపింది. మిగిలిన మూడు ఐపిఒలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్‌ఎంఇలు) కంపెనీలకు చెందినవి. జులై 7న యాంకర్ బుక్ ద్వారా రూ.6 కోట్లకుపైగా సేకరించిన తర్వాత, పాలిమర్ ఆధారిత ప్రొఫైల్ తయారీదారు కాకా ఇండస్ట్రీస్ ఆఫర్ జులై 10న బిడ్డింగ్‌కు తెరవనుంది. ఒక్కో షేరుకు రూ.55-58 ధరతో రూ.21.23 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఆఫర్ జులై 12న ముగుస్తుంది. సోలార్ ఎనర్జీ సొల్యూషన్ ప్రొవైడర్ అహసోలార్ టెక్నాలజీస్ కంపెనీ రూ.12.85 కోట్ల ఐపిఒ కూడా జులై 10న ప్రారంభం కానుంది. దీని ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.157గా నిర్ణయించారు. స్టాఫింగ్, అవుట్‌సోర్సింగ్ సర్వీస్ ప్రొవైడర్ సర్వీస్ కేర్ ఐపిఒ జులై 14న ఓపెన్ కానుంది. 30.86 లక్షల షేర్లతో ఐపిఒ ఇష్యూ ధరను ఇంకా నిర్ణయించలేదు. కోల్‌కతాకు చెందిన ఆభరణాల విక్రయ సంస్థ సెన్‌కో గోల్డ్ జులై 14న లిస్ట్ కానుంది. ఇది గ్రే మార్కెట్‌లో షేరుకు చివరి ఇష్యూ ధర రూ.317కి 35శాతం ప్రీమియంతో ట్రేడవుతోంది.




## ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.22వేల కోట్లు



**ముంబై, జూలై 10:** అంతర్జాతీయ మార్కెట్లో అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ మార్కెట్లో కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ ఈక్విటీల్లో భారీగా పెట్టుబడులను కొనసాగించారు. ఈ నెల మొదటి వారంలో దాదాపు రూ.22వేల కోట్ల విలువైన నిధులను విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) పెట్టుబడి పెట్టారు. గత కొన్ని వారాలుగా దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, ఇతర మార్కెట్ల కంటే భారత ఈక్విటీలపై విశ్వాసం పెరగడంతో ఎఫ్‌పిఐలు పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. ఇటీవల భారత షేర్ మార్కెట్ల రికార్డు ర్యాలీకి ఎఫ్‌పిఐలు కీలక మద్దతు ఇచ్చారు. ఇదే ధోరణి కొనసాగితే జులై నెలలో అత్యధికంగా విదేశీ నిధులు రావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతకుముందు మేలో రూ.43,838 కోట్లు, జూన్‌లో రూ.47,148 కోట్ల కంటే ఎక్కువ నిధులు ఎఫ్‌పిఐలు పెట్టవచ్చని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తెలిపింది. ఇటీవల అమెరికా ఫెడ్ మరోసారి కీలక రేట్లనుపెంచనుందనే సంకేతాలమధ్య రానున్న రోజుల్లో నిధుల ఉపసంహరణకు మొగ్గు చూపవచ్చని కూడా కోటక్ సెక్యూరిటీస్ తెలిపింది. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ప్రస్తుత నెలలో 7వ తేదీ వరకు ఎఫ్‌పిఐలు మొత్తం రూ.21,944 కోట్ల విలువైన భారతీయ షేర్లను కొన్నారు.

## సైయంట్ లిస్టింగ్ ఖేష్

**ముంబై, జులై 10:** సైయంట్ డిఎల్‌ఎం షేర్లు సోమవారం దలాల్ స్ట్రీట్‌లో ప్రీమియంలో లిస్టయ్యాయి. సైయంట్ డిఎంఎం కంపెనీ ఒక్కో షేరు రూ.403 వద్ద లిస్టయింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్‌లో దాని ఇష్యూ ధర ఒక్కొక్కటి రూ.265తో పోలిస్తే 52శాతం ప్రీమియంతో లిస్టయింది. బిఎస్‌ఇలో షేరు 51శాతం ప్రీమియంతో రూ.401 లిస్టయింది. లిస్టింగ్‌కు ముందు సైయంట్ డిఎల్‌ఎం షేర్లు గ్రే మార్కెట్‌లో ఒక్కో షేరుకు రూ.160-165 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది ఇష్యూ ధర రూ.265 కంటే దాదాపు 60 శాతం ఎక్కువ. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ ఈ ఐపిఒ పెట్టుబడి దారుల మొదటి రోజు భారీగా రాబడి ఇచ్చింది. ఈ ఐపిఒ 71.35 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జూన్ 27-30 మధ్య ఒక్కో షేరు ధర రూ.250-265 మధ్య సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ చేశారు. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్ల కోసం రిజర్వుఅయిన కోటా 95.87 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్‌ల పోర్షన్ 47.75 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కేటాయింపు 52.17 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోసం 2.60 రెట్లు మాత్రమే బుక్ అయింది. ఈ కంపెనీని 1993లో స్థాపించారు. సైయంట్ డిఎల్‌ఎం ఎలక్ట్రానిక్ తయారీ సేవలను బిల్డ్ టు ప్రింట్, బిల్డ్ టు స్పెసిఫికేషన్ సేవలతో సహా ఉత్పత్తి రూపకల్పన, వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సౌకర్యవంతమైన తయారీ సేవలను అందిస్తుంది.




## 'ఫెడిలిటీ'కి సెబి రూ.కోటి జరిమానా

**ముంబై, జులై 10:** కేపిటల్ మార్కెట్స్ నియంత్రణ సంస్థ సెబి మార్కెట్లో జరిగే దాదాపు అన్ని అవకతవకలను దేగకన్నుతో పరిశీలిస్తూ ఉంటుంది. ఏవైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే, భారీగా జరిమానాలు విధిస్తుంది. మరికొన్ని సార్లు మార్కెట్ నుంచి బహిష్కరణ కు కూడా వెనకాడదు. ఫారెన్ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్(ఎఫ్‌పిఐ) నిబంధనలు ఉల్లంగించినందుకు గాను ఫిడిలిటీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీలపై సెబి చర్యలకు దిగింది. ఫిడిలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ మనీ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఐఎంఎం) విషయంలో జరిగిన ఈ పొరపాట్లపై కోటి రూపాయల జరిమానా విధించింది. మెటీరియల్ ఇన్ఫర్మేషన్‌లో మార్పును తెలియచేయడంలో జరిగిన జాప్యం కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌పిఐగా ఎఫ్‌ఐఎంఎం నమోదైంది. కాగా దాని అనుబంధసంస్థ ఫిడిలిటీమేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ కంపెనీతో ఎఫ్‌ఐఎంఎం విలీనం చేయబడింది. తద్వారా సొంత ఎఫ్‌పిఐ రిజిస్ట్రేషన్ లేకుండానే, ఎఫ్‌ఐఎంఎంకు సంబంధించిన అకౌంట్ వినియోగించి ఎఫ్‌ఎంఆర్‌సి ట్రేడింగ్ కొనసాగించినట్లు సెబి గుర్తించింది. యేడాది 6నెలల 20రోజుల పాటు ఎఫ్‌పిఐ లైసెన్స్ లేకుండా 183 బై, 344 సెల్ లావాదేవీలు జరిగినట్లు సెబి న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందువల్ల మెటీరియల్ సమాచారంలో మార్పును అందించడంలో ఎఫ్‌ఎంఆర్‌సి విఫలమైంది.




# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచీతూచీ వ్యవహరించారు. అయితే రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో కొనుగోళ్ల వెల్లువెత్తడంతో సూచీలకు కలిసొచ్చింది. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగించాయి. ఉదయం 65,482 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా ఒడుదుడుకులకు లోనైంది. ఇంట్రాడేలో 65,246-65,633 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 63.72 పాయింట్లు పుంజుకొని 65,344.17 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 24.10 పాయింట్లు పెరిగి 19,355.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటాస్టీల్, భారతీ ఎయిర్ టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. టైటాన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 'సీనియర్ సిటిజన్ కేర్' గడువు పొడిగింపు

**ముంబై, జులై 10:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ సిటిజన్ల కోసం అందిస్తున్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2020లో 'సీనియర్ సిటిజన్ కేర్' పేరుతో తీసుకొచ్చిన ఈ ప్రత్యేక ఎఫ్‌డి పథకం గడువును ఈ యేడాది నవంబర్ 7వరకు పొడిగించింది. ఈ పథకం కింద రూ.5 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు ఇచ్చే అదనపు వడ్డీ 0.50 శాతంతో పాటు,అదనంగా మరో 0.25శాతం వడ్డీని బ్యాంకు అందిస్తోంది. 5-10 సంవత్సరాల కాలానికి 7.75 శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. దీంతో ఈ పథకం ఎంచుకున్న సీనియర్ సిటిజన్లు సాధారణ ఖాతాదారుల కంటే 0.75శాతం ఎక్కువ వడ్డీ ఆదాయం పొందుతారు. ఇక సాధారణ ఎఫ్‌డిలో సీనియర్ సిటిజన్లకు బ్యాంకు అందిస్తున్న వడ్డీరేట్లు 7రోజుల నుంచి 10 యేళ్ల మధ్య కాలపరిమితులపై కనిష్ఠంగా 3.50 శాతం నుంచి గరిష్ఠంగా రూ.7.75 శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. ఇందులో 4యేళ్ల 7 నెలల కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిపై అత్యధికంగా 7.75శాతం వడ్డీ అందిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14